విద్యా వికాసం 2023-24

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అనుదినం... జనస్వరం | Advt Spl. Feature

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

పేజీలు 12

ప్రత్యేక అనుబంధం | 28 బుధవారం, 2023



ప్రయివేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యారంగం మెరుగైందని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ పేర్కొన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తున్నట్లు చెప్పారు. మన ఊరు- మనబడి, మనబస్తీ- మనబడితో పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా ఈ అంశంలో ముందుందని, భద్రాద్రి జిల్లా 8వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. 2022-23 పదో తరగతి ఫలితాల్లో ఖమ్మం జిల్లా మెరుగైన రిజల్ట్స్ సాధించిందన్నారు. భద్రాద్రి జిల్లా కొంత వెనుకంజ ఉందన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

- మన ఊరు- మనబడితో వసతులు మెరుగు
- ప్రత్యేక క్లాస్‌లతో... పదో తరగతిలో మెరుగైన ఫలితాలు
- విజయవంతంగా మధ్యాహ్న భోజన పథకం
- ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ




మిగతా 9లో...

ఉన్నత ఆశయంతో ఉత్తమ విద్యకు పునాదులు వేసిన 'మాగంటి'



7లో...


అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
బుధవారం 28 జూన్ 2023

కల్లు గీత కార్మిక సంఘం చైతన్య సభలను జయప్రదం చేయండి

- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్

నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్రంలో కల్లు గీత కార్మికులందరిని రాజకీయ పార్టీలకతీతంగా ఐక్యం చేస్తూ వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి చైతన్య సభలు ఈ నెల 29, 30 తేదీల్లో జనగామ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. కల్లు గీత కార్మికుల సంక్షేమం అభివృద్ధి అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు యంవి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరు అవుతున్నారని, జిల్లా నుండి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, పాల్గొన్ని జయప్రదం పేర్కొన్నారు.

దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలి

- ఇంటర్మీడియట్ బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఖమ్మం

దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని, ముస్తఫా నగర్‌లోని ఇంటర్మీడియట్ బిసి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మంలోని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని, సీట్ల భర్తీ ప్రక్రియలో ఆన్‌లైన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని బీసీ సంక్షేమ శాఖ డిడి జ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సాగర్ మణికంఠ రవికృష్ణ, ఆర్‌కే గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బిఐ క్విజ్‌లో బ్రాహ్మణపల్లి విద్యార్థుల విజయం

నవతెలంగాణ-బోనకల్

ఆర్‌బిఐ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీలలో మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న గుడిద అఖిల 9వ తరగతి చదువుతున్న గుడిద ఉమశ్రీలు ద్వితీయ స్థానం సాధించారు. ఆర్‌బిఐ ప్రతినిధులు ద్వితీయ స్థానం సాధించిన వారికే రూ.4వేలు నగదు అందజేశారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగ్గల రామకృష్ణారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూగులోత్ రామకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ మడుపల్లి రమేష్, సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, ఉప సర్పంచ్ పారుపల్లి కరుణ, ఎంపీటీసీ చేపూరి సునీత ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసినిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-బోనకల్

తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నాయకత్వంలో మధిర నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసినిని హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మంగళవారం కలిసారు. బోనకల్ మండలంలోని చొప్పకట్లపాలెం, రాయన్నపేట, మధిర మండలంలో మాటూరు పేట, ఎర్రుపాలెం మండలంలోని భీమవరం గ్రామాలలో, నిర్మాణం పూర్తిచేసుకున్న తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాల ఆవిష్కరణకు రావలసిందిగా ఆమెను వారు ఆహ్వానించారు. తన షెడ్యూల్ చూసుకుని త్వరలో వస్తానని సుహాసిని వారికి తెలిపారు. ఆమెను కలిసిన వారిలో బోనకల్ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ మధిర టౌన్ కన్వీనర్ మల్లాది హనుమంతరావు, మధిర రూరల్ మండలం కన్వీనర్ మార్నీడి పుల్లారావు, చింతకాని మండల కన్వీనర్ నున్న తాజుద్దీన్, ఎర్రుపాలెం మండల కన్వీనర్ దోమందల సామేలు, ముదిగొండ మండలం కన్వీనర్ కనపర్తి వీరబాబు, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

వేంసూరు పాఠశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం

నవతెలంగాణ-వేంసూరు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం సత్తుపల్లి, వేంసూరు మండలాల స్థాయి విద్యార్థుల క్విజ్ పోటీల్లో వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు బి.నందివర్ధని, మరియా ద్వితీయ స్థానం సాధించారు. రెండు మండలాల స్థాయిలో జరిగిన పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినులను గైడ్ మేడ సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏబీవీ కృష్ణకుమారి, పిడి బొంతు శ్రీనివాసరావు అభినందించారు. రిజర్వ్ బ్యాంక్ అధికారులు విద్యార్థులకు ప్రతిభాపత్రాలు జ్ఞాపకాలు అందజేశారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఎర్రుపాలెం

ఎర్రుపాలెంలోని రైతు వేదిక నందు బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు డాక్టర్ వీరబాబు, ఎంపీపీ దేవరకొండ శిరీష ఆధ్వర్యం లో రెండవ రోజు సి.పి.ఆర్‌పై పోలీస్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, ఏఈఓలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా గుండె పోటుకు గాని, శ్వాస తీసు కోలేని ప్రమాదాలకు గురైనప్పుడు 108 ఫోన్ చేసి అంబులెన్స్ వచ్చే లోపల సి.పి.ఆర్ చేస్తే వారు ఆసుపత్రికి చేరే లోపు వారిని ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని వివరించారు. ఎంపిపి దేవరకొండ శిరీష మాట్లాడుతూ వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న సి.పి.ఆర్ కార్యక్రమాన్ని మనమంతా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ సదాశివరావు, ఏపిఓ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, సూపర్ వైజర్ వెంకటేశ్వరావు, ఎర్రుపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మురళీ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు సాయిరెడ్డి, సుధాకర్, గాంధీరెడ్డి, వెంకటేశ్వరెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత మండల స్థాయి క్విజ్ పోటీలలో విజేత వై.కృష్ణమోహన్

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యతపై ఆలిండియా క్విజ్ మండల స్థాయి పోటీలలో జడ్పీహెచ్ఎస్ కుర్నవల్లి విద్యార్థులు ప్రథమ బహుమతి 5000 అందుకున్నారు. కృష్ణ మోహన్, లక్ష్మీనారాయణ రెడ్డి మొదటి బహుమతిని అందుకున్నారు. ద్వితీయ బహుమతిని తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంరమ్య, షేక్ రజియా, తృతీయ బహుమతిని ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సిహెచ్ ఆకర్ష, మనస్విని అందుకున్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నోడల్ అధికారి తల్లాడ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ విజేతలకు, వారి వారి ఖాతాలలో ప్రైజ్ మనీ జమ చేస్తామని తెలిపారు.

స్కాముల పార్టీ, బెలూన్ పార్టీల మైండ్ గేమ్

- పొంగులేటి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-కల్లూరు

కాంగ్రెస్ పార్టీ ఎక్కడలేని స్కాములు చేసి స్కాములు పార్టీగా ముద్ర పడిందని బిఆర్ఎస్ పార్టీ బెలూన్ లాంటిదని ఈ రెండు పార్టీలు కలిసి మైండ్ గేమ్ ఆడుతున్నాయని బిజెపి తమిళనాడు ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో మంగళవారం గడపగడపకు బిజెపి పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ హామీలను తొక్కిందన్నారు. సినిమా విడుదలైనప్పుడు ట్రైలర్‌ను ఏ విధంగా అయితే విడుదల చేస్తారో అదేవిధంగా ఎన్నికల ముందు టిఆర్ఎస్ ఇలాంటి పథకాలు ప్రారంభించి అక్కడక్కడ ఇచ్చి చేతులు దులుపుకుంటారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాళ్ల శంకర్ గౌడ్, సత్తుపల్లి ఇంచార్జ్ రామలింగేశ్వరరావు, కల్లూరు మండలం అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ, ఆనంగి నరసింహారావు, భీమ్ రావు, వెంకట్, పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- జేపీసీ కో ఆర్డినేటర్ పురుషోత్తం

నవతెలంగాణ-ఖమ్మం

జిల్లాలోని పెన్షన్ సమస్యల పరిష్కరించాలని జేఏసీ కో ఆర్డినేటర్ టి.పురుషోత్తం అన్నారు. సోమవారం ఖమ్మంలోని మంచికంటి భవనంలో గోపీచంద్ అధ్యక్షతన జేఏసీ స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పెండింగ్లో ఉన్న డిఆర్‌లు విడుదల చేయాలని, రెండు పిఆర్సీ నియమించి ఐఆర్సీ ప్రకటించాలన్నారు. ఈహెచ్ఎస్ అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో అనుమతించాలన్నారు. స్పెషల్ టీచర్ల సర్వీస్కు నేషనల్ ఇంక్రిమెంట్లు మంజూర్ చేసి పెన్షన్ను నిర్ధారించాలన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెన్షన్ కమ్యూటేషన్ మినహాయింపు 12 సంవత్సరాలకు తగ్గించాలని, పెన్షనర్లకు తెలంగాణ ఇన్సెంటివ్ ఇవ్వాలని, ఈహెచ్ఎస్ స్కీముని యూనివర్సిటీ, కళాశాల విశ్రాంతి, అధ్యాపకులకు జీహెచ్ఎంసి మార్కెటింగ్ శాఖ పెన్షనర్లకు కల్పించాలన్నారు. నెల మొదటి తేదీన పెన్షన్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఈనెల 28 కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసనలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెఎసి స్టీరింగ్ కమిటీ సభ్యులు పుల్లయ్య కళ్యాణ నాగేశ్వరావు, రంగారావు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంకా అందని గౌరవ వేతనం

నిరీక్షిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

- గత ఏడాది ఫిబ్రవరిలో సీఎం కేసీఆర్ ప్రకటన
- ఈ ఏడాది ఫిబ్రవరిలో జీవో విడుదల
- ఇప్పటికీ అమలుకు నోచుకోని ఉత్తర్వులు
- జీవో అమలు కోసం ఎదురుచూస్తున్న కార్మికులు

నవతెలంగాణ-బోనకల్

సర్కారు బడుల్లో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్న కార్మికులకు గౌరవ వేతనం పెంపుపై సర్కారు ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదు. సాక్షాత్తు సీఎం కేసీఆర్ గతేడాది అసెంబ్లీలో రూ.2 వేలు పెంచుతున్నామని ప్రకటించారు. నాలుగు నెలల కిందట అధికారికంగా జీవో ఇచ్చినా అది ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందనే విషయాన్ని ఇప్పటికీ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించలేదు. మరోపక్క గతేడాది వేతన, ఇతర బిల్లుల బకాయిలూ భారీగానే ఉన్నాయి. దీంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటాలతో జీవో...

మండలంలోని 43 ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 79 మంది మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారు. మండల వ్యాప్తంగా 1997 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం ఒక్కో కార్మికునికి నెలకు రూ.600 కేంద్రం ఇస్తుండగా రూ.400 రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. దాదాపు 15 ఏండ్ల నుంచి ఒకే వేతనంతో పనిచేస్తున్న వారంతా తమకు కనీస వేతనాలు ఇవ్వాలని అనేక ఆందోళనలు చేశారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో గతేడాది అసెంబ్లీలో సీఎం కేసీఆర్ రూ.2 వేల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారు. ఆ మాట ఉత్తర్వుల రూపంలోకి రావడానికి మరో ఏడాది కాలం పట్టింది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కోసం కూడా మధ్యాహ్న భోజన కార్మికులు పోరాటాలు చేయాల్సి వచ్చింది. చివరికి ఈ ఏడాది ఫిబ్రవరిలో కార్మికులకు రూ.2 వేలు పెంచుతున్నట్టు జీవో నంబర్ 8 విడుదల చేశారు. ఆ జీవోలో ఎప్పటి నుంచి అమలు చేస్తామనే దానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. మరో పక్క కేంద్రానికి మాత్రం ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనానికి అదనంగా రూ.2 వేలు ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటుంది. అయితే సీఎం కేసీఆర్ గతేడాది ఫిబ్రవరిలో ప్రకటించారని అప్పటి నుంచి అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు.



15 ఏళ్ల నుంచి 1000 రూపాయలే.....

మధ్యాహ్న భోజనం ప్రారంభ సమయంలో రెండు, మూడేండ్లు ఉచితంగానే మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు భోజనం వండిపెట్టారు. తర్వాత 2008 నుంచి నెలకు రూ.1000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నారు. ఇది కూడా 10 నెలలకు మాత్రమే అందిస్తున్నారు. కార్మికుల ఆందోళనలతో సీఎం కేసీఆర్ గతేడాది గౌరవ వేతనం మరో రూ.2 వేలు పెంచుతున్నట్టు ప్రకటించారు. పెంచిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. కేసీఆర్ హామీ అమలుచేయకపోవడంపై కార్మికుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. మరోపక్క మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలు, బిల్లులు కూడా నేటి వరకు అందలేదు. అయితే పెంచిన వేతనాలకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి పంపిస్తే దానిని తిప్పి పంపించినట్లు వార్తలు వచ్చాయి. దీంతో పెంచిన వేతనాల జీవో ఎప్పటి నుంచి అమలవుతుందనే దానిపై స్పష్టత కరువైంది.

భర్త ఇంటి ముందు భార్య మౌన దీక్ష

నవతెలంగాణ-కల్లూరు



తల్లిదండ్రులుకు తెలియకుండానే ఇరువురు హైదరాబాదులో పెళ్లి చేసుకొని, మూడు సంవత్సరాల పాటు సంసారం చేశారు. తీర భార్యకు తెలియకుండా తల్లిదండ్రులతో కుమ్మక్కై మరో పెళ్లికి సిద్ధం కావడంతో భర్త ఇంటి ముందు భార్య మౌన దీక్ష చేపట్టింది. ఈ సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఉబ్బన నాగేంద్ర బాబు, అదే వీధికి చెందిన కోట విజయ ఇద్దరూ ప్రేమించుకున్నారు. సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న నాగేంద్ర బాబు, హైదరాబాదులోనే స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న కోట విజయ ఇద్దరు 2020 మే 2న ఇరువురు తల్లిదండ్రులకు తెలియకుండానే పెళ్లి చేసుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా కాపురం చేస్తున్నారు. ఇటీవల కల్లూరు వెళ్ళొస్తానని చెప్పి హైదరాబాదు నుండి వచ్చి మరో అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. తల్లిదండ్రులతో కలిసి పెళ్లి చూపులుకు వెళ్ళొచ్చారు. వేరే పని మీద కల్లూరు వచ్చిన విజయకు నాగేంద్ర కుమార్ కు పెళ్లి అవుతుందని బుధవారం పప్పన్నం తింటారని తెలిసింది. పెళ్లి కొడుకు తల్లి మాణిక్యమ్మకు తాము పెళ్లి చేసుకొని కాపురం చేస్తున్నట్లు చెప్పింది. తల్లి కొడుకు బయటకు తీసుకెళ్లి విషయం బయటికి చెప్తే పురుగు మందు తాగి చస్తానని తల్లి బెదిరించింది. దీంతో తనకు అన్యాయం జరుగుతుందని విజయ తల్లిదండ్రులతో చెప్పడంతో విషయాన్ని వారు పెద్దమనిషి సమక్షంలో పంచాయతీ పెట్టారు. పెద్ద మనుషులు చెప్పిన నాగేంద్రబాబు వినకపోవడంతో విజయ నాగేంద్ర కుమార్ ఇంటిముందు మౌన దీక్ష దిగింది. తన భర్త తనకి కావాలని, న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగిస్తానని విజయ విలేకరులకు తెలిపింది.

భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలకాలి

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్

నవతెలంగాణ-నేలకొండపల్లి

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ ఈనెల 29న ఖమ్మం జిల్లాలో అడుగుపెడుతున్న భట్టి విక్రమార్కకి ఘన స్వాగతం పలకాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎల్పీ నాయకులు మల్లు బట్టి విక్రమార్క గురువారం సొంత జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుంటారన్నారు. జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, విద్యార్థులు యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కనివిని ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, ఓబీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసపాటి శేఖర్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్,రూరల్ మండలం ఓబీసీ సెల్ అధ్యక్షులు ఐతగాని అంజయ్య, యస్.సి.సెల్ నాయకులు సూరేపల్లి రవి, సోషల్ మీడియా కో.కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు పాల్గొన్నారు.



ప్రతిభ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మల్లెల సావిత్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెల లక్ష్మీ నరసయ్య మంగళవారం నగదు బహుమతులను అందజేశారు. 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ. 2000 చొప్పున పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు రూ.15,000 చొప్పున అందజేశారు. అదేవిధంగా గత ఆరు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ తీసుకుంటున్న విద్యార్థులకు 15 వేల రూపాయలు, 30 వేల రూపాయలు చొప్పున నగదును కూడా అందజేశారు. ఈ సంవత్సరం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న రెహనా బేగం, భరత్ కుమార్ వారి తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తాసిల్దార్ చిట్టుకుల రమణి మాట్లాడుతూ లక్ష్మీ నర్సయ్య వంటి మహోన్నత వ్యక్తి ఆర్థిక సహాయం పొంది అద్భుతమైన స్థాయిలో స్థిరపడిన మీ అందరిని చూస్తే గర్వంగా ఉందన్నారు. అనంతరం తాసిల్దార్ రమణి ని, మల్లెల లక్ష్మీ నరసయ్యను ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సభ ప్రారంభానికి ముందు నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, విద్యార్థుల తల్లిదండ్రులను, గ్రామస్తులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలలో గతంలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు భీమరాజు, అనిత దేవి, బాలిన చలపతిరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ ఉమ్మనేని బాబు విద్యా కమిటీ చైర్మన్ కారంగుల లక్ష్మణరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్ వర్కర్ల కూలి రేట్లు పెంచిన యాజమాన్యం

నవతెలంగాణ-తల్లాడ

గత 13 రోజులుగా కార్మికులు చేస్తున్న సమ్మెకు యాజమాన్యాలు స్పందించి 12 శాతం కూలి రేట్లు పెంచడానికి ఒప్పందం కుదిరిందని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ తెలిపారు. మంగళవారం జరిపిన చర్చలు సఫలం అయ్యాయన్నారు. సమ్మెను విరమిస్తున్నట్లు తెలిపారు. జవ్వాజి పెద్ద నగేష్, బండారు నరసింహారావు, నరసింహారావు, నంబూరి నవీన్, పసుమర్తి కాశయ్య, బాబురావు, యజమానులు చర్చల్లో పాల్గొన్నారు. హమాలీ ప్రతినిధులు, అనకొండ నరసింహారావు, చంద్రగిరి రవి, చేపల నరేష్, జోనెపోయిన హనుమంతరావు, తుటారి శ్రీను పాల్గొన్నారు.

ఫైనాన్షియల్ లిట్రసి పోటీలో ప్రతిభ చాటిన మడుపల్లి విద్యార్థులు

నవతెలంగాణ-మధిర

సీపీఎస్ ఉన్నత పాఠశాల మధిర నందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిట్రసి అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు జరిగిన పోటీ పరీక్ష నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి విద్యార్థులు వేల్పుల విశ్వేశ్వరరావు, దునుకు అఖిల్ విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులు మధిర బ్లాక్ స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

విజబుల్ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణ

- అక్రమ రవాణా కట్టడికి సరిహద్దులలో ఆరు చెక్ పోస్టులు
- నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-ఖమ్మం

నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్‌తో పాటు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నేర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల ద్వారా కట్టడి చేయాలన్నారు. ఏసీపీలు తరచూ చెక్ పోస్ట్ లను సందర్శించి తనిఖీ చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరస్తుల కదలికపై నిఘా ఉండాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా విధిగా హెూటల్స్, లాడ్జీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. కూసుమంచి నుండి ఖమ్మం రూరల్, శ్రీశ్రీ సర్కిల్ నుండి తల్లాడ వరకు, తిరుమలాయపాలెం రోడ్డు, తల్లాడ నుండి సత్తుపల్లి వరకు, ఇల్లందు రోడ్డు కామేపల్లి వరకు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారుల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి రోడ్డు భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని ఫాస్ట్ ఎయిడ్, సీపీఆర్ ద్వారా రక్షించేందుకు, అదేవిధంగా అత్యవసర, మెడికల్ సర్వీసులకు సమాచారం ఇచ్చేందుకు రహదారుల వెంటా ఉన్న పెట్రోల్ బంక్ లు, హెూటల్స్ , దుకాణాలు, డాబాల యజమానులకు అందులో పనిచేస్తున్న కార్మికులకు ప్రాథమిక చికిత్స, సిపీఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించటంతో పాటు ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి పరిపాలనా పరమైన ముందస్తు ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, క్షేత్రస్థాయిలో ఎంతమంది సిబ్బందిని విధుల్లో పెట్టాలి తదితర అంశాలపై పూర్తి స్పష్టత కలిగి ఉండాలని పేర్కొన్నారు. సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపులో స్పష్టతతో ఉండాలన్నారు.ఎన్నికల సంబంధిత పాత నేరాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలో 163 కేంద్రాలలో జరగనున్న గ్రూప్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫంక్షనల్ వర్టికల్ అమలలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఏఎస్పీ అవినాష్ కుమార్, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు ప్రసన్న కుమార్, గణేష్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, వెంకటస్వామి, వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు పంథాలో రాజకీయాలను నిశితంగా పరిశీలించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు బొంతు రాంబాబు

నవతెలంగాణ - ఎర్రుపాలెం

వర్తమాన రాజకీయాలను కమ్యూనిస్టు పార్టీ పంథాలో నిశితంగా పరిశీలించినప్పుడే ఆ రాజకీయాలు, ఎటువంటి రాజకీయాలో ప్రజలకు అర్థం అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు కార్యకర్తలకు సూచించారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. వర్తమాన రాజకీయాలు - విశ్లేషణ అనే అంశాన్ని బొంతు రాంబాబు బోధించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులు బలం పుంజుకుంటున్నారని ప్రజలకు వారి అవసరం రోజు రోజుకీ పెరుగు తుందని అన్నారు. మితవాద రాజకీయాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని కమ్యూనిస్టు భావ జాలానికి పూర్తి వ్యతిరేకంగా మితవాద రాజకీయాలు ఉంటాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ పేర్కొన్నారు. దేశ ఆర్థిక పరిస్థితులు - వివిధ రంగాలపై ప్రభావం అనే అంశాన్ని రమేష్ బోధించారు. ఒక మనిషి మరొక మనిషిని దోచుకోని దోపిడీ లేని సమాజమే కమ్యూనిజమని, కమ్యూనిస్టు పార్టీలు అటువంటి దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తాయని అన్నారు. తొలుత శిక్షణ తరగతుల స్థలం వద్ద సిపిఎం పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు ఎర్రమల వెంకట నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వర రావు, నల్లమోతు హనుమంతరావు, సగుర్తి సంజీవ రావు, గామాసు జోగయ్య, అంగోతు వెంకటేశ్వర్లు, బేతి శ్రీనివాసరావు, షేక్ లాల, రామ్ శెట్టి సురేష్, షేక్ నాగుల్ మీరా, నాగులవంచ వెంకట్రామయ్య, ప్రతాపరెడ్డి, గౌరాజు రాములు, బుర్రి రవికుమార్, దివ్వెల వీరాంజనేయులు, గొల్లపూడి నారాయణ, మోహన్ రావు, శ్రీహరి నారాయణ, బసవయ్య సుబ్బారెడ్డి, కూడెల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలతో ప్రజలను మోసం చేసిన కేసీఆర్

- ఎన్నికల గుణపాఠం తప్పదు : సంభాని
- ముగిసిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర

నవతెలంగాణ-కల్లూరు

తెలంగాణ వచ్చిన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలను గాలికొదిలేసి అధికారం చేపట్టి ఏ సమస్య పరిష్కరించకుండా ప్రజలను మోసం చేశారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆరోపించారు. మంగళవారం కొర్లగూడెం గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర నేటితో 60 రోజులకు చేరుకొని దిగ్విజయంగా ముగిసింది. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలో ఫిబ్రవరి 6వ తేదిన ప్రారంభమైన ఈయాత్రకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రజలు బ్రహ్మరథం పట్టగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలు చేపట్టి మండుటెండలను సైతం లెక్కచేయకుండా గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయా గ్రామ సమస్యలు తెలుసుకొంటూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ, గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లోకి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హామీల గురించి ప్రతి ఒక్కరికీ విపులంగా వివరించారు. మంగళవారం కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామప్రజలు మాజీ మంత్రి సంభానికి ఘనస్వాగతం పలికి భారీ ఊరేగింపు నిర్వహించగా తదుపరి జరిగిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వాల వైపల్యాలపై ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు కోరారు. కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర జడ్పీటీసీ సంఘం అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు ,సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివా వేణు, రామిశెట్టి మనోహర్, బైరెడ్డి నరసింహా రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, పోతురాజు నరేంద్ర, కొండా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, దగ్గుల రఘుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి, తల్లాడ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజబాబు, కాపా సుధాకర్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, సత్తుపల్లి టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ పాల్గొన్నారు.



అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 28, జూన్ 2023

పండరిపూర్ సభలో ఎమ్మెల్యే, ఎంపీ



నవతెలంగాణ-ఇల్లందు
సీఎం కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనలో భాగంగా మంగళవారం పండరిపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఇల్లందు శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ హరిసింగ్, మహబూబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీఐ పోటీ పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులు



నవతెలంగాణ-పినపాక
ఆర్‌బీఐ పోటీ పరీక్షలో ఈ.బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి.నాగబాబు, బి.సాత్విక డివిజన్ స్థాయిలో రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ చాటడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ కె.నాగేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఎస్బీఐ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

డా.గోళ్ళ భూపతి రావును అభినందించిన పారితోష్ పంకజ్



నవతెలంగాణ-భద్రాచలం రూరల్
భద్రాచల వాసి, పర్యావరణ ప్రేమికుడు, నంది అవార్డు గ్రహీత లయన్ గోళ్ళ భూపతి రావుకు గ్రీన్ భద్రాద్రిలో గత 12 ఏండ్లుగా వీరు చేసిన సేవలకు గుర్తింపుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి నందు జరిగిన హరితోత్సవ రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంలో అటవీశాఖ మాత్యులు అల్లోల ఇంద్ర కిరణ్ రెడ్డి, హోమ్ మంత్రి మహామ్మద్ అలీ, కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఆర్.యమ్.డోబ్రియల్, ఇతర ప్రముఖులు రాష్ట్ర ప్రభుత్వ హరితోత్సవ పురస్కారంను డా.గోళ్ళ భూపతి రావుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పారితోష్ పంకజ్ గోళ్ళ భూపతిరావును అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలంలో పర్యావరణ కార్యక్రమములు చాలా చక్కగా అమలు చేస్తున్నారని కొనియాడారు.



కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

- 102 మంది విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-పాల్వంచ
స్థానిక కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియమకాలు(ప్లేస్మెంట్ వీక్ 2023) నిర్వహించారు. జూన్ 21 నుండి 26 వరకు ఈ ప్రాంగ నియమకాలు జరిగాయి. 150 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పలు కంపెనీలు నాన్ స్టాఫ్ట్ ఇన్ఫోటెక్ హెబిక్స్ క్యాష్ ప్లానెట్ స్పార్క్ ఎస్బిఆర్ హ్యూమన్ సొల్యూషన్స్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్ఆర్బి హ్యూమన్ సొల్యూషన్స్‌లో 35 మంది ఇతర కంపెనీలలో 72 మంది మొత్తం 102 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కేలర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సురేంద్ర కుమార్ తెలిపారు. ఈ ప్రాంగణ నియామకాల్లో వార్షిక వేతనం 2.2 లక్షల నుండి 7.7 లక్షల వరకు ఇచ్చే కంపెనీలు పాల్గొనని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజేంద్రప్రసాద్, డాక్టర్ పి.రమేష్ బాబు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో ఎంపికైన విద్యార్థులకు కేలార్ విద్యాసంస్థల చైర్పర్సన్ కె.నాగమణి, డైరెక్టర్లు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు పౌర సన్మానం

- ఏఎన్ఎంను అభినందించిన గ్రామస్తులు



నవతెలంగాణ-చంద్రుగొండ
రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోవటంతో గ్రామానికి, మండల, జిల్లా, రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు దక్కిందని జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మద్దుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా నైటింగేల్ అవార్డు గ్రహీత (ఏఎన్ఎం) తేజా వద్దు సుశీల దంపతులకు పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పాల్గొని ప్రసంగించారు. ప్రజా సేవలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎప్పటికైనా సరైన గుర్తింపు లభిస్తుందనడానికి ఈ అవార్డు రావటమే ఒక నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించడంలో సుశీల అంకితభావంతో పనిచేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్దం వినోద్, ఎంపీటీసీ బొర్రా లలిత, ఎంపీడీవో రేవతి, జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు మంగ వేణి, మెడికల్ ఆఫీసర్ తన్మయి, వైద్యురాలు ప్రియాంక, మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణకుమారి, వైద్య సిబ్బంది భవాని, గ్రామ పెద్దలు నల్లమోతు రమణ, అంజిబాబు, రాజేశ్వరరావు, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో కలెక్టరేట్



నవతెలంగాణ-భద్రాచలం
నేడు కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ దారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి మెమోరాండం సమర్పించే కార్యక్రమం ఉంటుందని, జయప్రదం చేయాలని బందు వెంకటేశ్వరరావు అన్నారు. వారి అధ్యక్షతన మంగళవారం భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అసోసి యేషన్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్ వి.ప్రసాద్, గౌరవ అధ్యక్షులు మంగయ్య కోశాధికారి కృష్ణమూర్తి, సత్యనారాయణ, ఎంవీఎస్ నారాయణ తదితులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించాలి



నవతెలంగాణ-టేకులపల్లి
మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మించాలని సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో వీరబాబుకు మంగళవారం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ప్రతి శనివారం మండల కేంద్రంలో వారాంతపు సంత జరుగుతుందని, సంతకు 36 గ్రామపంచాయతీల ప్రజలు నిత్య అవసరాల కోసం సంతకు వస్తారని, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో వస్తారన్నారు. వారికి ఏమాత్రం మరుగుదొడ్ల సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుచున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామచందర్, మండల నాయకులు శ్రీను, శ్రీరాములు, నరేష్, సతీష్, నరేందర్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ కృషి ఫలితంగా సెక్యూరిటీ పోస్టులు మంజూరు



నవతెలంగాణ-ఇల్లందు
ఐదు ప్రీ ఫ్యాబ్రికేటెడ్ గార్డ్ చెక్ పోస్టులు టీబీజీకేఎస్ కృషి ఫలితంగా మంజూరు అయ్యాయని ఉపాధ్యక్షుడు రంగనాథ్ తెలిపారు. ఒక్కొక్కటి రూ.1,12,209 ధరగల మంజూరు అయ్యాయి. మొత్తం సింగరేణి వ్యాప్తంగా ప్రీ ఫ్యాబ్రికేటెడ్ గార్డ్ చెక్ పోస్టులు 60 మంజూరు అయ్యాయని, ఐరన్ చెక్ పోస్టులలో ఇబ్బంది పెడుతున్న గార్డులకు ఇది శుభవార్త అని తెలిపారు. అలాగే ఇల్లందు కేటీసీ చెక్ పోస్టుకు కూడా టెండర్ పిలవటం జరిగిందని త్వరలో దాని పనులు కూడా మొదలౌతాయని తెలిపారు. దీనితో సెక్యూరిటీ సిబ్బంది ఇబ్బందులు తొలుగుతాయి అని అలాగే ఇల్లందులో అన్ని చెక్ పోస్టుల్లోకి త్వరలో కొత్త ఫర్నీచర్ వస్తుందని తెలిపారు. గార్డ్స్ అవసరాల పట్ల శ్రద్ధ చూపించి సమస్యను తెలిపిన వెంటనే పరిష్కరించిన డైరెక్టర్ పా బలరాంకి, సెక్యూరిటీ జీఎం హనుమంతరావు, ఇల్లందు జీఎం జాన్ ఆనంద్, ఎస్.ఓ.టు జీఎం మల్లయ్య, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, టీబీజికెఎస్ వైస్ ప్రసిడెంట్ రంగనాథ్ కృతజ్ఞతలు తెలిపారు.

పకడ్బందీగా గ్రూప్-4 పరీక్షల నిర్వహణ

77 కేంద్రాలు... 27 వేల మంది అభ్యర్థులు

- కేంద్రాలలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి
- కలెక్టర్ అనుదీప్



నవతెలంగాణ-పాల్వంచ
జూలై 1న నిర్వహించనున్న గ్రూప్-4 పరీక్షల నిర్వహణకు విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో గ్రూప్-4 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, లైజనింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జులై 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2:30 నుంచి 5.00 గంటల వరకు పేపర్-2 పరీక్ష ఉంటుందన్నారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాటు చేసిన 77 కేంద్రాలలో దాదాపు 27 వేల మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలన్నారు. పరీక్షల నిర్వహణ కోసం ప్రత్యేకాధికారులను నియమించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాలలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావియ్యరాదని సూచించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పరీక్ష జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు లైజన్ అధికారులను నియమించడం జరిగిందని, వారు చీఫ్ సూపరిన్ టెండెంట్లు సమన్వయంతో పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చేయాలని సూచించారు. ముందస్తు పరీక్ష కేంద్రాన్ని సందర్శించి, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, రైటింగ్ పాడ్స్ అనుమతించరని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకుని రావాలి అని ఆయన చెప్పారు. అదేవిధంగా పరీక్ష పూర్తి అయిన తర్వాత మీ నామినల్ రోస్‌లో ఎడమ చేతి వేలిముద్ర తప్పకుండా వెయ్యాలి అని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, తదితర మౌలిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్తు ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా ఆయా రూట్లలో తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసీ వారికి సూచించారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, ఓఆర్ఎస్ పాకెట్లతో ఏఎన్ఎమ్‌ను, ఆశా వర్కర్‌ను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఆయా అధికారులందరూ సమన్వయంతో పని చేసి గ్రూప్ 4 పరీక్ష సజావుగా నిర్వహించాలని కోరారు. అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు, ఓ.ఎం.ఆర్ షీట్‌లను ఇచ్చే సమయంలో అభ్యర్థులకు బబ్లింగ్ విధానంపై అవగాహన కల్పించాలన్నారు. బబ్లింగ్‌లో ఏ మాత్రం పొరపాటు జరిగినా పరిగణలోకి తీసుకోవడం జరగదన్న విషయాన్ని తెలియజేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మణుగూరు
ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం చేసినట్టు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలిపారు. మంగళవారం ఆపద సమయంలో మేమున్నామంటూ చేయూతనిచ్చిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు మండలం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు చెరుకు సుధా గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్థానిక సింగరేణి ఆసుపత్రి నందు చికిత్స చేయించుకుంటున్నారని తెలుసుకుని వారికి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఎటువంటి ఆపద వచ్చినా రేగా తోడుగా ఉంటారు అనే భరోసా కల్పించి ధైర్యం చెప్పినారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వట్టం రాంబాబు, ఎక్సలెంట్ స్కూల్ చైర్మన్ యూసఫ్, షరీఫ్, శ్రీవిద్య విద్యాసంస్థల చైర్మన్ నూకారపు రమేష్, కీసర శ్రీనివాసరెడ్డి, ఉబ్బని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాలు బాగుపడాలంటే బీజేపీని గద్దెదించాలి

- సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా



నవతెలంగాణ-పాల్వంచ
ప్రజల జీవితాలు బాగుపడాలంటే బీజేపీని గద్దె దించడమే మార్గమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి దొడ్డా రవికుమార్ ప్రిన్సిపాల్‌గా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత రాజకీయాలు చేస్తూ ప్రజలను మతం పేరుమీదా విడగొట్టి ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని దుయ్య బట్టారు. లక్షల కోట్ల కార్పొరేట్ అప్పులను రైట్-అప్ పేరుమీదా దొడ్డిదారిన రద్దు చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో 10 లక్షల కోట్ల అప్పులు రద్దు చేశారని, ఇదే కాలంలో దేశ వ్యాపితంగా లక్షలాదిమంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల రుణాలు మాఫీ చేయడానికి మనసు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన పార్లమెంటు, పార్లమెంట్ సభ్యులకు మంత్రులకు ఇళ్లు, ప్రధానమంత్రి నివాసానికి వేలకోట్లు ఖర్చు చేసి విలాసవంతమైన భవనాలు నిర్మించుకొన్నారని, కానీ పేదవాడి ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వడానికి మనుసు రావడం లేదన్నారు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలను రోడ్డున పడేసారని వాపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యులు కె.సత్య, వి.సత్యవాణి, ఎస్.కె నిరంజన్, ఎస్.కె రహీమ్, కాంతి, ఏ.రాములు, శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

మెచ్చా చొరవతో గ్రామాల్లో అభివృద్ధి

- రేగులకుంట గ్రామానికి రూ.1.50కోట్లతో బీటీ రోడ్డు



నవతెలంగాణ-ములకలపల్లి
నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆలోచనతో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గం ఏర్పడి ఎండ్లు గడిచినా అభివృద్ధి అనేది శూన్యంగా ఉండేది. మెచ్చా గెలిచాక నియోజకవర్గంలో అనేక మారుమూల ప్రాంతాల్లో పర్యటించి అక్కడ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మంగళవారం రెగులకుంట గ్రామంలో మెచ్చా అధికారులతో కలిసి పర్యటించి ప్రత్యేకంగా గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న సంబంధిత శాక అధికారులను సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే అదే గ్రామంలో కొండ్రు ప్రసాద్ తెలియని జబ్బుతో బాధ పడుతున్నారని స్థానికులు ఎమ్మెల్యేకు తేలుపడంతో వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి రూ.15000 ఆర్థిక సహాయం అందించారు. పెన్షన్ ఏర్పాటు చేస్తానని వారికి తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద అక్కడ నివాసం ఉండే వారితో సమావేశమైనారు. వారి సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత శాఖ అధికారులను పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 14 ఎండ్లు పోరాడి మనకోసం తెలంగాణ రాష్ట్రం సాధించారని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నదే కేసీఆర్ ఆలోచన అన్నారు. అందులో బాగంగా రెగులకుంట గ్రామానికి 1కోటి 58లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని సుమారు 10లక్షలతో సీసీ రోడ్లు వేయడం, 37 పోడు భూమి పట్టాలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మండల అధికారులు, వార్డ్ మెంబర్‌లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జూలై 3 నుండి స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు పోటీలు

- ఎంఈఓ శ్రీనివాస్



నవతెలంగాణ-ఇల్లందు
హైద్రాబాద్‌లోని హకీంపేట/కరీంనగర్/ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో 4, 5వ తరగతుల్లో ప్రవేశాల నిమిత్తం మండల స్థాయిలో జూలై 3నుండి ఎంపికల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. సింగరేణి ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఉదయం 10.00 గంటల నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎంపిక చేయబడిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని, ఆ తరువాత రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసి ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హత గల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు 4, 5వ తరగతుల్లో ప్రవేశాల నిమిత్తం మండల స్థాయిలో జరుగు ఈ ఎంపికల్లో విద్యార్థులు పాల్గొనవచ్చని మండల విద్యాధి కారి తెలిపారు. వివరాలకు రాంబాబు పీఈటీ 9701915754 నంబరుకు ఫోన్ చేసి తెలుసు కోవచ్చని తెలిపారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు ఆసక్తిగల విద్యార్థులకు తెలిపి ఎంపికలో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు.

అర్హులందరికీ డబుల్ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి



నవతెలంగాణ-బూర్గంపాడు
నిరుపేదలందరికీ ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి అన్నారు. పార్టీ మండల కమిటీ సమావేశం మంగళవారం సారపాక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అర్హత కలిగిన పేదవాళ్ళకి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని, స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క పోడు రైతుకు పోడు పట్టాలు ఇవ్వాలన్నారు. అందరికీ పట్టాలు ఇవ్వాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు, ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు. అదే విధంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..ప్రతి ఒక్క దళితుడికి దళిత బందు రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. హామీలన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికి పాపినేని సరోజన అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భయ్యా రాము, శ్యామల అజయ్ కుమార్, కందు కూరి నాగేశ్వరావు, ఎస్.కె అబిదా, గుంటక కృష్ణ, వెంకటేశ్వర్లు, కనకం వెంకటేశ్వర్లు, వై.అప్పారావు, బర్ల తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం బహిరంగ సభకు భారీ జన సమీకరణ

- విలేకర్ల సమావేశంలో పాయం

నవతెలంగాణ-మణుగూరు
జులై 2న ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ జన సమీకరణ చేయనున్నట్లు మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం హనుమాన్ లాడ్జిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ బహిరంగ సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు తెలిపారు. జనవరి 18న కేసీఆర్ బహిరంగ సభను తలపించే విధంగా రాహుల్ గాంధీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ శంకర్, తరుణ్ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరావు, రాజేష్, తిరుమలేష్, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

కౌన్సిలింగ్‌ను వాయిదా వేయడాన్ని ఖండిస్తున్నాం

- సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి వెంకటరత్నం



నవతెలంగాణ-మణుగూరు
నేడు జరగవలసిన ఈపీ టెక్నీషియన్లు ట్రాన్స్ఫర్ కౌన్సిలింగ్ వాయిదా వేయడాన్ని ఖండిస్తున్నామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచ్ కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం ఖండించారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఈపీ టెక్నీషియన్లకు బదిలీ కౌన్సిలింగ్ నిర్వహించకుండా వారిని యాజమాన్యం చాలా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా స్పందించిన యాజమాన్యం నేడు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని సర్క్యులర్ జారీ చేసినది అనుకోకుండా నిన్న సాయంత్రం కౌన్సిలింగ్ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది అన్నారు. కానీ ఏ కారణంతో వాయిదా వేస్తున్నారో తెలియని అయోమయంలో టెక్నీషియన్స్ మానసికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి కుటుంబాలు ఒకచోట ఉద్యోగాలు మరొకచోట చేస్తూ మానసిక వేదనకు గురి అవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే స్పందించాలని, త్వరగా కౌన్సిలింగ్ తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్కూల్స్ రీఓపెనింగ్ అయ్యే టైంలో పెడితే వారి పిల్లల భవిష్యత్తు కూడా కుదురు పడుతుందని అన్నారు.

కావున వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు నెల్లూరి టీవీ ఎం.వి.ప్రసాద్, మాచారం లక్ష్మణరావు, రామ్మూర్తి, విల్సన్ రాజు, పారుపల్లి శంకర్, మల్లయ్య, నరసింహారెడ్డి, బిక్షపతి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏక మొత్తం నగదు మంజూరుకు ముఖాముఖి



నవతెలంగాణ-ఇల్లందు
ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు మెడికల్ ఇన్వాల్యుయేషన్ కింద ఉద్యోగ విరమణ పొందిన ముగ్గురు ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో మంగళవారం కార్యాలయంలో కారుణ్య నియామకాల బదులు ఇచ్చేటటువంటి లమ్ సమ్ అమౌంట్ (ఏక మొత్తం నగదు) కోసం ముఖాముఖీ (ఇంటర్వ్యూ)లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటు జీఎం మల్లారపు మల్లయ్య మాట్లాడుతూ సంబంధిత ఉద్యోగులు లమ్ సమ్ అమౌంట్ స్వీకరించడానికి అంగీకరించారని, తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం(ఫైనాన్స్) బి.రామచంద్ర, గని మేనేజర్ పూర్ణ చందర్, డీవైపీఎం (పర్సనల్) జి.శ్రీహరి, సీనియర్ అసిస్టెంట్ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

మూడవ నేత్రాన్ని మరిచిన దొంగ

- సత్తెమ్మ తల్లి ఆలయంలో చోరీ

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి
దొంగలు కూడా చాలా టెక్నికల్‌గా ఆలోచించి దొంగతనాలు చేస్తున్నారు. కానీ ఓ దొంగ తల పైకి లేవకుండా సీసీ కెమెరాను మరిచి దొంగతనం చేసిన సంఘటన మండల పరిధిలోని జానికిపురం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో గల సత్తెమ్మ తల్లి ఆలయం టార్గెట్‌గా దొంగతనం సవత్సరానికి ఒక సారి జరుగుతుంది. గతంలో ఓ దొంగ ఆలయంలో హుండీ పగలు గొట్టి ఎదురుగా వున్న కిరాణా షాపులో మద్యం బాటిల్ దొంగతనం చేసి మత్తు వచ్చేవరకు తాగి ఆలయంలోనే నిద్రపోయి గ్రామస్తులు పట్టుపడ్డాడు. ఈ సంఘటన మరవక ముందే మంగళవారం తెల్లవారుజామున మళ్ళీ అదే ఆలయంలో మూడవ నేత్రం (సీసీ కెమెరా)ని గమనించకుండా ఇనప రాడ్‌తో ఆలయం తాళం పగకుగొట్టి హుండీలో వున్న సుమారు రూ.5000 వేలు ఎత్తుకు వెళ్లినట్లు సీసీ కేమెరాలో రికార్డు అయినట్లు ఆలయ కమిటీ తెలియజేశారు. సీసీ కెమెరా ఆధారంగా పోలీసులు దొంగను గుర్తించి పట్టుకోవాలని ఆలయ కమిటీ వారు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.

క్వాలిటీ విద్య మా లక్ష్యం

- గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం
- న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేష్ రావు

నవతెలంగాణ-వైరా

వైరా పట్టణం విద్యా కేంద్రంగా మంచి గుర్తింపు పొందినప్పటికీ పూర్తి గ్రామీణ, వ్యవసాయ ప్రాంతంగా వుంది. విద్యా రంగంలో వస్తున్న ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఇంగ్లీష్ మీడియం అత్యంత అవసరమని గుర్తించిన తమ విద్యా సంస్థ న్యూ ఇరా సౌజన్యంతో వైరా పట్టణంలో 2016లో న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ స్థాపించామని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్ రావు అన్నారు. అనతి కాలంలోనే ఈ ప్రాంత ప్రజలకు చేరువ కాగలిగామని, తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎలాంటి చదువు కావాలనుకుంటున్నారో, దాన్ని అందించగలిగామన్నారు. రాష్ట్ర సిలబస్‌తో ప్రారంభం అయినప్పటికీ, సిబిఎస్ఈ అవసరాన్ని గుర్తించి ఈ ప్రాంతంలో తొలిసారి సిబిఎస్ఈ పాఠశాలగా రూపొందించి తీర్చి దిద్దామని అన్నారు. ఇంగ్లీష్‌లో మంచి ప్రావీణ్యం కలిగిన ఫ్యాకల్టీ ని ఒక ప్రత్యేక బస్ ద్వారా ఖమ్మం నుండి తీసుకువచ్చి విద్యార్థులకు పాఠాలు బోధించటం వలన సంతృప్తి కరమైన ఫలితాలు సాధించినట్లు భూమేష్ తెలిపారు. 2023 -24 లో ఇంటర్ మా మొదటి బ్యాచ్ బయటకు రానున్నదని అన్నారు. ఇంటర్ మీడియట్ తరగతి గదులు, హాస్టల్ కూడా ఎయిర్ కండీషన్‌తో, ఆధునిక ప్రమాణాలతో కూడిన కంప్యూటర్, సైన్స్, ల్యాబ్స్, లైబ్రరీ, డిజిటల్ క్లాసెస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెక్నాలజీ ఎడ్యుకేషన్ డిజైన్ (టిఈడి) ప్రోగ్రాంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని పిలిపించి క్లాసులు ఇప్పిస్తూ విద్యార్థులు ఆంగ్లంలో ఆత్మ విశ్వాసంతో మాట్లాడే విధంగా తర్ఫీదు నిస్తున్నాము. నిరంతరం పోటీలకు సిద్ధమయ్యేందుకు వ్యాసరచన, వకృత్వం, క్విజ్ సంస్కృతి పరిరక్షణ కోసం పాఠశాలలోనే అన్ని పండుగలు నిర్వహిస్తున్నామన్నారు. క్రమ శిక్షణ, దేహదారుఢ్య రక్షణకు ఎన్‌సిసి, 6వ తరగతి నుండి 10 తరగతి వరకు ఐఐటి పౌండేషన్ ద్వారా విద్యనందిస్తున్నాము. ముఖ్యంగా కరోనా క్లిష్ట సమయంలో విద్యార్థులకు ఆన్ లైన్ క్లాసులు నిర్వహించటం సంతృప్తి నిచ్చిందన్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు పట్టణంలోని తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు ఎన్ఎల్ఎఫ్ ప్రైడ్ ఎక్సిక్లూసివ్ ఏ/సి క్యాంపస్‌ను స్థాపించి నర్సరీ నుండి 7 వరకు నిర్వహించే పాఠశాలను ఈ సంవత్సరం స్థాపించినట్లు తెలిపారు. విద్యతో



పాటు క్రీడల్లో రాణించేందుకు నలుగురు పిఈటిలు, బాలికల కోసం మహిళా పిఈటీని నియమించినట్లు తెలిపారు. స్టడీ టూర్స్, ఇతర రాష్ట్రాల్లోనూ, మన రాష్ట్రంలోని చారిత్రిక ప్రదేశాలను పర్యటింప జేసినట్లు వివరించారు. విద్యార్థుల నైపుణ్యత ప్రదర్శనకు ప్రాక్టికల్లీ యాప్ ద్వారా అదనపు వనరులను సమకూర్చినట్లు వివరించారు.

గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యం

- ప్రతిభ విద్యాసంస్థల

చైర్మన్ లక్కినేని ప్రసాద్

నవతెలంగాణ-కల్లూరు

గత 33 సంవత్సరాలు నుండి గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించి, ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దటమే మా లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్ అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ హైదరాబాదు లాంటి మహానగరాల్లో అందించే నాణ్యమైన విద్యను అందిస్తూ, ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పుతూ క్రమశిక్షణతో మెలిగేలా విద్యార్థులను నేర్పిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థిని అన్ని రంగాల్లో రాణించే విధంగా తయారు చేయడం మా కర్తవ్యం అన్నారు. పాఠశాల కళాశాలలకు నిర్వహణ కావాల్సిన బిల్డింగ్ వసతులతో అన్ని సౌకర్యాలతో కల్పించడం, సైన్స్ ల్యాబ్లు లైబ్రరీ కంప్యూటర్స్‌తో పాటు దృశ్య శ్రవణ విద్యను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. నర్సరీ నుండి డిగ్రీ వరకు మా సంస్థల ద్వారా విద్యార్థులకు విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు క్యాంపస్ లో అడుగుపెట్టిన దగ్గర నుండి ధారాళంగా ఇంగ్లీష్ మాత్రమే మాట్లాడటం జరుగుతుందని అన్నారు. ఆరో తరగతి నుండి ఐఐటి ఫౌండేషన్ విద్యను అందిస్తున్నామన్నారు.



నవోదయ కోచింగ్ ద్వారా అనేకమంది విద్యార్థులు సీట్లు సాధించారు. విద్యార్థి లోపాలను గుర్తించి వారి స్థాయిలోనే వ్యక్తిగత విద్యను అందిస్తున్నామన్నారు. సంస్థలో చదివే ప్రతి విద్యార్థికి వ్యక్తిగత పర్యవేక్షణ ఉంటుందన్నారు. 10వ తరగతిలో నూతన విద్యా విధానం ప్రకారం జిపిఏ పాయింట్లు పదికి పది అత్యధికంగా సాధిస్తున్నామన్నారు. జూనియర్ కాలేజీలో సైతం రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించడం అదేవిధంగా డిగ్రీ కళాశాలలో కూడా మంచిఫలితాలు సాధిస్తున్నట్లు విద్యా సంస్థల కరస్పాండెంట్, సెక్రెటరీ, డాక్టర్ లక్కినేని రఘు, ప్రిన్సిపాల్ గుడిపూడి నాగేశ్వరరావు ఉన్నారు.

త్రివేణి పాఠశాల విద్యార్థిలోకానికి ఒక వెలుగు

నవతెలంగాణ-కొత్తగూడెం టౌన్

త్రివేణి పాఠశాల విద్యార్థిలోకానికి ఒక వెలుగు దివ్వెగా కొనసాగుతోంది. 30 ఏళ్ల విద్యాబోధన నిర్వహణ ప్రస్థానంలో ఎన్నో విజయాలు త్రివేణి సొంతం. త్రివేణి బోధన అంశంలో అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయులు శాస్త్రీయ విద్యా విధానంతో పాఠాలు బోధించడం వల్ల త్రివేణి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానం లభించింది. డిజిటల్ తరగతులు, యాక్టివిటీ విధానం, ఐఐటి ఫౌండేషన్, ఐఐటి ప్రభావిత కార్యక్రమాలు, అత్యాధునిక సౌకర్యాలతో ల్యాబ్ లైబ్రరీలను ఏర్పాటు చేశారు. అబాకస్, స్టడీ అవర్స్, వేకప్ కాల్స్, గేమ్స్ అండ్ డ్రాయింగ్, కల్చరల్ ఆక్టివిటీస్, ఇంటర్నల్ అండ్ ఎక్స్టర్నల్ కాంపిటీషన్స్, ఫీల్డ్ ట్రిప్స్, సైన్స్ ఫెయిర్స్, విద్యార్థుల ప్రతి కదలికను



గమనించేందుకు ప్రతి క్యాంపస్ లో సీసీ కెమెరాలు అమర్చి పర్యవేక్షిస్తున్నారు. 1994 జూన్ 23న త్రివేణి స్కూల్ 135 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు 11000 పైన విద్యార్థులు, వందల్లో బోధనా సిబ్బందితో 24 క్యాంపస్‌లతో ఐదు జిల్లాలలో త్రివేణి నడుస్తోంది. ఎస్ఎస్‌సి మార్కుల విధానంలో 587, 585 వంటి మార్కులతో 24 స్టేట్ ర్యాంకులు, గ్రేడ్ విధానంలో వరస సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో మేటిగా నిలిచింది. త్రివేణి విద్యార్థి జెడ్.రామ్ గోపాల్ ఇన్స్పైర్ లో జాతీయ అవార్డ్ సాధించి జపాన్ "సకుర" ప్రోగ్రాంకు ఎంపికయ్యాడు. అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ - 2018లో త్రివేణి సైన్స్ క్లబ్ విద్యార్థి జివివి జిజ్ఞాస్ చౌదరి ఎంపికయ్యాడు. అంతర్జాతయ చెస్ పోటీలలో పాల్గొని త్రివేణి విద్యార్థి సుమేర్ అర్ష్ కాండిడేట్ మాస్టర్ అయ్యాడు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభ అవార్డులు కూడా లభించాయి. ఐఐటీ, జేఈఈలో జాతీయస్థాయి 10 లోపు ర్యాంకులు సాధించడంతో పాటు వివిధ ఐఐటీలలో వందల మంది త్రివేణి విద్యార్థులు ప్రవేశం జరిగింది. రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల్లో త్రివేణి ప్రముఖంగా నిలిచింది. ఐదుగురు డైరెక్టర్లు ఆధ్వర్యంలో ఉన్నత విద్యా లక్ష్యంతో 1993లో గొల్లపూడి జగదీష్ (ఎంఏ ఇంగ్లీష్), మాచవరపు కోటేశ్వరరావు (ఎంఎస్సీ గణితం), కారుపర్తి మురళీధర్ రావు (ఎంఎస్‌సి ఫిజిక్స్), యార్లగడ్డ వెంకటేశ్వరరావు (ఎంఎస్‌సి కెమిస్ట్రీ), డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి (ఎంఏ తెలుగు ఎంఫిల్, పిహెచ్‌డి) వీరు కలిసి కృష్ణవేణి జూనియర్ కళాశాలను కొత్తగూడెం ప్రాంతంలో స్థాపించారు. ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత వీరికి దక్కుతుంది.

శాస్త్రీయ విద్యను బోధిస్తున్న మధు విద్యాసంస్థలు


మధు విద్యాలయం

- ఆత్మవిశ్వాసంతో బ్రతికే విద్యను బోధన

నవతెలంగాణ-వైరాటౌన్

కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా అద్భుత ఫలితాలు సాధిస్తూ ఎందరో విద్యార్థులు దేశ, విదేశాలలో అత్యున్నత స్థాయికి చేరుకోవటానికి బాటలు వేసిన చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీని 1977లో స్థాపించారు. చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మధు విద్యాలయంలో (సిబిఎస్ఈ అండ్ స్టేట్ సిలబస్), మధు జూనియర్ కళాశాలలో అందరికీ అందుబాటులో ఉన్న ఫీజులు, ప్రణాళిక బద్ధమైన అకడమిక్ ప్లాన్ ద్వారా విద్యాబోధన చేస్తూ కార్పొరేట్ స్థాయి ఫలితాలు, రాష్ట్ర స్థాయి మార్కులు, ర్యాంకులు సాధిస్తూ ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మధు విద్యాసంస్థలు సంతృప్తికరమైన కృషి చేస్తున్నావని చైతన్య విద్యా సంస్థల కార్యదర్శి మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో ఆధునిక పద్ధతుల ద్వారా విద్యాబోధన చేస్తూ ఐఐటీ జేఈఈ, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అత్యాధునిక సౌకర్యాలు, వసతులతో కూడిన సొంత భవనం, విశాలమైన డిజిటల్ తరగతి గదులు, విశాలమైన ఆటస్థలం, కంప్యూటర్ ల్యాబ్స్, సైన్స్ ల్యాబ్స్, ప్రశాంత వాతావరణంలో చక్కటి హాస్టల్ వసతి, రుచికరమైన భోజనం, మినరల్ వాటర్ సౌకర్యం, సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం, ఐఐటి ఫౌండేషన్, లాంగ్వేజ్ ల్యాబ్స్, మంచి లైబ్రరీ ద్వారా ఒత్తిడి లేని విద్యను మధు విద్యాసంస్థల అందిస్తున్నవి. కేవలం చదువే కాక ఆటలు, పాటలు, క్విజ్, సెమినార్స్, డిబేట్స్, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణపైన అవగాహన,



సామాజిక స్పృహను కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులను పాఠాలతో జోడించి బోధించడం ద్వారా శాస్త్రీయ భావాలను పెంచుతున్నారు. పేరెంట్స్ యాప్ ద్వారా విద్యార్థుల ప్రగతి, మార్కులు, అటెండెన్స్, సెలవులు తదితర సమాచారం తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నారు. మానవీయ విలువలు, నైతికతను పెపొందిస్తూ ఆత్మవిశ్వాసంతో బ్రతికే విద్యను నేర్పటం మధు విద్యాసంస్థల ప్రత్యేకత అని మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు తెలిపారు.

రాగూర్‌లో నాణ్యమైన విద్య

- గ్రామీణ ప్రాంత విద్యార్థులతో రాష్ట్ర స్థాయి మార్కులు
- రాగూర్ విద్యా సంస్థల కరస్పాంటెండెంట్ సంక్రాంతి రవికుమార్,

చైర్‌పర్సన్ సంక్రాంతి సునీత

నవతెలంగాణ-వైరాటౌన్

ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రంలో ఉన్న రాగూర్ విద్యా సంస్థ గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందిస్తుంది. 1997లో స్థాపించబడిన రాగూర్ విద్యాసంస్థ దినదిన అభివృద్ధి చెందుతూ నేడు కేజీ నుండి డిగ్రీ వరకు విద్యాబోధన చేస్తున్నది. రాగూర్ విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అవగాహన కల్పిస్తున్నారు. విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యాబోధన చేస్తున్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజయాన్ని సాధించడానికి అవసరమైన అకాడమిక్ ప్రణాళికతో, అత్యాధునిక సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందిస్తూ దేశభక్తి, మానవతా విలువలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థ రాగూర్. కేజీ నుండి డిగ్రీ వరకు రాష్ట్రస్థాయి మార్కులు, ర్యాంకులు సాధిస్తున్నారు. వ్యాసరచన, డిబేట్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సామాజిక, మూఢనమ్మకాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వం కోసం ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, నేటి పోటీ ప్రపంచంలో రాజీ లేకుండా నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. కఠోర శ్రమ, పట్టుదల, అకుంఠిత దీక్షతో రాగూర్ విద్యా సంస్థను నిర్వహిస్తున్నారు. ఐఐటి ఫౌండేషన్, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. విద్యాబోధనలో అపారమైన అనుభవం కలిగిన యాజమాన్యం, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ బందం కలిగి ఉండటం రాగూర్ విద్యా సంస్థల ప్రత్యేకత.1997 నుండి నేటి వరకు రాగూర్ విద్యా సంస్థలో విద్యను అభ్యసించిన అనేక మంది విద్యార్థులు దేశ, విదేశాలలో ఎంతో ఉన్నత పదవులలో పని చేస్తున్నారు. లాభాపేక్ష లేకుండా పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు హాస్టల్ వసతిని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజులుతో బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కలదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెరిట్ స్కాలర్షిప్స్‌కు విద్యార్థులు ఎంపిక అవుతున్నారు. జాతీయ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. సీసీ కెమెరాలు పర్యవేక్షణలో అనుభవం గలిగిన అధ్యాపక బందంతో రాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాగూర్ విద్యాలయం, క్రాంతి జూనియర్ కళాశాల, ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలను నిర్వహిస్తున్నామని రాగూర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, చైర్మన్ సంక్రాంతి సునీత తెలిపారు.


రాగూర్ విద్యా సంస్థల కరస్పాంటెండెంట్, చైర్‌పర్సన్

స్వచ్ఛమైన 'విజన్'తో...

- బోధన..ఫలితాలు..ర్యాంకులు ఏవీ మభ్యపెట్టడం ఉండదు..
- ర్యాంకుల ప్రకటనల్లో తప్పులు దొర్లితే చర్యలు తీసుకోవాలి...
- ర్యాంకుల ప్రకటనల్లో 'న్యూ విజన్'లో మోసాలు ఉండవు..
- తక్కువ మంది విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు
- ఒక్క స్కూల్‌కు విభాగాల వారీగా ఐదుగురు ప్రిన్సిపాల్స్
- వ్యాపార దృక్పథంతో కాకుండా విద్యార్థుల మేలు కోసం..
- 'న్యూ విజన్' విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్ జీకే ప్రసాద్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వ్యాపార దృక్పథంతో కాకుండా విద్యార్థుల మేలు లక్ష్యంగా 'న్యూ విజన్' విద్యాసంస్థలను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సీహెచ్ జీకే ప్రసాద్ తెలిపారు. కొన్ని విద్యాసంస్థల మాదిరిగా బోధన, ఫలితాలు, ర్యాంకుల ప్రకటనల్లో మోసాలు.. మభ్యపెట్టడం తమ సంస్థలో ఉండదని తెలిపారు. తెలంగాణలోనే ఐఐటీ, మెడికల్, ఎంసెట్ ఏ విభాగంలోనైనా 'న్యూ విజన్' ముందంజలో ఉందన్నారు. ఓపెన్, రిజర్వేషన్ ర్యాంకులను విడివిడిగా చూపించి పూర్తి పారదర్శకతతో ప్రకటనలు ఇచ్చే ఆనవాయితీ తమదని చెప్పారు. 'నవతెలంగాణ'తోఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు సీహెచ్ జీకే ప్రసాద్ మాటల్లోనే...

వ్యాపార దృక్పథం లేకుండా...

వ్యాపార దృక్పథంతో కాకుండా విద్యార్థులకు న్యాయం చేయాలనే ఆలోచనతో 2014-15లో న్యూవిజన్ కళాశాలను ఏర్పాటు చేశాం. ఖమ్మం నుంచి విద్యార్థులు ఐఐటీ ఇతరత్ర కోచింగ్‌లకు హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు పడుతున్న ప్రయాసలను దృష్టిలో ఉంచుకొని ఆ స్థాయి కోచింగ్‌ను ఖమ్మంలో ఇవ్వాలని సంకల్పించాం. రాష్ట్రంలోనే బెస్టు ఫ్యాకల్టీతో బోధన చేయిస్తూ ఫస్టు బ్యాచ్‌లోనే మెరుగైన ఫలితాలు సాధించాం. 8 ఐఐటీ, 12 నీట్, 25 మెడికల్ ర్యాంకులు సొంతం చేసుకున్నాం. ఈ ఏడాది 45 ఐఐటీ, 40 నీట్, 30 మెడికల్ ర్యాంకులు పొందాం. అడ్వాన్డ్స్ మెయిన్స్‌లో 516 ర్యాంకు సొంతం చేసుకున్నాం. వెయ్యిలోపు మూడు, రెండు వేల లోపు ఏడు, దాదాపు 30 మంది మెడికల్ ర్యాంకులు సాధించినందుకు గర్వపడుతున్నాం.

జేఈఈ మెయిన్స్‌లో 300/300 మా ప్రత్యేకత...

ఇటీవల ప్రకటించిన జేఈఈ మెయిన్-2023 బీఆర్క్ ఫలితాల్లో ఆలిండియాలో నెం.1 ర్యాంకును న్యూవిజన్ విద్యార్థి జి.నీరజ్‌రెడ్డి సాధించాడు. 300కు 300 మార్కులు సాధించడం గర్వకారణం. ఖమ్మంలో ఓపెన్ కేటగిరీ ర్యాంకు లేని స్థాయి నుంచి ఆలిండియా ఫస్టు ర్యాంకు సాధించే స్థాయికి న్యూవిజన్ తీసుకొచ్చింది. 22 లక్షల మంది రాసిన 22 లక్షల మంది రాసిన నీట్‌లో 460వ ర్యాంకు న్యూవిజన్ విద్యార్థి దక్కించుకున్నారు. జిల్లాలోనే కాకుండా తెలంగాణ జిల్లాలోనే ఐఐటీ, మెడికల్, ఎంసెట్ ఏ విభాగంలోనైనా తెలంగాణ జిల్లాలోనే న్యూవిజన్ ముందుందని చెప్పేందుకు గర్వపడుతున్నాం.

స్కూల్ ఎడ్యుకేషన్‌లోనూ ముందంజ...

స్కూల్ ఎడ్యుకేషన్ విషయం లోనూ న్యూవిజన్ స్కూల్ ముందుంది. ఐఐటీలో మా కళాశాలకు వచ్చే ర్యాంకుల్లో 80 శాతం మా స్కూల్ విద్యార్థులు సాధించినవే. మా స్కూల్‌లో మొత్తం 2,800 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా 250 మంది బోధన, బోధనేతర సిబ్బంది వారి కోసం పాటుపడుతున్నారు. పాఠశాలలో విభాగాల వారీగా ఐదుగురు ప్రిన్సిపాల్స్ ఉన్నారు. ప్రైమరీ, ప్రీ ప్రైమరీ, హైస్కూల్, ఫౌండేషన్, ఒలంపియాడ్‌లకు ప్రత్యేకంగా ప్రిన్సిపాల్స్‌ను ఏర్పాటు చేశాం. నాణ్యమైన విద్య అందించడంలో ఎలాంటి రాజీపడకుండా ఉంటున్నాం కాబట్టే అత్యధిక మంది విద్యార్థులకు పదికి పది జీపీఏ, ఒలంపియాడ్‌లో చోటు దక్కించుకుంటున్నారు. సూర్యాపేట జిల్లా కోదాడలో ఈ ఏడాది నుంచే 'న్యూవిజన్' స్కూల్ ప్రారంభమైంది.

కళాశాల విషయానికొస్తే...

కొద్ది మంది విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో కళాశాల ఏర్పాటు చేశాం. ప్రస్తుతం న్యూవిజన్ కళాశాలలో వెయ్యి మంది విద్యార్థులుంటే వారికి 40 మంది స్టేట్‌లోనే బెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా బోధన చేయిస్తున్నాం. ఫలితంగానే తక్కువ మంది విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాం.

ర్యాంకుల్లో మోసాలు లేవు...

కొన్ని విద్యాసంస్థల మాదిరిగా ర్యాంకుల్లో మోసాలు చేయడం 'న్యూ విజన్'కు ఏనాడూ అలవాటు లేదు. ఆలిండియా స్థాయి పోటీ పరీక్షల్లో రిజర్వేషన్, జనరల్ ర్యాంకులను విడివిడిగా చూపిస్తూ పారదర్శకంగా ప్రకటనలు ఇస్తున్నాం. ర్యాంకుల పేరుతో బురిడి కొట్టిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకునే అంశంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. తప్పులు దొర్లితే చర్యలు తీసుకోవాలి. రిజర్వేషన్, జనరల్ ర్యాంకులు విడివిడిగా ప్రకటిస్తూ న్యాయబద్ధంగా వ్యవహరిస్తున్నాం. మిగతా విద్యాసంస్థలు కూడా ఇదేరీతిన ప్రకటించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.



బీఆర్క్‌లో ఆలిండియా ఫస్టు ర్యాంకు సాధించిన నీరజ్‌రెడ్డిని అభినందిస్తున్న న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్

విజ్ఞాన భాండాగారంగా హార్వెస్ట్....

హార్వెస్ట్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ ఆర్.పార్వతి రెడ్డి

నవతెలంగాణ- ఖమ్మం

జిల్లాలోని విజ్ఞాన భాండాగారంగా హార్వెస్ట్ విద్యా సంస్థలు నిలిచాయని హార్వెస్ట్ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ ఆర్.పార్వతి రెడ్డి అన్నారు. 2002లో 1 నుంచి 10వ తరగతి వరకు విద్యను అందిస్తూ..2007లో సిబియేస్ఈ సెలబస్సు ప్రవేశపెట్టాం.. ఉన్నత విద్యను అందిస్తున్న సంస్థ హార్వేస్ట్.. 2015లో కళాశాల బోధనను అందిస్తున్నాం...9 రకాల కళలను ప్రవేశపెట్టి అందిస్తున్నాం.. చదువుతో పాటు.. క్రీడలు, కరాటే, యోగా, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, పెయింటింగ్, ఎంబ్రాయిడరీ, ప్రతి విద్యార్థి ఈ 9 రకాలలో 3 అంశాలను తప్పనిసరిగా తీసుకోవాలి. తమ లైబ్రరీలో 8000 పుస్తకాలతో పాటు మాథ్స్ ల్యాబ్ కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. విద్యార్థి నేర్చుకుని ఆటలు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెస్తుంది. ఈ అంశాలపై తరగతి గదులు ప్రత్యేక పిరియడ్ సైతం ఏర్పాటు చేశాం. వారాల చొప్పున ఈ అంశాలలో శిక్షణను ఇస్తున్నాం..సీసీఏలో 14మంది పిఈటిలతో విద్యార్థులకు చదువుతో పాటు లలిత కళలు, డాన్సలుతో పాటు వివిధ కళల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం.. విద్యార్థులకు మెరుగైన విద్యను తక్కువ సమయంలో ఎక్కువ విద్యను అందిస్తున్నాం...తమ పాఠశాలలోని సిబిఎస్ఈలో 500 మార్కులకు గాను 494, అప్పటినుంచి ఉత్తీర్ణత శాతానికి ప్రతి ఏటా పెంచుతూ వస్తున్నాం.. నాటి నుంచీ 2023 వరకు 81 శాతంతో దేశంలో అన్ని స్కూళ్లకంటే మెరుగైన ఫలితాలు సాధిస్తూ వస్తున్నాం..



పేజీ 7 విద్యావికాసం 2023-24 ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
అనుదినం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం | 28 బుధవారం, 2023

"స్టేట్ ఫస్ట్ మార్కులతో ప్రభంజనం"

ఫలితాలలో దూసుకుపోతున్న శ్రీనలంద విద్యార్థులు
- వ్యాపారం కోసం కాదు... సేవాదృక్పదం కోసమే విద్యనందిస్తున్నాం
- నలందా విద్యాసంస్థల చైర్మెన్ ఎంవి.చౌదరి, సీఈఓ ఎంవి.చైతన్య కృష్ణ

నవతెలంగాణ-కొత్తగూడెం

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడంలో శ్రీ నలంద విద్యాసంస్థలు మేటిగానిలుస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విలువలతో కూడిన విద్యను అందించి, ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలోని ఉంచింది. విద్యాసంస్థ స్థాపించిన నాటి నుండి నేటి వరకు వ్యాపారం దృక్పదం ఏ కోణాన లేకుండా...సేవా దృక్పథం కోసమే విద్యనందిస్తున్నారు. ఎన్నో విద్యాసంస్థలు వచ్చినప్పటికీ రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో ప్రథమ స్థానంలో ఉందని చెప్పవచ్చు.

ప్రతి సంవత్సరం ఇంటర్, డిగ్రీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు మార్కులు సాధించి శ్రీ నలంద విద్యాసంస్థల పేరు మారుమోగిస్తున్నారు. ఇంటర్ ఫలితాల్లో శ్రీ నలందా విద్యాసంస్థల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి విజయ ఢంకా మోగించారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాలలో శ్రీ నలందా జూనియర్ కాలేజ్ విద్యార్థులు అనూహ్యమైన విజయాన్ని అందుకున్నారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ స్టేట్ ఫస్ట్ మార్కులతో శ్రీనలం జూనియర్ కాలేజి విద్యార్థులు నిలిచి జిల్లా టాప్‌గా పేరు నమోదు చేశారు. జూనియర్ ఇంటర్ ఎంపిసీ, బైపిసి, ఎంఈసీ, సీఈసీ విభాగాలలో రాష్ట్ర స్థాయి టాప్ మార్కులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. కేవలం ఇంటర్మీ డియట్ మాత్రమే చదివే విద్యార్థులతో పోటీ పడుతూ జెఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడంతో శ్రీనలంద అకడమిక్ ప్రోగ్రామ్స్ విశిష్టతగా పెరుగుతుందని చెప్పాలి.

ఎంసెట్-ఫలితాలలో...శ్రీనలంద స్టేట్ ర్యాంకులు

తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 2023లో జరిగిన ఎంసెట్ ఫలితాలలో కొత్తగూడెం శ్రీనలంద జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యధిక ర్యాంకులను సాధించి విజయకేతనం ఎగురవేశారు. మే నెలలో ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించారు. మెడికల్, అగ్రికల్చర్ విభాగంలో నామాని సిరి (2311జిఓ 01007) స్టేట్ 448 ర్యాంకు సాధించారు. మొగలోజు స్పందన (2311 జిఓ1111) స్టేట్ 1340 ర్యాంకులతో విజయ కేతనం ఎగురవేశారు. ఇంజనీరింగ్ విభాగలో ముగిడి వెంకట లక్ష్మి (2325 జిఓ02126) స్టేట్ 1356వ ర్యాంకు, పొన్నం భావన (2322 హెచ్ఓ 01030) స్టేట్ 4634 ర్యాంకు, వి.యశశ్రీ (2325 హెచ్ఓ 01001) స్టేట్ 5847 ర్యాంకులతో పాటు 10000 ర్యాంకు లోపు మొత్తం 12 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింపజేశారని కళాశాల చైర్మన్ ఎంవి. చౌదరి, కళాశాల సిఈఓ ఎం. చైతన్య కృష్ణ తెలిపారు.





వ్యాపారం కోసం కాదు.. సేవాదృక్పదం కోసమే విద్యనందిస్తున్నాం
నలందా విద్యాసంస్థల చైర్మెన్ ఎంవి.చౌదరి, సీఈఓ ఎంవి.చైతన్య కృష్ణ

ఏజన్సీప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా విద్యార్థుకు విద్యను అందిస్తున్నాం. ఎక్కడో విజయవాడ, హైద్రాబాద్ లక్షలు ఖర్చుచేయలేని తల్లి దండ్రులకు వారి కలలు సాకారం చేసే విధంగా కార్పొరేట్‌స్థాయిలో ఫ్యాకల్టీ ఏర్పాటు చేసి, విద్యార్థులకు అనుగుణంగా నాణ్యమైన విద్యా బోధన చేస్తున్నాం. విద్యాబోధనవ్యాపారం కోసం కాదు. సేవా దృక్పదం కోసమే విద్యను అందిస్తున్నాం. ఏజన్సీప్రాంతాల నుండి వచ్చే పేదవిద్యార్థును తీర్చి దిద్ది ఉన్న స్థాయిలో ఉద్యోగాలలో ఉంచిన ఘనం శ్రీ నలంద విద్యాసంస్థలకు మాత్రమే దక్కుతుంది.

ఏజెన్సీలో 'సిద్ధార్థ, బాలాజీ' విద్యాసంస్థల అపార సేవలు

నవతెలంగాణ-భద్రాచలం

జిల్లాలో, ఏజెన్సీలో సిద్ధార్థ, బాలాజీ విద్యాసంస్థలు విద్యా వ్యవస్థలో తమ అపార సేవలను అందజేస్తున్నాయి. ఈ సంస్థల చైర్మన్ సిద్ధార్థ శ్రీనివాసరావు నిరంతర పర్యవేక్షణలో సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కాలేజ్, బాలాజీ పారామెడికల్ కాలేజ్ (భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం), సిద్ధార్థ హై స్కూల్ (భద్రాచలం) నిర్వహణ సాగుతోంది. ఏజెన్సీలో మెడికల్ విద్యను అందుబాటులోకి తెచ్చి ఎంతోమందికి ప్రొఫెషనల్ కోర్సులు అందించడంతో వారు ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ప్రభుత్వ సహకారంతో ఉచిత విద్యను అందిస్తూ...గత 30 ఏళ్లకు పైగా ఏజెన్సీలో నర్సింగ్, పారామెడికల్ తదితర కోర్సులు అందుబాటులోకి తెచ్చి ఎంతోమంది పేద పిల్లలను తీర్చిదిద్దడం జరిగింది. అత్యున్నత ఫలితాలు సాధిస్తూ అగ్రగామిగా ఈ సంస్థలు ముందుకు దూసుకెళ్తున్నాయి.





విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

రాధిక కాన్సెప్ట్ స్కూల్ లక్ష్యం

నవతెలంగాణ-మణుగూరు

పారిశ్రామికంగా శరవేగంగా దూసుకుపోతున్న పినపాక నియోజకవర్గం కేంద్రమైన మణుగూరులో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మరో నూతన విద్యా కేంద్రం.. రాధిక కాన్సెప్ట్ స్కూల్. 2023-2024 విద్యా సంవత్సరంలో లాంఛనంగా ప్రారంభమైంది. న్యూ కాన్సెప్ట్... ఓల్డ్ వాల్యూస్.. థియరీస్‌తో ముందడుగు వేసింది. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా కంటిన్యూస్ కాంప్రహెన్సివ్ ఎవల్యూషన్ పుస్తక పఠన ద్వారా విద్యా విధానంతో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా విజయాలు సాధిస్తామని యాజమాన్యం తెలిపింది. కిండర్ గార్డెన్ నుండే లెర్నింగ్, రీడింగ్, స్పీకింగ్, రైటింగ్ స్కిల్స్‌పై కేంద్రీకరించి విద్యాబోధన నిర్వహిస్తున్నామన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, భాష, విద్య అభివృద్ధిపై పట్టు సాధించేందుకు నూతన ఒరవడిలో నిరంతరం ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నాం. జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలైన ఐఐటీ, జేఈఈ, ఎన్ఈఈటి సాట్ ఫౌండేషన్ లక్ష్యంతో విద్యార్థులను సన్నద్ధం చేస్తూ శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యతోపాటు డాన్స్, మ్యూజిక్, యోగ, కరాటే, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చెస్‌తో పాటు కో-కరిక్యులం ఆక్టివిటీస్ రెగ్యులర్‌గా అందిస్తున్నామంటున్నారు. క్లాస్ రూమ్‌లో ఒత్తిడి లేకుండా విశాలమైన తరగతి గదులు పరిమితి విద్యార్థులతోనే తరగతి నిర్వహణతో విద్యాబోధన ఉంటుందన్నారు.

ఉన్నత ఆశయంతో ఉత్తమ విద్యకు పునాదులు వేసిన 'మాగంటి'

మంచి చేయాలన్న తపన ఒక్కటే ఉంటే సరిపోదు ఆ లక్ష్యం నెరవేరడానికి ఒక ఖచ్చితమైన ప్రణాళిక ఉండాలి. ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలంటే చిత్తశుద్ధి కలిగుండాలి. అప్పుడే మనం అనుకున్న ఆ మంచి లక్ష్యం పూర్తవుతుంది. అటువంటి మంచి లక్ష్యంతో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలను ప్రారంభించి భవిష్యత్ తరాలకు పూల బాటలు వేసిన మాగంటి సూర్యం గురించి నవతెలంగాణ సాహితీ సంస్థ అందిస్తున్న ప్రత్యేక కథనం.

నవతెలంగాణ భద్రాచలం రూరల్

కూనవరం మండలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో జన్మించి అరకొర సౌకర్యాలు ఉన్న ఆ రోజుల్లోనే డిగ్రీ పట్టాను పొందిన మాగంటి తన దగ్గర ఉన్న చదువు అనే ఆస్తిని నలుగురికి పంచాలని లక్ష్యంతో భద్రాచలం పట్టణంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు స్థాపించి పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యాలు కూడా లేని రోజుల్లోనే అత్యధిక అధునాతన పద్ధతిలో ఉత్తమ విద్యనీ ఏజెన్సీ ప్రజలకు అందించిన మాగంటి సూర్యం. భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో పెరిగే పోటీ తత్వాన్ని సైతం తట్టుకునే విధంగా ఉన్నత ప్రమాణాలతో భవిష్యత్ తరాలకు కార్పొరేట్ విద్యను అందించే విధంగా ప్రణాళికలను రచించారు. ఆ ఫలితమే నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న విద్యాసంస్థలుగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు నిలిచాయి. తన వద్ద విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులు విదే శాల్లో స్థిరపడటమే కాక స్వదేశంలో కూడా ఉన్నత స్థాయి లో వివిధ హెూదాలలో ఉద్యోగాలు చేస్తూ వివిధ స్థాయి లో అన్ని రంగాల్లో రాణిస్తున్న వారిని చూసి ఉప్పొంగి పోయే మాగంటి సూర్యం అదే తనకు లభించిన గురు దక్షిణగా భావించారు. కాబట్టే విద్యను ఏనాడు వ్యాపా రంగా చూడకుండా ఒక సామాజిక బాధ్యతగా చూసి విద్యా ప్రపంచంలో ఒక శిఖరంగా నిలిచారు మాగంటి. విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక బాధ్యత దేశంపై ప్రేమతో పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించి ఉత్తమ పౌరులను తయారుచేసే కర్మాగారంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను నిలబెట్టారు.



సాంస్కృతిక ఆధ్యాత్మిక రంగంలోనూ మాగంటి కృషి

మొదటినుండి కూడా కలలు అన్న కళాకారులన్న అమితంగా ఇష్టపడే మాగంటి సూర్యం తన విద్యాసంస్థల ప్రాంగణంలోనే సాహితీ స్రవంతి వంటి స్వచ్ఛంద సంస్థలు నెలకొల్పి అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారు. అమరులైన కళా ప్రముఖుల వర్ధన్తులు నిర్వహిస్తూ వారి చరిత్రను నేటితరం విద్యార్థులకు తెలియజేయడంతో పాటు పట్టణ జిల్లా రాష్ట్ర స్థాయి కళాకారులను భద్రాచలానికి రప్పించి వారి కలను భద్రాచలం ప్రజలకు చూపించిన ఘనత మాగంటి సూర్యానికి దక్కుతుంది. భద్రాచలం పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగిన అందులో మాగంటి సూర్యం భాగస్వామి తప్పక ఉంటుందని చెప్పాలి. ఆధ్యాత్మికకు ప్రాధాన్యం ఇచ్చే మాగంటి సూర్యం అవకాశం ఉన్నంత మేరకు దేవాలయాల అభివృద్ధికి కృషి చేశారు. ప్రధానంగా భద్రాచలం పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరానికి మాగంటి సూర్యం అధ్యక్షులుగా ఉన్న కాలంలోనే ఆలయం శరవేగంగా అభివృద్ధి చెందిందని చెప్పాలి. ప్రధాన ద్వారంతో పాటు అన్నదాన సత్రం నిర్మాణానికి మాగంటి సూర్యం చేసిన కృషి ఎనలేనిది. సాయిబాబా వారికి స్వర్ణ కిరీటం స్వర్ణమాల భక్తుల భాగస్వామ్యంతో అతి తక్కువ కాలంలోనే చేయించి కిరీట ప్రతిష్టకు అప్పటి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుని సైతం భద్రాచలం బాబా ఆ లయానికి రప్పించి అంగరంగ వైభవంగా ఆ వేడుకలు నిర్వహించిన ఘనత మాగంటి సూర్యునికి దక్కుతుంది. బాబా దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సకల ఏర్పాట్లు చేయటమే కాక ప్రతి వారం బాబా గుడిలో భక్తులకు అన్నదానంతో పాటు నిత్య అన్నదానాన్ని కూడా మాగంటి సూర్యం హయంలోనే ప్రారంభించడం జరిగింది. అంతేకాకుండా బాబా ఆలయానికి అనుబంధంగా శ్రీ వల్లి దేవత సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని కూడా మాగంటి సూర్యం కుటుంబ సభ్యులచే నిర్మించబడింది. సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయించి భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలగకుండా సకల సదుపాయాలను మాగంటి సూర్యం కుటుంబ సభ్యులు కల్పించడం జరిగింది. ఆధ్యాత్మిక సేవా రంగంలో మాగంటి సూర్యం చేస్తున్న సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన పాలకమండలి సభ్యులుగా నియమించింది. పాలకమండలి సభ్యులుగా మాగంటి సూర్యం రామాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. ఇటు ఏజెన్సీలో ఉత్తమ విద్యను అందిస్తూనే సాంస్కృతిక ఆధ్యాత్మిక రంగంలో రానిచ్చి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థుల గుండెల్లో అస్తమించని సూర్యుడిగా ఎలుగొందుతున్న మాగంటి సూర్యానికి నవతెలంగాణ సాహితీ సంస్థ ఘన నివాళులు అర్పిస్తుంది.

స్ట్రెస్‌లెస్ విద్యను అందించడమే మా లక్ష్యం

- మిలీనియం హై స్కూల్ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ మహమ్మద్ జాహిద్ అలీ



నవతెలంగాణ-ఖమ్మం

విద్యలో దేశ రాజధాని ఢిల్లీ తరహాలో అన్ని సబ్జెక్ట్‌లలో ప్రావీణ్యతతో కూడిన అంశాలను విద్యార్థులకు వారి మెదడుపై తీవ్ర ప్రభావం చూపకుండా వినూత్న రీతిలో ఫౌండేషన్ విద్యను అందిస్తున్న ఏకైక విద్యా తమదేనని మిలీనియం హై స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ జాహిద్ అలీ అన్నారు. నేటి తరంలో పిల్లలకు భట్టి పట్టి చదివించే విద్యా విధానానికి స్వస్తి పలికి తాము వినూత్న రీతిలో పిల్లలకు విద్యను అందిస్తున్నామని, దేశంలో అందుతున్న విద్యను టాప్ టెన్ విద్యా సంస్థల్లో మా విద్యా సంస్థ ఒకటి అని తెలుపుటకు సంతోసిస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా గల సిలబస్‌లో పిల్లలకు ఏకాగ్రతతో కూడిన విద్యను, చిన్నారుల వయస్సు, తరగతి ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామని, ఈ డిజిటల్ యుగంలో పిల్లలకు ఉత్తీర్ణత శాతం పెంపు విధంగా కృషి చేయడమే మా పాఠశాల లక్ష్యమని అన్నారు. లిమిటెడ్ సీట్లతో మా సంస్థ నిర్వహణతో టాప్ టెన్‌లో మా విద్య సంస్థ నిలిచింది. మా ఫ్యాకల్టీ కూడా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ విద్య భోధనను అందించడం, స్పోర్ట్స్‌తో పాటు పిల్లలకీ కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఐఐటి, ఫౌండేషన్ కూడా నేర్పుతున్నాం.. ఇలా మా పాఠశాల టాప్10 లో నిలిచింది.

ఐటీఐతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- సారపాక పవన్ ఐటీఐ సెక్రటరీ పూర్ణ చంద్రరావు



నవతెలంగాణ-బూర్గంపాడు

పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు ఐటీఐ ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సారపాక పవన్ ఐటీఐ సెక్రెటరీ యం.పూర్ణ చంద్రరావు అన్నారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ బూర్గంపాడు మండలం సారపాక తాళ్ల గొమ్మూరులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వచ్చి గుర్తించబడిన సంస్థ పవన్ ఐటీఐ అని ఆయన అన్నారు. పదవ తరగతి పాస్ అయిన వెంటనే ఐటీఐ చదవటం ద్వారా త్వరగా ఉద్యోగం పొందవచ్చుని ఆయన తెలిపారు. అదేవి ధంగా పాలిటెక్నిక్ రెండవ సంవత్సరంలోనికి ఎంట్రన్స్ లేకుండా అడ్మిషన్ పొందవచ్చుని ఆయన తెలిపారు. ఇంటర్ చేసిన తర్వాత ఐటిఐ చేయాలని అనుకుంటే ఐటిఐలో స్కాలర్ షిప్ రాదని ఆయన పేర్కొన్నారు. ఐటిఐ విద్య ద్వారా బిపిఎల్ ఐటీసీ సంస్థ, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, టిఎస్ఆర్టీసీ, ఆర్ఆర్బీ, ఎన్ఎండిసి, కేటీపీఎస్, నవభారత్, బెల్, స్టీల్ ప్లాంట్ వంటి అనేక ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు పొందవచ్చుని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడాలంటే, ఐటిఐ విద్య ద్వారానే ఎంతో ఉపయోగదాయకం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇంటర్ రెండు సంవత్సరాలు, డిగ్రీకి మూడు సంవత్సరాలు చదివిన ఉపాధి శాతం మనం చెప్పలేమని, అదే మా ఐటిఐలో అయితే రెండు సంవత్సరాలకాలంలో స్వయం ఉపాధి గల కోర్సులు ఉత్తమ టెక్నీషియన్‌గా బయటకు రావచ్చని ఏది మంచిది మీరే ఆలోచించుకోవాలని, తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఫీజులో రాయితీ ఇస్తామని, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు కూడా ఫీజులలో కొంత రాయితీ ఇస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా మా పవన్ ఐటిఐలో చదివే ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆయన అన్నారు. ఎలక్ట్రీషియన్ రెండు సంవత్సరాలు, ఫిట్టర్ రెండు సంవత్సరాలు, డ్రాఫ్ట్ మాన్ సివిల్ రెండు సంవత్సరాలు, డీజిల్ మెకానిక్ ఒక సంవత్సరం ట్రేడులు ఉన్నాయని ఆయన అన్నారు. అడ్మిషన్లు జరుగుచున్నావని, పదవ తరగతి పాసై విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఖమ్మం జిల్లాలో మేమే ప్రథమం

డాక్టర్స్ అకాడమి విద్యాసంస్థ డైరెక్టర్స్ రాయల సతీష్, భరణి కుమార్



నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం జిల్లాలో డాక్టర్స్ అకాడమి పేరుతో విద్యార్థులకు ఉత్తమ, మెరుగైన విద్యను అందిస్తున్న ఏకైక సంస్థ మాదే అని డాక్టర్స్ అకాడమి విద్యాసంస్థ డైరెక్టర్స్ రాయల సతీష్, భరణి కుమార్ తెలిపారు. నీట్‌లో 600 మార్కులతో ప్రథమ స్థానంలో మేమే.. ఎంసెట్‌లో బైపిసిలో 12వ ర్యాంకు ఘనత కూడా మాదే..అంతే కాకుండా మా వద్ద నిష్ణాతులు కలిగిన అధ్యాపక బృందమే యాజమాన్య భాగస్వాములే...అంటే వన్ ఆఫ్ ది డైరెక్టర్స్యే..2019లో ఎంబీబీఎస్ ప్రభుత్వ సీట్లు 9, 2020లో ఎంబీబీఎస్ ప్రభుత్వ సీట్లు 18.. 2021లో 49 సీట్లు, 2022లో 75 సీట్లు, 2023లో 100కి పైగా ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు సాధించిన ఏకైక డాక్టర్స్ అకాడమి సంస్థ మాదే... జూనియర్ లెక్చరర్ లేకుండా ఉన్న సంస్థ మాదీ..స్టడీ అవర్స్‌లో సీనియర్స్‌తో విద్యాబోధన చేయిస్తాం. ఫిజిక్స్‌లో 2020లో 180కి 175 మార్కులు, 2023లో 180కి 180 మార్కులు సాధించిన సంస్థ మాదే.. ఇంజనీరింగ్ చేసినా కూడా మెడికల్ వైపు తీసుకెళ్ళిన సంస్థ కూడా మాదే..సామాన్యులకు సైతం మెడికల్ సీటు సాధించే సంస్థ కూడా మాదే.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మా సంస్థలోకి జాయిన్ అవుతున్నారు.

అన్ని రంగాల్లో ముందుకు నడిపే ఏకైక సంస్థ స్మార్ట్ కిడ్జ్

పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణచైతన్య



నవతెలంగాణ- ఖమ్మం

చిరుప్రాయం నుంచే చిన్నారులలోని సృజనాత్మకతని వెలికితీసి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపే ఏకైక విద్యాసంస్థ స్మార్ట్ కిడ్జ్ పాఠశాల అని చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. పలు జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు విజేతలుగా నిలుస్తున్నారని అన్నారు. పాఠశాలను స్థాపించిన అనతి కాలంలోనే చిన్నారులు, తల్లిదండ్రుల ఆదరణ చూరగొన్నామన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ఒత్తిడితో కూడిన విద్య కాకుండా విలువలతో కూడిన విద్యనందించడమే తమ ప్రత్యేకత అన్నారు. చిన్నారులను తరగతి గదులలో బందీలుగా కాకుండా పలు రకాల కో-కరిక్యులర్ యాక్టివిటీస్ ద్వారా వాళ్లలో సృజనాత్మకతను వెలికితీయడం జరుగుతుందన్నారు. కేవలం చదువే కాకుండా సంస్కృతీ సాంప్రదాయాల పట్ల అవగాహన కోసం అన్ని పండుగలను పాఠశాల ఆవరణలో జరపడంతో పాటు అన్ని కలర్స్ డేలు నిర్వహిస్తున్నామన్నారు. స్పోర్ట్స్ డేతో పాటు తమ విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్స్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలు, వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యాకుసుమాలుగా మలుస్తున్నామన్నారు. స్మార్ట్ కిడ్జ్ చిన్నారి ప్రదర్శించిన ఐటీహబ్ నమూనాలను రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్వయంగా ప్రశంసిస్తూ ట్వీట్ చేశారని, చిన్నారుల సృజనాత్మకతను అభినందించారన్నారు.

ప్రయివేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి/ పాల్వంచ

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యారంగం మెరుగైందని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ పేర్కొన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తున్నట్లు చెప్పారు. మన ఊరు- మనబడి, మనబస్తీ- మనబడితో పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా ఈ అంశంలో ముందుందని, భద్రాద్రి జిల్లా 8వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. 2022-23 పదో తరగతి ఫలితాల్లో ఖమ్మం జిల్లా మెరుగైన రిజల్ట్స్ సాధించిందన్నారు. భద్రాద్రి జిల్లా కొంత వెనుకంజ ఉందన్నారు. 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

మన ఊరు- మనబడిపై...

ఖమ్మం జిల్లాలో 426 పాఠశాలల్లో మొదటి విడత కింద రూ.178 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. వీటిలో 110 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాం. 426 పాఠశాలలు నూతన రూపును సంతరించుకున్నాయి. జిల్లాలో 115 పాఠశాలల్లో ప్రతి పాఠశాలకు రూ.9 లక్షల ఖర్చుతో 8, 9, 10 తరగతులుకు డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటు చేశాం. భద్రాద్రి కొత్తగూడెంలో 246 ప్రాథమిక, 55 ప్రాథమికోన్నత, 67 ఉన్నత, మొత్తం 368 పాఠశాలలు మొదటి దశలో ఈ పథకానికి ఎంపికయ్యాయి. వీటిలో 35 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి.

పదో తరగతి ఫలితాలపై...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతేడాది 13,173 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 11,438 మంది ఉత్తీర్ణులయ్యారు. 86.83% ఫలితాలు సాధించాం. 2022-23 సంవత్సరంలో 12,539 మందికి 9,801 మంది ఉత్తీర్ణులయ్యారు. 78.16% ఫలితాలు సాధించాం. ఖమ్మం జిల్లాలో 16,876 మంది పరీక్షలు రాయగా 14,828 మంది ఉత్తీర్ణులయ్యారు. 88% ఫలితాలు సాధించాం. ఇరు జిల్లాల్లోనూ పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక క్లాస్‌లు నిర్వహిస్తున్నాం. పిల్లలకు సాయంత్రం అల్పాహారం కూడా ఇస్తున్నాం.

ఏకరూప దుస్తులపై...

ఖమ్మం జిల్లాలోని అన్ని విభాగాలకు చెందిన ప్రభుత్వం పాఠశాలలు 1265 ఉన్నాయి. వీటిలో 1 నుంచి +2 వరకు చదివే విద్యార్థులు 84,456 మంది ఉన్నారు. వీరికి ఏకరూప దుస్తుల కోసం 4,23,990 మీటర్ల క్లాత్ అవసరం ఉండగా కుట్టించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నాం. అలాగే విద్యార్థులందరికీ సరిపడా ఉచిత పాఠ్యపుస్తకాలు కూడా సరఫరా చేస్తున్నాం. సుమారు ఆరు లక్షల పాఠ్యపుస్తకాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పంపిణీ చేశారు. అలాగే జిల్లాలో రూ.4 కోట్ల విలువైన ఏకరూప దుస్తులు ఇస్తున్నారు.

తొలిమెట్టుపై...

కోవిడ్ మహమ్మారి కారణంగా దాదాపు రెండు విద్యాసంవత్సరాలను విద్యార్థులు లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో వారిలో ప్రాథమిక అవగాహనను పెంపొందించడం కోసం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఆగష్టు 15, 2022 నుంచి ఈ కార్యక్రమాన్ని 1 నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థుల కోసం తీసుకు వచ్చింది. ఖమ్మం జిల్లాలో 983 స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ చదవటం, రాయటం, గణితంలో స్వల్పకాలిక లక్ష్యములు ఇచ్చి తర్ఫీదు ఇచ్చాం.

మధ్యాహ్న భోజన పథకంపై...

మధ్యాహ్న భోజన పథకం కోసం ఖమ్మం జిల్లాకు రూ.10 కోట్లకు పైగా విడుదలయ్యాయి. వీటిని ఆయా మండల విద్యాశాఖాధికారులకు పంపాం. ఒక్కో ఎంఐఎస్‌కు రూ.1,22,700 చొప్పున విడుదల చేశాం. ఇటీవల కొన్ని పాఠశాలల్లో రాగి జావ కూడా ఇస్తున్నాం. భద్రాద్రి జిల్లాలో 68వేలకు పైగా పిల్లలు ఉండగా వీరికి ప్రతియేటా రూ.12 కోట్లు మధ్యాహ్న భోజనం కోసం ఖర్చు పెడుతున్నాం.

ఉపాధ్యాయుల సర్దుబాటు...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టులు కొన్ని ఖాళీ ఉన్నాయి. వీటి భర్తీకి ప్రభుత్వానికి నివేదిక పంపించాం. అంతవరకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేస్తున్నాం. ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఈ సర్దుబాటు చర్యలు చేపట్టాం. భద్రాద్రి జిల్లాలో ఎంఈవో పోస్టులు చాలా వరకు ఖాళీ ఉన్నమాట వాస్తవమే. వీటిపై ప్రభుత్వం చర్యలు తీసుకుని భర్తీ చేస్తుంది. గతం కన్నా పాఠశాలల్లో వసతులు, విద్యాప్రమాణాలు మెరుగయ్యాయి. ప్రైవేట్‌కు దీటుగా బోధన సాగిస్తున్నాం.

ఇంటర్మీడియెట్ విద్యలో ముందంజ

- గతంకన్నా ఈ ఏడాది 4శాతం మెరుగైన ఫలితాలు

- ఖమ్మం జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా అధికారి రవిబాబు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఇంటర్మీడియెట్ విద్యలో ఖమ్మం జిల్లా ముందంజలో ఉందని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా అధికారి రవిబాబు పేర్కొన్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియెట్ ఫలితాల్లో ఓవరాల్‌గా 4% మెరుగయ్యామని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల వరకే తీసుకుంటే 2% మెరుగైనట్లు చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 'నవతెలంగాణ'కు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. జిల్లాలో 58 ప్రైవేట్ కళాశాలలు, 51 గవర్నమెంట్ కాలేజీలున్నాయన్నారు. వీటిలో 19 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ, మోడల్ విద్యాలయాలున్నాయన్నారు. వీటిలో జూన్ 1వ తేదీ నుంచి అకడమిక్ విద్యాబోధన మొదలైందన్నారు. ఇటీవల ప్రభుత్వం జిల్లాలోని 132 మంది కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించినట్లు చెప్పారు. 200 మందికి పైగా రెగ్యులర్ లెక్చరర్లతో బోధిస్తున్నామన్నారు. ప్రతి కళాశాలలోనూ రెగ్యులర్ లెక్చరర్లు బోధిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఫ్రీటెస్టు బుక్స్, ఫ్రీ ఎడ్యుకేషన్ అందిస్తున్నామన్నారు. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. లేని వసతుల గురించి పై అధికారులకు తెలియజేశామన్నారు. ఈ ఏడాది రిజల్ట్స్ నాలుగు శాతం వృద్ధయ్యాయన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో 2% వృద్ధియిందని తెలిపారు. ఖమ్మంలోని అల్లూరి సీతారామరాజు కళాశాల విద్యార్థి 990 మార్కులు సాధించారని చెప్పారు. సత్తుపల్లి గర్ల్స్ కళాశాల విద్యార్థిని స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించిందన్నారు. బోనకల్, ముదిగొండ తదితర కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో సంబంధిత విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేసినట్లు చెప్పారు. ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించడం ద్వారా ఎంసెట్‌లోనూ ర్యాంకులు సాధించారన్నారు. కేజీబీవీ వారి అనుబంధంతో బోర్డు ఆఫ్ ఇంటర్మీడియెట్ వారు ఎంసెట్ ఆన్‌లైన్ క్లాస్‌లు నిర్వహించడంతో మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు.

అనుదినం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature
ప్రత్యేక అనుబంధం | 28 బుధవారం, 2023

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న శ్రీ కోమల హై స్కూల్

• డైరెక్టర్ పలివెల రవికుమార్

నవతెలంగాణ-భద్రాచలం

విద్య అంటే ఇష్టం పెంచేలాగా ఆటపాటలతో విద్యను బోధిస్తూ నిరంతరం నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకి బంగారు బాటలు వేస్తున్న విద్యాసంస్థ శ్రీ కోమల హై స్కూల్ అని డైరెక్టర్ పలివెల రవికుమార్ అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా పలివెల రవికుమార్ నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ అత్యంత కీలకమైందని ఆ దశలో సరైన విద్యని అందించగలిగితే వారు సమాజంలో గర్వించదగ్గ పౌరులుగా తీర్చిదిద్దపడతారన్న విషయాన్ని నమ్మి విద్యార్థులకు సాధారణమైన ఫీజులతో ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా కోమల హైస్కూల్‌ని నెలకొల్పడం జరిగిందని స్పష్టం చేశారు. విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినయం వినమ్రత వంటి మంచి లక్షణాలను పెంపొందిస్తూనే సమాజంలో సామాజిక బాధ్యతతో ఎదిగే విధంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా శ్రీ కోమల హైస్కూల్ యాజమాన్యం పనిచేస్తుందని అన్నారు. అనుభవంతో విద్యని వ్యాపార దృష్టితో చూడకుండా అందరికీ నాణ్యమైన విద్య అందించాలని లక్ష్యంతో సాధారణమైన ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా అన్నారు. తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు క్రీడా పోటీలతో పాటు సైన్స్ ఎక్స్పో వంటి ప్రత్యేక



కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న సుజరే ఆత్మకథను వెలికితీయటంలో విజయం సాధిస్తున్నామని అన్నారు. విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడిని చేయకుండా చదువు అంటే కష్టం కాదు అని ఇష్టంగా చదివే విధంగా విద్యార్థులు తీర్చిదిద్దటంలో తమ విద్యాసంస్థల ఉపాధ్యాయులు కృషి మరువలేనిదని రవికుమార్ స్పష్టం చేశారు. పోటీ ప్రపంచంలో నిలబడే విధంగా విద్యార్థులకు సైన్స్ కంప్యూటర్ రంగంలో ప్రత్యేక శిక్షణ ఇస్తూ శ్రీ కోమల హై స్కూల్ ఉత్తమ ఫలితాలను సాధిస్తుందని ఆయన ఈ సందర్భంగా నవతెలంగాణతో తెలియజేశారు. భవిష్యత్తులో కూడా విలువలకు కట్టుబడి ఉత్తమైన విద్యని భద్రాచలం పట్టణ విద్యార్థులకు అందించే విధంగా శ్రీ కోమల హైస్కూల్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

సాధారణ ఫీజులతో అద్భుత ఫలితాలను సాధిస్తున్న "దివ్య హైస్కూల్"

నవతెలంగాణ-భద్రాచలం రూరల్





సామాన్యులకు సైతం ఉత్తమ విద్యనే అందించే లక్ష్యంతో నెలకోల్పోబడిన దివ్య హైస్కూల్ 2023 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 100శాతం ఫలితాన్ని సాధించి భద్రాచల నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో నిలిచింది. పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ఎస్వి కిషోర్, కెవి రమణలు, స్థాపించిన దివ్య హైస్కూల్లో ప్రతి సంవత్సరం పది ఫలితాలలో తిరుగులేని విజయాన్ని సాధిస్తూ విద్యార్థులకు బంగారు బాటని చూపిస్తున్నారు.

విద్యా ప్రపంచంలో పెరుగుతున్న పోటీని తట్టుకునే విధంగా దివ్య హైస్కూల్లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌తో పాటు జనరల్ నాలెడ్జి, ఐఐటీలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. విశాలమైన తరగతి గదులు క్రీడా మైదానం కలిగిన దివ్య హైస్కూల్లో అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల బృందంతో పాటు యాజమాన్యం కూడా ప్రత్యక్ష విద్యను బోధిస్తూ విద్యార్థులలో ఉన్న మానసిక ఆందోళనలను దూరం చేస్తూ మంచి ఫలితాలను సాధిస్తున్నారు. దివ్య హైస్కూల్ నెలకొల్పిన సంవత్సరం నుండి విద్యలో దినదిన అభివృద్ధి చెందుతూ సొంత భవనంలో విద్యను బోధిస్తూ సాధారణ ఫీజులతో కార్పొరేట్ విద్యను భద్రాచలం పట్టణ విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాలలో జి.రత్న పూజిత 9.7, కె.లక్ష్మీదర్ 9.5, హనీఫా 9.5 జీపీఏ సాధించి భద్రాచలం నియోజవర్గంలోనే అగ్రస్థానంలో నిలిచారు. నర్సరీ నుండి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం కలిగి ఉన్న దివ్య హైస్కూల్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థుల్లో పరీక్ష భయం పోగొట్టితందుకు నిరంతరం పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో మానసిక స్థైరాన్ని నింపుతున్నారు. విద్యతోపాటు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో జిల్లా స్థాయి పోటీలో దివ్య స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటుతున్నారు.

ఉత్తమ విద్యకు కేరాఫ్ 'రూపా' స్కూల్

నవతెలంగాణ-భద్రాచలం

ఉత్తమ విద్యకు కేరాఫ్‌గా భద్రాచలం పట్టణంలోని ఐటీడీఏ రోడ్డులో ఉన్న రూపా ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రగతి విద్యాలయం నిలుస్తోంది. నర్సరీ నుంచి టెన్త్ క్లాస్ వరకు అపార అనుభవజ్ఞులైన టీచర్స్ చే నాణ్యమైన విద్య ఇక్కడ లభిస్తోంది. విశాలమైన వాతావరణంలో, చక్కని భవన సముదాయంలో విద్యార్థులకు బోధన అందుతోంది. ఈ ఏడాది చిన్న పిల్లల కోసం ప్రత్యేక శైలిలో (చిన్నపిల్లల స్వర్గం) రూపా స్కూల్ సరిదిద్దుకుంటుంది. వారికి అధునాతన సౌకర్యాలను కల్పిస్తోంది. మారిన కాలానుగుణంగా ఉరుకుల పరుగుల జీవితంలో తల్లిదండ్రులు సాగుతున్న విషయం తెలిసిందే. ఇటువంటి వారి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా వారి పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పించే సదాశయంతో, ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ, చిన్నతనం నుంచే చక్కని ఫౌండేషన్ పడేలా ప్రత్యేక తెర్పేది ఇచ్చే నూతన విద్యా విధానానికి ఈ ఏడాది నుంచి శ్రీకారం చుట్టడం జరిగింది. అంతేకాకుండా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలు కైవసం చేసుకోవటం ఈ పాఠశాలకు ఆనవాయితీగా వస్తోంది. ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహణ, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండటంతో ఇక్కడ విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారు. విద్యార్థుల విద్యా ప్రగతి ధ్యేయంగా రూప స్కూల్ యాజమాన్యం





నిరంతరం శ్రమిస్తోంది. చదువుతోపాటు పిల్లల మానసిక వికాసం కోసం సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, యోగ తదితర ఎన్నో ఉపకరించే ప్రోగ్రామ్స్ ఇక్కడ నిర్వహణ జరుగుతుంది. భద్రాచలం పట్టణంలో దాదాపు 30 ఏళ్లకు పైగా ఎంతోమంది బాల బాలికలకు ఇక్కడ కార్పొరేట్ స్థాయి విద్య అందించడం జరుగుతోంది. అందుకే తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించాలంటే తల్లిదండ్రులు ఎంతగానో ఉత్సాహం ప్రదర్శిస్తుంటారు. ఏడాది ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని రూపా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ, ప్రిన్సిపాల్ పి.శ్రీ మహాలక్ష్మి, ఎకడమిక్ అడ్మినిస్ట్రేటర్ సిహెచ్ బాబురావు 'నవతెలంగాణ'కు తెలిపారు.



ఆశ్రమం ఉన్నత పాఠశాలలో పదిలో ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి

రేగళ్ల తండాలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. 27 మంది విద్యార్థులకు గాను 20 మంది ఉత్తీర్ణులు అయ్యారు. నునావత్ శివ శంకర్, వరప్రసాద్ నాయక్ 8.8 జీపి సాధించారు. ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.

అనునిత్యం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం | 28 బుధవారం, 2023

ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మార్కులతో
కృష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం

• విద్యాసంస్థల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు



నవతెలంగాణ-కొత్తగూడెం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత 25 సంవత్సరాలుగా కృష్ణవేణి విద్యా సంస్థలు ఎంతో మంది విద్యార్థు లను తీర్చిదిద్దింది. కృష్ణవేణి విద్యార్థులు దేశ, విదేశాల్లో వారిప్రతిభను చాటుకుంటున్నారు. అనేక రంగాల్లో రానిస్తు న్నారు...గుణాత్మకమైన విద్యతో పాటు విలువలతో కూడిన వ్యక్తిత వికాసం, సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా విద్యార్థును తయారు చేస్తున్నారు. అనేక సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణవేణి విద్యాసంస్థల విద్యార్థులే నెంబర్ వన్ స్థానంలో ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారు.

తెలంగాణ ఇంటర్ మీడియట్ బోర్డు మే నెలలో ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కృష్ణ వేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారని, రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి అనూహ్యమైన విజయం సొంత చేసుకున్నారని కృష్ణవేణి కాలేజి డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు తెలిపారు. ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో జూనియర్, సీనియర్ ఇంటర్‌లో విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించుటకు సమిష్టిగా కృషిచేసిన అధ్యాపక బృందానికి యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటర్ ఫలితాలు...

జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో ముగ్గురు విద్యార్థులు 466/470 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటారు. కృష్ణవేణి విద్యార్థులు హర్షవర్ధన్ 466, త్రిషిక 466, చందనప్రియ 466, సంజయ్ తరున్ 465, ఈశ్వర్ 465, వింద 464, యం.డి. మహెక్ తబస్సుమ్ 464, వైష్ణవి 464, దేవిప్రియ 464, అనురాధా యాదవ్ 464 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఐదుగురు విద్యార్థులు 434/440 మార్కులు సాధించారు. ఉమశ్రీ 434, ఫర్హార్ అజీన్ 434, పూజిత 434, సాయికిరణ్ 434, సాధ్విక్ 434 మార్కులు సాధించారు. ఎంఇసీ గ్రూపులో నిషికా అగర్వాల్ 470/500 మార్కులు, మిథాలిశర్మ 465 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో 987/1000, మేఘశ్రీ 986, షబానా 984, యశశ్వీ 983, శ్రీనిధి 983, మనోహర్ రెడ్డి 983, అఖిల్ 983, ధరణి 982, యశ్విత 980 మార్కులు సాధించారు. బైపీసీ గ్రూపులో లీనా భార్గవి 987/1000, షాహినా 980 మార్కులు సాధించారు. ఎంఇసీ గ్రూపులో భావన 981/1000 మార్కులు సాధించి కాలేజి కీర్తి ప్రతిష్ఠను ఇనుమడింప చేశారన్నారు.

నీట్ ఫలితాలలో...

నీట్ ఫలితాలలో కొత్తగూడెం కృష్ణవేణి కళాశాలకు చెందిన కె.శ్రేష్ఠ మెడిసిన్ ఆల్ ఇండియా 2456 ర్యాంక్ సాధించి మెడిసిన్‌లో అడ్మిషన్ పొందారు. జూన్ 14న ప్రకటించిన నీట్ ఫలితాల్లో విద్యార్థిని అర్హత సాధించింది. ఇదే కళాశాలకు చెందిన విద్యార్థులు హెప్సిబా, షేక్ షాహీనా, సందీప్‌లు వివిధ కేటగిరీలలో అడ్మిషన్ పొందేందుకు అర్హత సాధించారు. విద్యార్థులు మెడిసిన్ చదువుటకు అర్హత పొందేటట్లు విద్యను భోదించిన అధ్యాపకులను, అర్హత సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, గొల్లపూడి జగదీశ్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు అభినందించారు.



అందరికీ విద్య అందించాలనేది ఉన్నత లక్ష్యం

• బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్



నవతెలంగాణ-బూర్గంపాడు

అందరికీ విద్య అందించాలనే ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్టు సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బిఎన్ఆర్ అన్నారు. నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ బ్రిలియంట్ విద్యాసంస్థ ఎల్‌కేజి నుండి నేడు జూనియర్ కాలేజ్ స్థాయికి ఎదిగి దినదినా అభివృద్ధి చెందుతూ 17 వసంతాలు పూర్తి చేసుకుందని ఆయన అన్నారు. బ్రిలియంట్ విద్యా సంస్థ సమాజం విద్యతోనే చైతన్యం సాధ్యమవుతుందని థమ విశ్వాసమని ఆయన అన్నారు. దానికోసమే విద్యార్థులను ఉన్నతమైన ఆశయాలతో వారి లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యార్థులకు అన్ని విధాల చదువు పై అవగాహన కలిగించడం బ్రిలియంట్ విధానాలలో ఒకటని ఆయన పేర్కొన్నారు. సారపాకలో బ్రిలియంట్ విద్యాసంస్థ రాకముందు విద్యా విధానానికి బ్రిలియంట్ విద్యాసంస్థ స్థాపించిన తరువాత విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పులకు కేరాఫ్ అడ్రస్‌గా బ్రిలియంట్ నిలిచిందని ఆయన అన్నారు. విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్మెంట్ చేయడం మా ప్రత్యేకత అని ఆయన అన్నారు. మేము అనుసరించే విద్యా ప్రణాళికల వలన అతి తక్కువ కాలంలో అత్యంత ఎక్కువ మంది విద్యార్థుల తల్లిదండ్రుల గుండె చప్పు డై బ్రిలియంట్ వెలుగుందుతుందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేటీ కరణ వ్యాపార తత్వం నిండి ఉన్న సమాజం నుండి మానవీయ దృక్కోణం దిశగా ఆలోచన చేస్తూ ప్రతి సంవత్సరం నవోదయ, సైనిక్, ఏకలవ్య వంటి జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులను తయారు చేస్తూ ఎందరో పేద విద్యార్థులకు జాతీయ స్థాయి విద్యనందించుటకై నిరుపేద గ్రామీణ విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నామని ఆయన అన్నారు. తిరుగులేని విజయాలను బ్రిలియంట్ విద్యా సంస్థ సొంతం చేసుకొందని పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధిస్తూ నూరు శాతం ఫలితాలను సాధించి అందరి మన్ననలను బ్రిలియంట్ పొందుతుందని ఆయన అన్నారు. నేటి కాలంలో విద్య అందరికీ అందని ద్రాక్షగా మారుతున్న తరుణంలో ఎందరో బడుగు, బల హీన వర్గాల విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఏకచ త్రాభినయంతో విద్యార్థులకు మార్గదర్శిగా నిలిచి వారి ఉన్నతికై అహర్నిశలు కష్టప డుతున్న విద్యాప్రదాత ఇటు ఇంటర్లో కూడా రాష్ట్రస్థాయి మార్కులు సాధించి సారపాక కీర్తి కిరీటాన్ని రాష్ట్రస్థాయిలో నిలిపిన ఘనత ఒక బ్రిలియంట్ కే సాధ్యమైందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యా ప్రణాళికలతో విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి ఉన్నతికి మార్గ దర్శకంగా బ్రిలియంట్ నిలిచిందని ఆయన అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతూ మూసా చదువులకు స్వస్తి చెప్పి విద్యార్థులను ఆల్రౌండర్స్‌గా తీర్చిదిద్దుతూ సాంప్రదాయ విలువలను పెంపొందిస్తూనే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ అన్ని రంగాలలో వారిని ముందుండేలా తయారు చేస్తుందని ఆయన అన్నారు. నిరంతరం విద్యార్థులతో మమేకమై విద్యార్థులు ఉన్నతే ధ్యేయంగా ప్రతిక్షణం విద్యార్థుల ప్రగతికై పాటుపడుతున్న అక్షర శ్రమజీవి బిఎన్ఆర్ అనే మూడు అక్షరాలను తన మూడవ కన్నుగా మరల్చి చదువులో వెనుకబడిన విద్యార్థుల కొరకై నిత్యం శ్రమిస్తున్న నిత్య విద్యా శ్రామికుడై ఎందరో విద్యార్థులను జేఎన్టీయూ, లయోలా కాలేజ్, కోటి ఉమెన్స్ లాంటి అత్యున్నత విశ్వ విద్యాలయాలకు ఎంట్రన్స్ ఎగ్జామ్స్ రాయించి సీటు సాధించడమే "బ్రిలియంట్" లక్ష్యమని ఆయన అన్నారు. ఒకటి కాదు రెండు కాదు నవోదయ, ఏకలవ్య, సైనిక్, టెన్త్ క్లాస్, ఇంటర్, ఎంసెట్ పరీక్ష ఏదైనా ఫలితాలలో తిరుగులేని విజయాలను సొంతం చేసుకుంటూ విద్యా వ్యవ స్థకే ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిందని ఆయన అన్నారు. బ్రిలియంట్ విద్యార్థులు ఇతర దేశాలలో ఉన్నత చదువుల కై ఎంఎస్, డాక్టర్స్‌గా చదువుతూ, ఎందరో ఇంజనీర్లుగా స్థిర పడ్డారని చెప్పుట కై ఎంతో సంతోషిస్తున్నామని ఆయన అన్నారు.

విద్యా వ్యవస్థ ఇంకా మెరుగు పడాలి

• యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.కృష్ణ



నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థ ఇంకా మెరుగుపడాల్సి ఉంది. విద్యా వ్యవస్థలో పాఠశాలల మౌలిక వసతులు వలన మన ఊరి- మనబడి, మన బస్తి-మన పాఠశాల ప్రోగ్రాం వలన కొన్ని పాఠశాలను అభివృద్ధి చేసినప్పటికీ, మిగతా పాఠశాలలకు కూడా ఈ ప్రోగ్రాం వర్తింపచేయాల్సి ఉంది. విద్యా వ్యవస్థలో అనేక ఏండ్లుగా వేదిస్తున్న డిప్యూటీ డీఈవో, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాల్సిఉంది. అప్పుడే పాఠశాల పర్యవేక్షణ విధానం మెరుగుపడుతుంది. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ టీచర్స్ కొరత తీవ్రంగా ఉండటం వలన పిల్లలు గుణాత్మక విద్యను నష్టపోతున్నారు.

కనుక వెంటనే టీచర్స్‌కు ప్రమోషన్స్ ఇవ్వాలి. ఆరు సంవత్సరాలుగా బదిలీ లేక ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. అవకాశం ఉన్న మేరకు బదిలీలు జరపాలి. ఖాళీ అయిన పోస్టులను టిఆర్టీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను నింపాలి.

పూర్తి స్థాయిలో జరిపి విద్యార్థులకు నాణ్యమై విద్యను అందించే విధంగా వ్యవస్థను మెరుగుపరచాలి. ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో 7111 మంది బడిబైట పిల్లలు అత్యధికంగా ప్రభుత్వ పాఠశాలలో చేరారు. ఇంగ్లీష్ మీడియం అందుబాటులో ఉన్న సందర్భంగా ఉపాధ్యాయులకు ఇన్ సర్వీస్ ట్రైనింగ్ ఇవ్వడం వలన ఇంకా మెరుగుపడవచ్చు. ఉపాధ్యాయులు నియామకం జరిగేలోపు విద్యావాలంటీర్ లను నియమించాలి. ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలను రెసిడెన్షియల్ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలి.

అనునిత్యం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature
ప్రత్యేక అనుబంధం | 28 బుధవారం, 2023

జిల్లాలోనే అగ్రస్థానం
"లిటిల్ ఫ్లవర్స్" కే సాధ్యం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

2023 ఇంటర్ ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాలలో అద్భుత విజయాలను సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొదటి స్థానం నిలవటమే కాక రాష్ట్రంలోనే అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్న ఏకైక విద్యాసంస్థగా భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థ నిలిచింది. ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో ఎంపీసీ విభాగంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల విద్యార్థిని జి.గీతిక రెడ్డి ఎంపీసీ విభాగంలో 990/1000 మార్కులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొదటి స్థానంతో పాటు రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. అంతేకాకుండా ఇదే కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థిని శర్వాణి, పావని 988/1000 మార్కులు సాధించి జిల్లాలో మూడో ర్యాంకుతో సంచలనం సృష్టించింది. వీరితోపాటు మొదటి సంవత్సరం విద్యార్థులు కూడా ఎంపీసీ విభాగంలో 464 ఇద్దరు విద్యార్థులు సాధించడమే కాక బైపీసీ విభాగంలో 433, 432, అత్యధిక మార్పులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే లిటిల్ ఫ్లవర్స్‌కి తిరుగు లేదని సాటి చెప్పారు. ఇంటర్ ద్వితీయ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 989, ఒకరు 987, ఇద్దరూ తోపాటు నలుగురు విద్యార్థులు 986 మార్కులు సాధించి ఇంటర్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలకు మరి ఎవరు పోటీ కారని నిరూపించారు. ఇంటర్ ఫలితాలతో పాటు ఈ సంవత్సరం ఎంసెట్ ఫలితాలలో కూడా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులదే పై చేయి అని చెప్పాలి.



లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు నీటు, ఎంసెట్, ఇంజనీరింగ్, విభాగంలో ఉత్తమ ర్యాంకులు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచారు.

పది ఫలితాలలోనూ లిటిల్ ఫ్లవర్స్ దే అగ్రస్థానం

లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో ఇంటర్ విద్యార్థులతో పాటు పదో తరగతి ఫలితాల్లో కూడా భద్రాచలం నియోజకవర్గంలో ఉత్తమ ఫలితాలను సాధించిన ఘనత లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థకే చెందుతుంది. బాల్యం నుండే విద్యార్థులకు విద్యుత్‌తో పాటు సామాజిక బాధ్యత క్రమశిక్షణతో కూడిన విద్య నందిస్తూ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న ఏజెన్సీ వరప్రదాయని లిటిల్ ఫ్లవర్స్ అని చెప్పాలి. ఏజెన్సీ ప్రాంతంలో స్థాపించబడిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు ఇటు పాఠశాల విద్యలోనూ కళాశాల విద్యలోనూ అపూర్వ విజయాలు అద్భుత సంచలనాలు సాధిస్తూ ఏజెన్సీ విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలకు నవతెలంగాణ సాహితీ సంస్థ నుండి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

విద్యాభాండాగారం సెంచరీ పాఠశాల

సెంచరీ స్కూల్ డైరెక్టర్ ప్రభాకర్

నవతెలంగాణ-ఖమ్మం



జిల్లాలోని ఎంతోమంది ఐఏఎస్, ఐపిఎస్, ప్రముఖ వైద్యులు, వివిధ ప్రముఖ కంపెనీలో పని చేస్తున్న సిఈవోలను అందించిన సంస్థ సెంచరీ స్కూల్ అని సెంచరీ స్కూల్ దొండపాటి ప్రభాకర్ అన్నారు. విద్యార్థుల విజయం వెనుక వారి నిరంతర శ్రమ విజ్ఞత కలిగిన యాజమాన్యం, ఉపాధ్యాయుల బోధన ఖచ్చితమైన మూల్యాంకన విధానం అత్యంత ఆవవశ్యకతమైనదని అన్నారు. గత 30 సంవత్సరాలుగా విద్యాసంస్థ అనేక రాష్ట స్థాయిలో ర్యాంకులను సాధించడమే కాకుండా ఐఏఎస్, ఐపీఎస్సీలో విజయాలు సాధిస్తున్నారన్నారు. జిల్లా అవతరించిన తర్వాత మొదటిగా పదో తరగతిలో స్టేట్ బ్యాంకు సాధించిందని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫౌండేషన్ ద్వారా అవార్డుగా 50 వేల నగదు పురస్కారాన్ని పాఠశాల అందుకుందన్నారు.

అనుదినం...జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
www.praja.khammam@gmail.com
ఖమ్మం
బుధవారం 28 జూన్ 2023
1



ప్రభుత్వ పాఠశాలకు ఇంటర్నెట్ వితరణ

నవతెలంగాణ-చింతకాని

చదువు నేర్చుకున్న ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ స్కూళ్లకు ఏ మాత్రం తగ్గకుండా ప్రతి ఏడాది మెరిట్ స్టూడెంట్‌లను ప్రోత్సహిస్తున్న రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్లు శెట్టి శ్రీనివాస్, నల్లగట్ల వెంకటేశ్వర్లు ఈ ఏడాది తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయించారు. ఏడాదికి సరిపోయే ఇంటర్నెట్ బిల్ రూప్ 12 వేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు శ్రీనివాస్ వెంకటేశ్వర్లను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.కృష్ణ, ఉపాధ్యాయులు సింహాద్రి రమేష్, ఉపేందర్‌రెడ్డి, గండ్లూరి కృష్ణారావు అలవాల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



రాహుల్ సభను జయప్రదం చేయాలి

సహకార సంఘం డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు

నవతెలంగాణ-చింతకాని

జులై 2న ఖమ్మంలో నిర్వహించనున్న రాహుల్ గాంధీ సభను జయప్రదం చేయాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు చింతకాని సహకార సంఘం డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం చింతకాని మండల కేంద్రంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజానేత పొంగులేటి జులై రెండవ తేదీన ఖమ్మంలో జరిగే సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని, ఈ సభకు మండలం నుండి పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో చింతకాని సహకార సంఘం చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి, నాయకులు ఎల్లంపల్లి సతీష్, బాబుల్ రెడ్డి, నాగేశ్వరరావు, గోగుల శ్రీను, సారిక సైదులు, మందడపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) సానుభూతిపరుడు మృతి

నివాళ్లర్పించిన పోతినేని, నున్నా

నవతెలంగాణ -కూసుమంచి

సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు మూడు గన్యా నాయక్ తండ్రి మూడు బద్దు నాయక్ (60) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు మృతదేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళ్లర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం, ఎర్ర శ్రీనివాసరావు, బషీరుద్దీన్, టి.లింగయ్య పార్టీ మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, మండల కమిటీ సభ్యులు మల్లెల సమ్మతరావు, తోటకూరి రాజు, గంగాధర్, కర్ల బాబు, గిరిజన సంఘం నాయకులు భూక్యా కృష్ణ నాయక్, హలవత్ బాసునాయక్, బానోతు జ్యోతి, గుగులోతు వీరునాయక్, హలవత్ చాంప్లా నాయక్, హరిలాల్, సైదులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



చేనేత హస్తకళల ప్రదర్శన

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నగరంలోని బైపాస్‌రోడ్డులో దోరేపల్లి ఫంక్షన్ హాల్లో స్వదేశీ హ్యాండీ క్రాఫ్ట్ సొసైటీ వారి చేనేత, హస్తకళల ప్రదర్శన, విక్రయాల స్టాల్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత హస్త కళల వారికి ఎంతో చేయూతనిచ్చి ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు . మంగళవారం నుంచి జులై 16 వరకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు కొనసాగుతుందని అన్నారు. నిర్వాహకులు చిరంజీవి, రాంబాబు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో పోచంపల్లి, నారాయణపేట, గద్వాల్, వెంకటగిరి చీరెలు, మంగళగిరి, గుంటూరు చీరెలు, సిల్క్ , కాటన్ చీరెలు, చందేరి పాటూరు చీరెలు, కాటన్ ప్రింటెడ్ చీరెలు, చేనేత దుప్పట్లు, హస్తకళ వస్తువులు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు లభిస్తాయని తెలిపారు. నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు .



రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ - గాంధీచౌక్

కాల్వొడ్డు మున్నేరు బ్రిడ్జి ప్రాంతంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో ప్రతి ఏడాది లాగానే ఈ సంవత్సరం కూడా ఆషాడం మాసం రెండవ మంగళవారాన్ని పురస్కరించుకుని రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ పూజారి ఉప్పిసాయి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య హాజరై మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారుగా వెయ్యి మంది భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాటేటి కిరణ్‌కుమార్, రవి, యాదగిరి, సైదులు చౌదరి, శివ, సాయి, ఉపేందర్ పాల్గొన్నారు .

పాసు పుస్తకాలను రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-ముదిగొండ

మండల కేంద్రమైన ముదిగొండ గ్రామానికి చెందిన దళితులు గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 236లో ఉన్న 25 ఎకరాల భూమిని అనేక సంవత్సరాలుగా దళితులు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని, ఆ భూములను తెలియకుండా కొందరు అక్రమంగా పాస్ పుస్తకాలు చేయించుకున్నారని వాటిని రద్దుచేసి దళితులకు న్యాయం చేయాలని సోమవారం తాసిల్దార్ జి.శిరీషకు దళితులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఊటుకూరి నాగేశ్వరరావు, గుర్రం సంగయ్య, కొరివి తదితరులు ఉన్నారు.

రూ.3 కోట్లతో నిర్మించే రహదారి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- ఖమ్మంరూరల్



మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలోని మారాల గండి నుంచి ముదిగొండ వెళ్లే లింక్ రహదారి పనులకు మంగళవారం తెల్దారుపల్లి సర్పంచ్ సిద్దినేని కోటయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ సుమారు మూడు కోట్ల రూపాయలతో నిర్మించే ఈ రోడ్డు పనులు నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్ బోడపట్ల వెంకన్న కు సూచించారు.ఈ రహదారి నిర్మించడం వల్ల గ్రామ రైతులకు చాలా సౌలభ్యంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తమ్మినేని వెంకట్రావు, రంజాన్, యర్రా నర్సింహా రావు, గజ్జి పట్టాభి, బోడపట్ల శ్రీను, సిరికొండ నగేష్, బోడపట్ల శ్రీను, నరేష్, బాబి, వెంకట్రావు, వీరభద్రం, గురునాధం, వెంకన్న, నూకల లింగయ్య, నాగేశ్వరరావు, విజయ్, గురవయ్య, సైదయ్య ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణాయుత పని విధానానికి నిదర్శనం ప్రసాద్

సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయ అకౌంటెంట్ వీడ్కోలు సమావేశంలో పోతినేని

నవతెలంగాణ-ఖమ్మం



క్రమశిక్షణాయుత పని విధానంతో ప్రసాద్ ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం) ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. పార్టీ కార్యాలయ అకౌంటెంట్‌గా 15 ఏళ్ల పాటు సమర్థవంతంగా పనిచేశారని తెలిపారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన ప్రసాద్‌రావు వీడ్కోలు సమావేశంలో పోతినేని మాట్లాడారు. ఆదర్శ పని పద్ధతులతో పార్టీ ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దారని చెప్పారు. ప్రజా ఉద్యమాల నిర్మాణంలో పార్టీ అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న సందర్భంలోనూ ప్రసాద్ ఆర్థికపరమైన ఆటుపోట్లు ఎదురుకాకుండా అకౌంట్స్‌ను సమర్థవంతంగా నిర్వహించారని చెప్పారు. 2008లో పార్టీ కార్యాలయం ప్రారంభించినప్పుడు అప్పటివరకు అకౌంటెంట్‌గా ఉన్న నాయకుడు వైదొలగడంతో ఆ బాధ్యతలు ఎవరికి ఇవ్వాలనే ప్రశ్న ఉత్పన్నమైందన్నారు. అటువంటి సమయంలో నాయకుల సూచన మేరకు ప్రసాద్‌రావుకు బాధ్యతలు అప్పగించామని, అప్పటికి ఆయనకు అకౌంటెంట్‌గా ఎలాంటి అనుభవమూ లేనప్పటికీ ఎంతో ఉన్నతంగా విధుల్ని నిర్వహించారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చివరి పార్టీ మహాసభ 2012లో ఖమ్మంలో నిర్వహించినప్పుడు గానీ, ముదిగొండ భూపోరాట అమరుల కుటుంబాల కోసం నిధులు సమీకరించినప్పుడు గానీ, 10 టీవీ షేర్ హోల్డర్లకు డబ్బులు ఇచ్చినప్పుడు కానీ...అనేక పర్యాయాలుగా జరిగిన ఎన్నికలప్పుడు, బోడెపూడి విజ్ఞాన కేంద్రం నిర్వహణ, కరోనా సమయంలోనూ పార్టీ ఆర్థిక వ్యవహారాలలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ప్రసాదరావు సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. అందుకే సన్మానాలు సత్కారాలకు కమ్యూనిస్టు పార్టీలు ప్రాధాన్యత ఇవ్వనప్పటికీ ప్రసాద్ లాంటి వ్యక్తిని సత్కరించాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రసాద్‌రావు- రమాదేవి దంపతులు శేష జీవితాన్ని ఆనందమయంగా గడపాలని ఆకాంక్షించారు. సమావేశంలో బీవీకే బాధ్యులు వై.శ్రీనివాసరావు, ఎం.సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, శివన్నారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్

నవతెలంగాణ -కూసుమంచి



ప్రజా సమస్యల పరిష్కారంలో ఎర్రజెండా పార్టీ ఎప్పుడు ముందే ఉంటుందని, బుర్జువా పార్టీలు మాత్రం ప్రజల సమస్యలను పట్టించుకోవని, ఎప్పుడు మోసపూరితమైన హామీలతో ప్రజలను మోసం చేస్తూ.. ప్రజా సమస్యలను రెట్టింపు చేయడంలో ఆ పార్టీలు ముందు ఉంటాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్.వి.ఎస్. కళాశాల ప్రాంగణంలో పార్టీ సభ్యులకు రెండు రోజుల రాజకీయ శిక్షణ తరగతులు మొదటి రోజు ఉత్సాహపూరితమైన వాతావరణంలో తరగతులు ప్రారంభమయ్యాయి. ముందుగా పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఎర్ర జెండాను సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి ఎగరవేశారు. అనంతరం శిక్షణ తరగతులను బండి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం ఎప్పుడైనా, ఎక్కడైనా ఎర్రజెండాతోనే సాధ్యమవుతాయని ఆయన అన్నారు. అకాడమిక్ సెల్ జిల్లా నాయకులు ఎస్.కె రఫీ మొదటి క్లాస్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై తరగతులను బోధించారు. సాయంత్రం జరిగిన క్లాసులో పార్టీ విశిష్టత, పార్టీ నిర్మాణం కార్యక్రమాలపై సిపిఎం రాష్ట్ర నాయకులు పి. సోమయ్య శిక్షణ తరగతులు బోధించారు. సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి అధ్యక్షుతన జరిగిన ఈ శిక్షణ తరగతుల్లో ప్రిన్సిపాల్‌గా శీలం గురుమూర్తి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, బషీరుద్దీన్, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు టి.లింగయ్య, మండల కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

విప్పలమడక సర్పంచ్‌కి సతీవియోగం

నవతెలంగాణ-వైరా



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, విప్పలమడక సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య సతీమణి లిల్లీ పుష్పమ్మ అనారోగ్యంతో ఖమ్మం లోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం సాయంత్రం మరణించారు. జాన్ పాపయ్య సుదీర్ఘ కాలం రాజకీయాలలోనూ, ప్రజాప్రతినిధిగా పని చేస్తున్నారు. ఆయనకు అన్ని విధాల సహకరిస్తూ, తన ముగ్గురు కుమారులను చదివించటంలో లిల్లీ పుష్పమ్మ బాధ్యతగా వహించారు. ఇద్దరు కుమారులు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లోనూ, మరొకరు ఫార్మా కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్నారు. మొదటి నుండి కమ్యూనిస్టు రాజకీయ కుటుంబం కావటంతో జాన్ పాపయ్య తండ్రి తుమ్మల కనకరత్నం కూడా అమరజీవి గరిడేపల్లి వెంకటేశ్వర్లుతో కలిసి వ్యవసాయ కార్మిక సంఘం నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. అంతేగాక ఆయన కూడా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించటం ఆ ప్రభావం జాన్ పాపయ్యపై పడి సీపీఎం రాజకీయాలలో పని చేస్తూ రెండు సార్లు ఎంపీటీసీ సభ్యునిగా మండల వైస్ ఎంపీపీగా ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన సతీమణి మరణం పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. బుదవారం ఉదయం 10 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

గర్ల్స్ గురుకులాల్లో కేసీఆర్ కిట్ ను కొనసాగించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



గర్ల్స్ గురుకులాల్లో విద్యార్థులకు గతంలో అందించిన కేసీఆర్ కిట్‌ను కొనసాగించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల ఎస్‌బీసీతఈ కళాశాలలో ఉన్న గురుకుల పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పర్వీన్ మాట్లాడుతూ గురుకులంలో విద్యార్థినిలకు బాత్రూంలు సరిగా లేవని, వాటర్ సమస్య తీవ్రంగా ఉందని గుర్తించామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. శానిటరీ, నాప్కిన్స్ కోసం బడ్జెట్ కేటాయించాలన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలకు సొంత భవనాలు లేవని, సొంత భవనాలు లేకపోవడం వలన బాత్రూంల సమస్య ఎక్కువగా ఉందని, ప్రతి గురుకులానికి సొంత బిల్డింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకురాళ్ళు రాగిణి, సుమలత, నవ్య, సరళ, షరీఫా తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తో కలసి నామ పూజలు

పండరీపురం పర్యటనలో నామ బిజీబిజీ

నవతెలంగాణ-ఖమ్మంప్రాంతీయప్రతినిధి



మహారాష్ట్ర పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కనే పార్టీ పార్లమెంటరీ నేత కే.కేశవరావు, లోక్‌సభ లీడర్ నామ నాగేశ్వరరావు కూడా ఉన్నారు. వీరంతా కలసి స్థానికంగా ప్రత్యేకించి, అపూర్వ రీతిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని చోట్లా కేసీఆర్‌తో కలసి ఎంపీ నామ పాల్గొన్నారు. కేసీఆర్ మంగళవారం ఉదయాన్నే పండరీపూర్‌కు చేరుకుని శ్రీవిట్టల్ రుక్మిణీ ఆలయాన్ని సందర్శించారు. దైవ దర్శనం కోసం సీఎం ఆలయం ఆవరణలోని దుకాణ సముదాయాల నడుమ నడుచుకుంటూ వెళుతుండగా ఓ వృద్ధ భక్తుడు ఆయనకు విఠలేశ్వరుడు, రుక్మిణీ అమ్మవార్లతో కూడి ఉన్న ప్రతిమను బహూకరించారు. సీఎం కేసీఆర్ ఎంతో వినమ్రంగా వృద్ధుడి నుంచి ఆ ప్రతిమను స్వీకరించారు. అంతకుముందు ఆలయ సమీపంలో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ శ్రేణులు వాహనం దిగి ఆలయం ఉత్తర ద్వారం దాకా నడుచుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా స్థానికులు సీఎంను చూసేందుకు పోటీపడ్డారు. సీఎం కేసీఆర్ దారికి ఇరువైపున ఉన్న ప్రజలకు అభివాదం చూస్తూ ముందుకు కదిలారని ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు.కాగా ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావును ఘనంగా శాలువాతో సన్మానించారు.

ఆటో కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ

నవతెలంగాణ-ఖమ్మంప్రాంతీయప్రతినిధి



కార్మికుల కష్ట సుఖాలు ఎరిగిన నాయకుడు ఎంపీ నామ నాగేశ్వరరావు అని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఖమ్మం టేకులపల్లిలోని కేసీఆర్ టవర్స్ ఆటో కార్మికుల అడ్డాలో మంగళవారం నామ ముత్తయ్య ట్రస్ట్ నేతృత్వంలో 212 మంది ఆటో కార్మికులకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రియాదవ్, నాయకులు వాకదాని కోటేశ్వరరావు, టేకులపల్లి కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇళ్ల ఇన్చార్జి షేక్ రహీం, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్, టేకులపల్లి అడ్డా ఆటో వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు పొదిల నాగరాజు, ఉపాధ్యక్షులు ఎండీ యాసీన్, ప్రధాన కార్యదర్శి కొర్రి రామారావు, కోశాధికారి వారా నాగరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుండి రాజకీయ శిక్షణా తరగతులు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-తల్లాడ

మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం నుండి రెండు రోజుల పాటు సీపీఐ(ఎం) సభ్యులకు జరిగే రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు కోరారు. మండల కేంద్రంలోని దుర్గాంలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులు బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు 'జాతీయ అంతర్జాతీయ పరిస్థితుల'పై సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, 'మతోన్మాదం' అనే అంశంపై పార్టీ రాష్ట్ర కమిటీ బుర్రి ప్రసాద్, గురువారం ఉదయం 'పార్టీ కార్యక్రమం- నిర్మాణం' అనే అంశంపై పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, 'బిజెపి ఆర్థిక విధానాలు- ప్రజలపై వాటి ప్రభావం' అనే అంశంపై పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సుబ్బారావు బోధిస్తారని తెలిపారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవతెలంగాణ - బోనకల్

ఆల్ ఇండియా క్విజ్ ఫైనాన్స్ లిటీరసీ- 2023(ఆర్థిక అక్షరాస్యత) ఆర్బిఐ ఆధ్వర్యంలో బోనకల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. బ్యాంకులలో ఆర్బిఐ ఏర్పాటుచేసిన భీమా ఇన్సూరెన్స్‌లు, పెన్షన్ పథకాలు, సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం పది ఉన్నత పాఠశాలల నుంచి 20 మంది విద్యార్థులు ఈ క్విజ్ పోటీలకు హాజరయ్యారు. ఈ క్విజ్ పోటీలలో ఆళ్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థి బోయినపల్లి రాహుల్ సాయి ప్రథమ స్థానాన్ని సాధించాడు. రాహుల్ సాయికి డిఈఆర్పి రేగళ్ల పుల్లారాణి, ఎస్బిఐ అబ్జర్వర్ వి.రవికుమార్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ కె రమేష్, బోనకల్, రావినూతల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.రత్నకుమారి, బాలిన చలపతిరావులు నగదు బహుమతిని అందజేశారు.

డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- సత్తుపల్లిరూరల్

మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్ 7వ వార్డులో రూ.30 లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులకు వార్డు కౌన్సిలర్ మహమ్మద్ అనిషాఅబ్దుల్లా మంగళవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చైర్మన్ మహేష్, కాలనీ వాసులు వీరిశెట్టి సురేష్, రాజు, చారీ, నరేష్, సత్యం, చంద్రయ్య, ఝాన్సీ, ఆసియా, తులశమ్మ, దుర్గమ్మ, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

గురక వ్యాధి రాకుండా టీకాలు

నవతెలంగాణ - బోనకల్

తొలకరి వర్షాలకు మొలకత్తిన గడ్డి మొక్కలను తినటం వలన గురకవ్యాధి, దవడవాపు, జబ్బవాపు వ్యాధులు వస్తాయని, అవి రాకుండా ఉండాలంటే రైతులు పశువులకు టీకాలు చేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి ఎర్రగుంట్ల అన్వేష్ కోరారు. మండల పరిధిలోని కలకోట గ్రామ పంచాయితీలో మంగళవారం సర్పంచ్ యంగల దయామణి సారథ్యంలో వెటర్నరీ సిబ్బంది గ్రామంలోని పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ దయామని ప్రారంభిం చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చావా హరిత, గ్రామపంచాయతీ కార్యదర్శి బుద్దుల లక్ష్మి, వైద్య సిబ్బంది నాగేంద్ర కుమార్, లైవ్ స్టాక్ అసిస్టెంట్, చిన్నయ్య, శ్రీకాంత్, ఉమా, గోపాల్, మిత్రులు నాగేశ్వరరావు, వాసు, అశోక్, వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సామూహిక మెగా రక్తదాన శిబిరం

రక్తదానం చేద్దాం తోటి వారి ప్రాణాలు కాపాడుదాం

ఆర్టీసీ ఆర్ఎం ప్రభులత

నవతెలంగాణ-ఖమ్మం



సమాజంలోని అన్ని దానాల్లో ఉత్తమమైన దానం రక్తదానం మాత్రమే అని, ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానం అవుతుందని, రక్తదాతలు అందరూ ప్రాణదాతలే నని ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎంఈ ప్రభులత పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మంలోని ఆర్టీసీ నూతన ప్రయాణ ప్రాంగణం సమావేశ మందిరంలో ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ డిపో మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్యల ఆధ్వర్యంలో ఆర్టీసీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ ఎ.వి.గిరిసింహారావు పర్యవేక్షణలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది సహకారంతో ఏర్పాటు చేసిన సామూహిక మెగా రక్తదాన శిబిరాన్ని ఆర్టీసీ ఖమ్మం రీజనల్ మేనేజర్ ఎంఈ ప్రభులత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి కార్యక్రమంలో భాగస్వాములైన ఆర్టీసీలోని పలు విభాగాల ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు, అద్దె బస్సు యజమానులు, డ్రైవర్లు, కళాశాల విద్యార్థులు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులందరినీ ఆమె అభినందించారు. ఆర్టీసీ ఖమ్మం రీజియన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.వి.గిరిసింహారావు మాట్లాడుతూ రక్తదానం ఆవశ్యకతను గుర్తించిన ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన మెగా రక్తదాన కార్యక్రమం అందరి సహకారంతో ఖమ్మంలో జయప్రదంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతమైన మనిషి మూడు నెలలకు ఒకసారి విరివిగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలన్నారు. ఈ శిబిరంలో 63 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యుబిఐ), హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి సౌజన్యంతో పండ్లు, పండ్ల రసాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్, ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య, ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు శ్రీ బాలు, మహమ్మద్ ఫసీలు, స్టాఫ్ నర్సులు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ మేనేజర్ వి.సతీష్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్స్, బస్‌స్టేషన్ మేనేజర్ ఆర్.రఘుబాబు, ఉద్యోగుల సంక్షేమ మండలి సభ్యులు దమ్మాలపాటి శ్రీనివాసరావు, కంట్రోలర్ ఆకుతోట శ్రీనివాసరావు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మిక సంఘం చైతన్య సభలను జయప్రదం చేయండి

- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్

నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్రంలో కల్లు గీత కార్మికులందరిని రాజకీయ పార్టీలకతీతంగా ఐక్యం చేస్తూ వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి చైతన్య సభలు ఈ నెల 29, 30 తేదీల్లో జనగామ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. కల్లు గీత కార్మికుల సంక్షేమం అభివృద్ధి అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు యంవి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరు అవుతున్నారని, జిల్లా నుండి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, పాల్గొన్ని జయప్రదం పేర్కొన్నారు.

దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలి

- ఇంటర్మీడియట్ బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఖమ్మం

దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని, ముస్తఫా నగర్‌లోని ఇంటర్మీడియట్ బిసి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మంలోని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని, సీట్ల భర్తీ ప్రక్రియలో ఆన్‌లైన్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని బీసీ సంక్షేమ శాఖ డిడి జ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు సాగర్ మణికంఠ రవికృష్ణ, ఆర్‌కే గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బిఐ క్విజ్‌లో బ్రాహ్మణపల్లి విద్యార్థుల విజయం

నవతెలంగాణ-బోనకల్

ఆర్‌బిఐ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీలలో మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న గుడిద అఖిల 9వ తరగతి చదువుతున్న గుడిద ఉమశ్రీలు ద్వితీయ స్థానం సాధించారు. ఆర్‌బిఐ ప్రతినిధులు ద్వితీయ స్థానం సాధించిన వారికి రూ.4వేలు నగదు అందజేశారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగ్గల రామకృష్ణారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గూగులోత్ రామకృష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ మడుపల్లి రమేష్, సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, ఉప సర్పంచ్ పారుపల్లి కరుణ, ఎంపీటీసీ చేపూరి సునీత ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసినిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-బోనకల్

తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నాయకత్వంలో మధిర నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసినిని హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మంగళవారం కలిసారు. బోనకల్ మండలంలోని చొప్పకట్లపాలెం, రాయన్నపేట, మధిర మండలంలో మాటూరు పేట, ఎర్రుపాలెం మండలంలోని భీమవరం గ్రామాలలో, నిర్మాణం పూర్తిచేసుకున్న తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాల ఆవిష్కరణకు రావలసిందిగా ఆమెను వారు ఆహ్వానించారు. తన షెడ్యూల్ చూసుకుని త్వరలో వస్తానని సుహాసిని వారికి తెలిపారు. ఆమెను కలిసిన వారిలో బోనకల్ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ మధిర టౌన్ కన్వీనర్ మల్లాది హనుమంతరావు, మధిర రూరల్ మండలం కన్వీనర్ మార్నేడి పుల్లారావు, చింతకాని మండల కన్వీనర్ నున్న తాజుద్దీన్, ఎర్రుపాలెం మండల కన్వీనర్ దోమందల సామేలు, ముదిగొండ మండలం కన్వీనర్ కనపర్తి వీరబాబు, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

వేంసూరు పాఠశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం

నవతెలంగాణ-వేంసూరు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం సత్తుపల్లి, వేంసూరు మండలాల స్థాయి విద్యార్థుల క్విజ్ పోటీల్లో వేంసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు బి.నందివర్ధని, మరియా ద్వితీయ స్థానం సాధించారు. రెండు మండలాల స్థాయిలో జరిగిన పోటీలలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినులను గైడ్ మేడ సత్యనారాయణను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏబీవీ కృష్ణకుమారి, పిడి బొంతు శ్రీనివాసరావు అభినందించారు. రిజర్వ్ బ్యాంక్ అధికారులు విద్యార్థులకు ప్రతిభాపత్రాలు జ్ఞాపకాలు అందజేశారు.

సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఎర్రుపాలెం

ఎర్రుపాలెంలోని రైతు వేదిక నందు బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు డాక్టర్ వీరబాబు, ఎంపీపీ దేవరకొండ శిరీష ఆధ్వర్యం లో రెండవ రోజు సి.పి.ఆర్‌పై పోలీస్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, ఏఈఓలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ వీరబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని ఎవరైనా గుండె పోటుకు గాని, శ్వాస తీసు కోలేని ప్రమాదాలకు గురైనప్పుడు 108 ఫోన్ చేసి అంబులెన్స్ వచ్చే లోపల సి.పి.ఆర్ చేస్తే వారు ఆసుపత్రికి చేరే లోపు వారిని ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చని వివరించారు. ఎంపిపి దేవరకొండ శిరీష మాట్లాడుతూ వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న సి.పి.ఆర్ కార్యక్రమాన్ని మనమంతా అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ సదాశివరావు, ఏపిఓ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, సూపర్ వైజర్ వెంకటేశ్వరావు, ఎర్రుపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మురళీ కృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు సాయిరెడ్డి, సుధాకర్, గాంధీరెడ్డి, వెంకటేశ్వరెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత మండల స్థాయి క్విజ్ పోటీలలో విజేత వై.కృష్ణమోహన్

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారు నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యతపై ఆలిండియా క్విజ్ మండల స్థాయి పోటీలలో జడ్పీహెచ్ఎస్ కుర్నవల్లి విద్యార్థులు ప్రథమ బహుమతి 5000 అందుకున్నారు. కృష్ణ మోహన్, లక్ష్మీనారాయణ రెడ్డి మొదటి బహుమతిని అందుకున్నారు. ద్వితీయ బహుమతిని తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంరమ్య, షేక్ రజియా, తృతీయ బహుమతిని ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సిహెచ్ ఆకర్ష, మనస్విని అందుకున్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నోడల్ అధికారి తల్లాడ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ విజేతలకు, వారి వారి ఖాతాలలో ప్రైజ్ మనీ జమ చేస్తామని తెలిపారు.

స్కాముల పార్టీ, బెలూన్ పార్టీల మైండ్ గేమ్

- పొంగులేటి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-కల్లూరు

కాంగ్రెస్ పార్టీ ఎక్కడలేని స్కాములు చేసి స్కాములు పార్టీగా ముద్ర పడిందని బిఆర్ఎస్ పార్టీ బెలూన్ లాంటిదని ఈ రెండు పార్టీలు కలిసి మైండ్ గేమ్ ఆడుతున్నాయని బిజెపి తమిళనాడు ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో మంగళవారం గడపగడపకు బిజెపి పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ హామీలను తొక్కిందన్నారు. సినిమా విడుదలైనప్పుడు ట్రైలర్‌ను ఏ విధంగా అయితే విడుదల చేస్తారో అదేవిధంగా ఎన్నికల ముందు టిఆర్ఎస్ ఇలాంటి పథకాలు ప్రారంభించి అక్కడక్కడ ఇచ్చి చేతులు దులుపుకుంటారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాళ్ల శంకర్ గౌడ్, సత్తుపల్లి ఇంచార్జ్ రామలింగేశ్వరరావు, కల్లూరు మండలం అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ, ఆనంగి నరసింహారావు, భీమ్ రావు, వెంకట్, పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- జేఏసీ కో ఆర్డినేటర్ పురుషోత్తం

నవతెలంగాణ-ఖమ్మం

జిల్లాలోని పెన్షన్ సమస్యల పరిష్కరించాలని జేఏసీ కో ఆర్డినేటర్ టి.పురుషోత్తం అన్నారు. సోమవారం ఖమ్మంలోని మంచికంటి భవనంలో గోపీచంద్ అధ్యక్షతన జేఏసీ స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. పెండింగ్లో ఉన్న డిఆర్‌లు విడుదల చేయాలని, రెండు పిఆర్సి నియమించి ఐఆర్సి ప్రకటించాలన్నారు. ఈహెచ్ఎస్ అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో అనుమతించాలన్నారు. స్పెషల్ టీచర్ల సర్వీస్కు నేషనల్ ఇంక్రిమెంట్లు మంజూర్ చేసి పెన్షన్ను నిర్ధారించాలన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెన్షన్ కమ్యూటేషన్ మినహాయింపు 12 సంవత్సరాలకు తగ్గించాలని, పెన్షనర్లకు తెలంగాణ ఇన్సెంటివ్ ఇవ్వాలని, ఈహెచ్ఎస్ స్కీముని యూనివర్సిటీ, కళాశాల విశ్రాంతి, అధ్యాపకులకు జీహెచ్ఎంసి మార్కెటింగ్ శాఖ పెన్షనర్లకు కల్పించాలన్నారు. నెల మొదటి తేదీన పెన్షన్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఈనెల 28 కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసనలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెఏసి స్టీరింగ్ కమిటీ సభ్యులు పుల్లయ్య కళ్యాణ నాగేశ్వరావు, రంగారావు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇంకా అందని గౌరవ వేతనం

నిరీక్షిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

- గత ఏడాది ఫిబ్రవరిలో సీఎం కేసీఆర్ ప్రకటన
- ఈ ఏడాది ఫిబ్రవరిలో జీవో విడుదల
- ఇప్పటికీ అమలుకు నోచుకోని ఉత్తర్వులు
- జీవో అమలు కోసం ఎదురుచూస్తున్న కార్మికులు

నవతెలంగాణ-బోనకల్

సర్కారు బడుల్లో మధ్యాహ్న భోజనం వండిపెడుతున్న కార్మికులకు గౌరవ వేతనం పెంపుపై సర్కారు ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదు. సాక్షాత్తు సీఎం కేసీఆర్ గతేడాది అసెంబ్లీలో రూ.2 వేలు పెంచుతున్నామని ప్రకటించారు. నాలుగు నెలల కిందట అధికారికంగా జీవో ఇచ్చినా అది ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందనే విషయాన్ని ఇప్పటికీ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించలేదు. మరోపక్క గతేడాది వేతన, ఇతర బిల్లుల బకాయిలూ భారీగానే ఉన్నాయి. దీంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పోరాటాలతో జీవో...

మండలంలోని 43 ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 79 మంది మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారు. మండల వ్యాప్తంగా 1997 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రస్తుతం ఒక్కో కార్మికునికి నెలకు రూ.600 కేంద్రం ఇస్తుండగా రూ.400 రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. దాదాపు 15 ఏండ్ల నుంచి ఒకే వేతనంతో పనిచేస్తున్న వారంతా తమకు కనీస వేతనాలు ఇవ్వాలని అనేక ఆందోళనలు చేశారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో గతేడాది అసెంబ్లీలో సీఎం కేసీఆర్ రూ.2 వేల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించారు. ఆ మాట ఉత్తర్వుల రూపంలోకి రావడానికి మరో ఏడాది కాలం పట్టింది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కోసం కూడా మధ్యాహ్న భోజన కార్మికులు పోరాటాలు చేయాల్సి వచ్చింది. చివరికి ఈ ఏడాది ఫిబ్రవరిలో కార్మికులకు రూ.2 వేలు పెంచుతున్నట్టు జీవో నంబర్ 8 విడుదల చేశారు. ఆ జీవోలో ఎప్పటి నుంచి అమలు చేస్తామనే దానిపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. మరో పక్క కేంద్రానికి మాత్రం ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనానికి అదనంగా రూ.2 వేలు ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటుంది. అయితే సీఎం కేసీఆర్ గతేడాది ఫిబ్రవరిలో ప్రకటించారని అప్పటి నుంచి అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారు.



15 ఏళ్ల నుంచి 1000 రూపాయలే.....

మధ్యాహ్న భోజనం ప్రారంభ సమయంలో రెండు, మూడేండ్లు ఉచితంగానే మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులకు భోజనం వండిపెట్టారు. తర్వాత 2008 నుంచి నెలకు రూ.1000 చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నారు. ఇది కూడా 10 నెలలకు మాత్రమే అందిస్తున్నారు. కార్మికుల ఆందోళనలతో సీఎం కేసీఆర్ గతేడాది గౌరవ వేతనం మరో రూ.2 వేలు పెంచుతున్నట్టు ప్రకటించారు. పెంచిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. కేసీఆర్ హామీ అమలుచేయకపోవడంపై కార్మికుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. మరోపక్క మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలు, బిల్లులు కూడా నేటి వరకు అందలేదు. అయితే పెంచిన వేతనాలకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి పంపిస్తే దానిని తిప్పి పంపించినట్లు వార్తలు వచ్చాయి. దీంతో పెంచిన వేతనాల జీవో ఎప్పటి నుంచి అమలవుతుందనే దానిపై స్పష్టత కరువైంది.

భర్త ఇంటి ముందు భార్య మౌన దీక్ష

నవతెలంగాణ-కల్లూరు



తల్లిదండ్రులుకు తెలియకుండానే ఇరువురు హైదరాబాదులో పెళ్లి చేసుకొని, మూడు సంవత్సరాల పాటు సంసారం చేశారు. తీర భార్యకు తెలియకుండా తల్లిదండ్రులతో కుమ్మక్కై మరో పెళ్లికి సిద్ధం కావడంతో భర్త ఇంటి ముందు భార్య మౌన దీక్ష చేపట్టింది. ఈ సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఉబ్బన నాగేంద్ర బాబు, అదే వీధికి చెందిన కోట విజయ ఇద్దరూ ప్రేమించుకున్నారు. సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న నాగేంద్ర బాబు, హైదరాబాదులోనే స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న కోట విజయ ఇద్దరు 2020 మే 2న ఇరువురు తల్లిదండ్రులకు తెలియకుండానే పెళ్లి చేసుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా కాపురం చేస్తున్నారు. ఇటీవల కల్లూరు వెళ్ళొస్తానని చెప్పి హైదరాబాదు నుండి వచ్చి మరో అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. తల్లిదండ్రులతో కలిసి పెళ్లి చూపులుకు వెళ్ళొచ్చారు. వేరే పని మీద కల్లూరు వచ్చిన విజయకు నాగేంద్ర కుమార్ కు పెళ్లి అవుతుందని బుధవారం పప్పన్నం తింటారని తెలిసింది. పెళ్లి కొడుకు తల్లి మాణిక్యమ్మకు తాము పెళ్లి చేసుకొని కాపురం చేస్తున్నట్లు చెప్పింది. తల్లి కొడుకు బయటకు తీసుకెళ్లి విషయం బయటికి చెప్తే పురుగు మందు తాగి చస్తానని తల్లి బెదిరించింది. దీంతో తనకు అన్యాయం జరుగుతుందని విజయ తల్లిదండ్రులతో చెప్పడంతో విషయాన్ని వారు పెద్దమనిషి సమక్షంలో పంచాయతీ పెట్టారు. పెద్ద మనుషులు చెప్పిన నాగేంద్రబాబు వినకపోవడంతో విజయ నాగేంద్ర కుమార్ ఇంటిముందు మౌన దీక్ష దిగింది. తన భర్త తనకి కావాలని, న్యాయం జరిగే వరకు దీక్ష కొనసాగిస్తానని విజయ విలేకరులకు తెలిపింది.

విజబుల్ పోలీసింగ్ ద్వారా నేరాల నియంత్రణ

- అక్రమ రవాణా కట్టడికి సరిహద్దులలో ఆరు చెక్ పోస్ట్‌లు
- నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-ఖమ్మం

నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్‌తో పాటు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నేర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల ద్వారా కట్టడి చేయాలన్నారు. ఏసీపీలు తరచూ చెక్ పోస్ట్ లను సందర్శించి తనిఖీ చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరస్తుల కదలికపై నిఘా ఉండాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా విధిగా హెూటల్స్, లాడ్జీలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని అన్నారు. కూసుమంచి నుండి ఖమ్మం రూరల్, శ్రీశ్రీ సర్కిల్ నుండి తల్లాడ వరకు, తిరుమలాయపాలెం రోడ్డు, తల్లాడ నుండి సత్తుపల్లి వరకు, ఇల్లందు రోడ్డు కామేపల్లి వరకు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రహదారుల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి రోడ్డు భద్రతా మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని ఫాస్ట్ ఎయిడ్, సీపీఆర్ ద్వారా రక్షించేందుకు, అదేవిధంగా అత్యవసర, మెడికల్ సర్వీసులకు సమాచారం ఇచ్చేందుకు రహదారుల వెంటా ఉన్న పెట్రోల్ బంక్ లు, హెూటల్స్ , దుకాణాలు, డాబాల యజమానులకు అందులో పనిచేస్తున్న కార్మికులకు ప్రాథమిక చికిత్స, సిపీఆర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలను పరిరక్షించటంతో పాటు ఎన్నికలు సజావుగా జరిగేలా చూడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి పరిపాలనా పరమైన ముందస్తు ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, క్షేత్రస్థాయిలో ఎంతమంది సిబ్బందిని విధుల్లో పెట్టాలి తదితర అంశాలపై పూర్తి స్పష్టత కలిగి ఉండాలని పేర్కొన్నారు. సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపులో స్పష్టతతో ఉండాలన్నారు.ఎన్నికల సంబంధిత పాత నేరాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలో 163 కేంద్రాలలో జరగనున్న గ్రూప్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఫంక్షనల్ వర్టికల్ అమలలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో ట్రైనీ ఏఎస్పీ అవినాష్ కుమార్, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు ప్రసన్న కుమార్, గణేష్, భస్వారెడ్డి, రహెమాన్, రామనుజం, వెంకటస్వామి, వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.



భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలకాలి

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్

నవతెలంగాణ-నేలకొండపల్లి

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ ఈనెల 29న ఖమ్మం జిల్లాలో అడుగుపెడుతున్న భట్టి విక్రమార్కకి ఘన స్వాగతం పలకాలని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎల్పీ నాయకులు మల్లు బట్టి విక్రమార్క గురువారం సొంత జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి సాయంత్రం నాలుగు గంటలకు చేరుకుంటారన్నారు. జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, విద్యార్థులు యువకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కనివిని ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, ఓబీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు దోసపాటి శేఖర్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్,రూరల్ మండలం ఓబీసీ సెల్ అధ్యక్షులు ఐతగాని అంజయ్య, యస్.సి.సెల్ నాయకులు సూరేపల్లి రవి, సోషల్ మీడియా కో.కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు పాల్గొన్నారు.



ప్రతిభ విద్యార్థులకు నగదు బహుమతులు అందజేత

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మల్లెల సావిత్రి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెల లక్ష్మీ నరసయ్య మంగళవారం నగదు బహుమతులను అందజేశారు. 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ. 2000 చొప్పున పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు రూ.15,000 చొప్పున అందజేశారు. అదేవిధంగా గత ఆరు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్ తీసుకుంటున్న విద్యార్థులకు 15 వేల రూపాయలు, 30 వేల రూపాయలు చొప్పున నగదును కూడా అందజేశారు. ఈ సంవత్సరం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న రెహనా బేగం, భరత్ కుమార్ వారి తల్లిదండ్రులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తాసిల్దార్ చిట్టుకుల రమణి మాట్లాడుతూ లక్ష్మీ నర్సయ్య వంటి మహెూన్నత వ్యక్తి ఆర్థిక సహాయం పొంది అద్భుతమైన స్థాయిలో స్థిరపడిన మీ అందరిని చూస్తే గర్వంగా ఉందన్నారు. అనంతరం తాసిల్దార్ రమణి ని, మల్లెల లక్ష్మీ నరసయ్యను ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. సభ ప్రారంభానికి ముందు నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను, విద్యార్థుల తల్లిదండ్రులను, గ్రామస్తులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలలో గతంలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు భీమరాజు, అనిత దేవి, బాలిన చలపతిరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ ఉమ్మనేని బాబు విద్యా కమిటీ చైర్మన్ కారంగుల లక్ష్మణరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పంథాలో రాజకీయాలను నిశితంగా పరిశీలించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు బొంతు రాంబాబు

నవతెలంగాణ - ఎర్రుపాలెం

వర్తమాన రాజకీయాలను కమ్యూనిస్టు పార్టీ పంథాలో నిశితంగా పరిశీలించినప్పుడే ఆ రాజకీయాలు, ఎటువంటి రాజకీయాలో ప్రజలకు అర్థం అవుతాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు కార్యకర్తలకు సూచించారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. వర్తమాన రాజకీయాలు - విశ్లేషణ అనే అంశాన్ని బొంతు రాంబాబు బోధించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టులు బలం పుంజుకుంటున్నారని ప్రజలకు వారి అవసరం రోజు రోజుకీ పెరుగు తుందని అన్నారు. మితవాద రాజకీయాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని కమ్యూనిస్టు భావ జాలానికి పూర్తి వ్యతిరేకంగా మితవాద రాజకీయాలు ఉంటాయని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ పేర్కొన్నారు. దేశ ఆర్థిక పరిస్థితులు - వివిధ రంగాలపై ప్రభావం అనే అంశాన్ని రమేష్ బోధించారు. ఒక మనిషి మరొక మనిషిని దోచుకోని దోపిడీ లేని సమాజమే కమ్యూనిజమని, కమ్యూనిస్టు పార్టీలు అటువంటి దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తాయని అన్నారు. తొలుత శిక్షణ తరగతుల స్థలం వద్ద సిపిఎం పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు ఎర్రమల వెంకట నారాయణ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి కోటేశ్వర రావు, నల్లమోతు హనుమంతరావు, సగుర్తి సంజీవ రావు, గామాసు జోగయ్య, ఆంగోతు వెంకటేశ్వర్లు, బేతి శ్రీనివాసరావు, షేక్ లాల, రామ్ శెట్టి సురేష్, షేక్ నాగుల్ మీరా, నాగులవంచ వెంకట్రామయ్య, ప్రతాపరెడ్డి, గౌరాజు రాములు, బుర్రి రవికుమార్, దివ్వెల వీరాంజనేయులు, గొల్లపూడి నారాయణ, మోహన్ రావు, శ్రీహరి నారాయణ, బసవయ్య సుబ్బారెడ్డి, కూడెల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్ వర్కర్ల కూలి రేట్లు పెంచిన యాజమాన్యం

నవతెలంగాణ-తల్లాడ

గత 13 రోజులుగా కార్మికులు చేస్తున్న సమ్మెకు యాజమాన్యాలు స్పందించి 12 శాతం కూలి రేట్లు పెంచడానికి ఒప్పందం కుదిరిందని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ తెలిపారు. మంగళవారం జరిపిన చర్చలు సఫలం అయ్యాయన్నారు. సమ్మెను విరమిస్తున్నట్లు తెలిపారు. జవ్వాజి పెద్ద నగేష్, బండారు నరసింహారావు, నరసింహారావు, నంబూరి నవీన్, పసుమర్తి కాశయ్య, బాబురావు, యజమానులు చర్చల్లో పాల్గొన్నారు. హమాలీ ప్రతినిధులు, అనకొండ నరసింహారావు, చంద్రగిరి రవి, చేపల నరేష్, జోనెపోయిన హనుమంతరావు, తుటారి శ్రీను పాల్గొన్నారు.

మాయ మాటలతో ప్రజలను మోసం చేసిన కేసీఆర్

- ఎన్నికల గుణపాఠం తప్పదు : సంభాని
- ముగిసిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర

నవతెలంగాణ-కల్లూరు

తెలంగాణ వచ్చిన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం సమస్యలను గాలికొదిలేసి అధికారం చేపట్టి ఏ సమస్య పరిష్కరించకుండా ప్రజలను మోసం చేశారని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆరోపించారు. మంగళవారం కొర్లగూడెం గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర నేటితో 60 రోజులకు చేరుకొని దిగ్విజయంగా ముగిసింది. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలో ఫిబ్రవరి 6వ తేదిన ప్రారంభమైన ఈయాత్రకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ ప్రజలు బ్రహ్మరథం పట్టగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణలు చేపట్టి మండుటెండలను సైతం లెక్కచేయకుండా గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయా గ్రామ సమస్యలు తెలుసుకొంటూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ, గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లోకి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హామీల గురించి ప్రతి ఒక్కరికీ విపులంగా వివరించారు. మంగళవారం కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామప్రజలు మాజీ మంత్రి సంభానికి ఘనస్వాగతం పలికి భారీ ఊరేగింపు నిర్వహించగా తదుపరి జరిగిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వాల వైఫల్యాలపై ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలు కోరారు. కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర జడ్పీటీసీ సంఘం అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు ,సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివా వేణు, రామిశెట్టి మనోహర్, బైరెడ్డి నరసింహా రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, పోతురాజు నరేంద్ర, కొండా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, దగ్గుల రఘుపతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి, తల్లాడ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజబాబు, కాపా సుధాకర్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, సత్తుపల్లి టౌన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ పాల్గొన్నారు.



ఫైనాన్షియల్ లిట్రసి పోటీలో ప్రతిభ చాటిన మడుపల్లి విద్యార్థులు

నవతెలంగాణ-మధిర

సీపీఎస్ ఉన్నత పాఠశాల మధిర నందు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిట్రసి అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు జరిగిన పోటీ పరీక్ష నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి విద్యార్థులు వేల్పుల విశ్వేశ్వరరావు, దునుకు అఖిల్ విశేష ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులు మధిర బ్లాక్ స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

జూలై 6 నుండి నిరవధిక సమ్మె : సీఐటీయూ

నవతెలంగాణ-చర్ల



జూలై 6 తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టనున్నారు. ఈ మేరకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసులు అందజేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని ట్రేడ్ యూనియన్లకు అనుబంధంగా ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్లు జేఏసీగా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మె నోటీసు అందజేసిన అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, పంచాయతీ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. బిల్ కలెక్టర్లు కారోబార్లుగా పని చేసిన వారిని స్పెషల్ స్టేటస్ ఇచ్చి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ చర్ల మండల అధ్యక్ష కార్యదర్శులు విజయ్, కళ్యాణ్, మండల నాయకులు నరసింహారావు, రమేష్ త్రిమూర్తులు, సురేందర్, గోపాల్, నాగేశ్వరరావు, వల్లి శ్రీను, ప్రసాద్ కాంతారావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న మద్యం వ్యాపారులు

- అధికారులకు ఫిర్యాదు చేసిన దళిత సంక్షేమ సంఘ

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను మద్యం వ్యాపారులే ప్రోత్సహిస్తున్నారని, మద్యం వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ నందు సబ్ ఇన్స్పెక్టర్‌కు దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ... మద్యం వ్యాపారులు అక్రమ సంపాదనే ధ్యేయంగా భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి పట్టణంలో ఉన్న బెల్టు దుకాణదారులకు అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మద్యం వ్యాపారుల అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసి, బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న మద్యం సిండికేట్లను నియంత్రించాలని కోరుతున్నాం. లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

ఆర్టీసీ కార్మికుల స్వచ్ఛంద రక్తదానం

కొత్తగూడెం : కొత్తగూడెం ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు రక్త దాన శిబిరం నిర్వహించారు. కొత్తగూడెం ఆర్టీసీ డీఎం బాణాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఆర్టీసీ కార్మికులతో పాటు ఇతరులు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 19 మంది పాల్గొన్నారు. కొత్తగూడెం డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరరావు మాట్లాడారు. ముందుగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్, గవర్నమెంట్ హాస్పిటల్, హెడ్‌డిఎఫ్‌సీ సిబ్బంది రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి ఫ్రూట్స్, డ్రింక్స్ అందజేశారు.

ముత్యాలమ్మ తల్లి ఆలయానికి ఎడవల్లి విరాళం

పాల్వంచ : పాల్వంచ మండలంలోని దంతేలబోర ఎస్సీ కాలనీలో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.10 వేలు గ్రామ పెద్దలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ విరాళం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఆర్థికంగా, ఆరోగ్యంగా బాగుండాలని ప్రతి గ్రామంలో గ్రామ దేవతలను నెలకొల్పి పూజించడం ఎప్పటి నుండో వస్తున్న ఆచారం అని, అల గ్రామ దేవతలను పూజించడం ద్వారా ఆ దేవతలు తమని చల్లగా చూస్తారని నమ్మకంతో చేసేటువంటి మహోత్తర కార్యక్రమానికి తన వంతు సాయం అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, దంతేలబోర సర్పంచ్ గద్దల రమేష్, బూసిపాక బజార్, సిద్ధల వెంకటేశ్వర్లు, బండ్ల బిక్షం, సిద్దిల పెరమయ్య, సిద్ధల బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీఐ క్విజ్‌లలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-కొత్తగూడెం

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆల్ ఇండియా ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్‌ను మండల స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌బిఐ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామిరెడ్డి, కొత్తగూడెం బ్రాంచి మేనేజర్ రాజమౌళి ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ ఆనందఖని పాఠశాలలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలతో మేదర బస్తీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 9వ తరగతి చదువుతున్న ఎండి.జియా ముస్కాన్, 8వ తరగతి చదువుతున్న ఏ.కీర్తి ప్రియలు పాల్గొని ప్రథమస్థానం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికవడం జరిగింది. ప్రథమ బహుమతిగా రూ.5,000ల నగదు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ పోస్టాఫీస్ బ్రాంచ్ మేనేజర్ శరత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.మంజుల, పాఠశాల ఉపాధ్యాయురాలు జి.అనురాధ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఫ్యూన్ బస్తీలో అనుమతులు లేకుండా బహుళ అంతస్థుల నిర్మాణం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి ఫ్యూన్ బస్తీలో అక్రమ నిర్మాణం జరుగుతున్న బహుళ అంతస్తు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో అనుమతులు లేకుండా బడా బాబులు, అధికార పార్టీ నాయకులు నిర్మాణాలు చేస్తున్న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. పేదలు చిన్నపాటి ఇంటి నిర్మాణాలు చేసుకుంటుంటే అత్యుత్సాహం ప్రదర్శించి, భారీ యంత్రాలతో కూల్చి వేస్తున్న మున్సిపల్ అధికారులకు కార్యాలయానికి కూతవేటు దూరంలో ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నప్పటికీ కనిపించడం లేదా...? ప్రశ్నించారు. గతంలో సదరు భవనం నిర్మాణం జరుగుతున్నప్పుడు అనుమతులు లేవని అధికారుల కమిటీ బృందం పనులు నిలుపుదల చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు, సాయి, వంగా రవిశంకర్, తాటిపాముల హరి కృష్ణ, జర్పుల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు

నవతెలంగాణ-పినపాక

తక్షణమే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పినపాక మండల పరిధిలోని ఐలాపురం కేజీబీవి పాఠశాలలో యుటియఫ్ పినపాక మండల అధ్యక్షుడు జి.కిరణ్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బి.రాజు పాల్గొని మాట్లాడుతూ మధ్యంతర భృతి ప్రకటించి జూలై 1 నుండి పీఆర్సీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేజీబివి భద్రాద్రి జిల్లా ప్రతినిధి బానోత్ పద్మ మాట్లాడారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.రాము, యుటిఎఫ్ వోట్ పత్రిక జిల్లా కన్వీనర్, మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి కారం సీతారామయ్య, మండల ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్ రావు, కేజీబీవీ ఉపాధ్యాయులు, సంఘం నేతలు పాల్గొన్నారు.

భద్రాచలం రూరల్ : కేజీబీవీ ఉపాధ్యాయలకు, ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా సహాయఅధ్యక్షులు బి.మురళీమోహన్ తెలిపారు. జిల్లా కమిటీ అండ్ భద్రాచలం మండల కమిటీ అధ్వర్యంలో మంగళవారం భద్రాచలం కేజీబీవీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్.విజయ్ కుమార్, భద్రాచలం మండల అధ్యక్షులు జె.శ్రీను చర్ల, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శులు వి.బాలకృష్ణ, శ్రీనివాస్, భద్రాచల మండల మహిళా కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం : కస్తూర్బా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కనీస వేతనం (బేసిక్ పే) చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మురళి మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ మండల కమిటీ అధ్వర్యంలో మంగళవారం కస్తూర్బా పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్.విజయ్ కుమార్, చర్ల, దుమ్ముగూడెం మండల అధ్యక్షా, ప్రధాన కార్యదర్శులు వి.బాలకృష్ణ కె.రాంబాబు, యస్.శ్రీనివాస్, రూప, వినయ్‌లు పాల్గొన్నారు.

బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : డీఎస్పీ

నవతెలంగాణ-పాల్వంచ



త్యాగ నిరతికి ప్రతీ కాగా నిలిచే బక్రీద్ పండుగను పట్టణ, మండల ముస్లిం సోదరులు గురువారం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ ఎస్.వెంకటేష్ కోరారు. బక్రీద్ పండుగ సందర్భంగా మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో పట్టణానికి చెందిన పలువురు ముస్లిం ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, భద్రతలకు ఏలాంటి విఘాతం కలిగించ కుండా, ఈదుల్ జూహా (బక్రీద్) పండుగను నిర్వహించుకోవాలన్నారు. ఇద్గాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సీఐ వినయ్ కుమార్‌ను, పట్టణ ఎస్ఐలు నరేష్, ప్రవీణ్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, సీఐ వినయ్ కుమార్, ఎస్ఐలు నరేష్, ప్రవీణ్‌లతో పాటు షాదిఖానా చైర్మన్, జామే మజీద్ కమిటీ అధ్యక్షులు ఎం.డి.ఫయాజుల్ హస్సన్, కోశాధికారి ఎస్కే మీరా సాహెబ్, ఉపాధ్యక్షుడు ఎండి జైనుల్లాబుద్దీన్, ముస్లిం ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి వరదలతో ప్రజలు ఇబ్బంది పడొద్దు

ఏర్పాట్లతో అధికారులు సిద్ధంగా ఉండాలి

- ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలి
- గోదావరి వరదలపై అధికారులతో సమీక్ష సమావేశంలో కలెక్టర్

నవతెలంగాణ-పాల్వంచ

గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అనుదీప్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్ళ, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న నాలుగు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో



ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులను ఆదేశించారు. సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్ధక అధికారులను ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లో లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశుభ్ర పరచడం, డ్రెయిన్లు నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్స్, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లను అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటి వనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యామ్నయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ అశోక్ చక్రవర్తి, డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, ఆర్‌అండ్‌బి ఈఈ భీమ్లా, పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన డీడీ

నవతెలంగాణ-భద్రాచలం



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు 100 శాతం హాజరయ్యేలా సంబంధిత హెచ్ఎంలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థుల చేరికపై నిర్లక్ష్యం వహించే హెచ్ఎంలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్చార్జి డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండడం చూసి హెచ్ఎంపై మండిపడ్డారు. రేపటిలోగా 100 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించి పాఠశాలలకు సరఫరా అయ్యే ప్రతి సామగ్రి తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని అన్నారు. తరగతి గదులను పరిశీలించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించి, వారి చేత తోటి పిల్లలకు నేర్పించాలని అన్నారు. పాఠశాలలకు సరఫరా అయ్యే నిత్యవసర వస్తువులు టెండర్ ద్వారా నిర్వహించిన నాణ్యమైన వస్తువులనే తీసుకోవాలని, ప్రతి వస్తువు పరిశీలించాలని అందుకు సంబంధిత వార్డెన్ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నాసిరకంగా సరఫరా అయ్యే ఆహార పదార్థాలను తీసుకోకూడదని ఆయన అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున పాఠశాలల్లోని పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏటీడీఓ నరసింహారావు, పాఠశాల హెచ్ఎం నరేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మంచి నాయకున్ని కోల్పోయాం

నవతెలంగాణ-చర్ల



సమాజ సేవకుడైన నక్కిన బోయిన శ్రీనివాస్ యాదవ్ (46) అనే మంచి నాయకున్ని కోల్పోయామని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. చర్ల మండలం టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్కిన బోయిన శ్రీనివాస్ యాదవ్ సోమవారం తీవ్ర అస్వస్థతో ఖమ్మం ఓ ప్రైవేట్ వైద్యశాలలో మృతి చెందాడు. మంగళవారం ఆయన పార్థివదేహాన్ని సీపీఐ(ఎం) నాయకులు సందర్శించి ఘన నివాళులు అర్పించి, తన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నిస్వార్ధంగా సమాజ సేవ చేయడంలో నక్కిన బోయిన శ్రీనివాస్ యాదవ్ అగ్రగన్యుడని అన్నారు. 1977 సంవత్సరంలో గుంపెన గూడెం గ్రామానికి చెందిన నక్కిన బోయిన సత్యం, చిన్న కన్నమ్మ దంపతులకు జన్మించిన శ్రీనివాస్ యాదవ్ చిన్ననాటి నుండి అనునిత్యం కష్టపడుతూ దినదినాభివృద్ధి చెందుతూ అటు ఆర్థికంగా ఇటు రాజకీయంగా అభివృద్ధి చెందాడు. మధ్య వయసుకు చేరుకోక ముందే అతనిని డెంగ్యూ జ్వరం అనంతలోకాలకు తీసుకువెళ్లిందని కుటుంబీకులు రోధించడం పలువురిని కంటతడిపెట్టించింది. శ్రీనివాస్ యాదవ్‌కు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మచ్చా వెంకటేశ్వరరావుతో పాటు ఎలమంచిలి రవికుమార్, కే.బ్రహ్మాచారి, బొల్లి సూర్యచంద్రరావు, మండల కార్యదర్శి కారం నరేష్, మండల కమిటీ సభ్యులు మేడం, చీమలమర్రి మురళీకృష్ణ, పొడుపు గంటి సమ్మక్క, మచ్చ రామారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.



పార్థివ దేహాన్ని సందర్శించిన ప్రముఖులు

: మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, జడ్పిటిసి ఇర్పా శాంత, ఎంపీపీ కోదండరామయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, నాయకులు కొటేరు శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి , సర్పంచులు కాపుల కృష్ణార్జునరావు, పోడియం మురళి ,కోరం నాగేంద్ర, వేలాదిగా చుట్టుపక్కల గ్రామాలతో పాటు సరిహద్దు చతిస్గడ్ గ్రామస్తులు కూడా వచ్చి ఉదయాన్నే సందర్శించి ఘన నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. సుదూర ప్రాంతంలో ఉన్న టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. అంతిమయాత్రలో భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. శ్రీనివాస్ పట్ల తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

మెడికల్ కాలేజ్ పోస్టులను కలెక్టర్ ఆధ్వర్యంలో నింపాలి

- నవతెలంగాణ కథనానికి స్పందించిన విద్యార్థి యువజన సంఘం నాయకులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం డిమాండ్

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ పోస్టులన్నీ కలెక్టర్ ఆధ్వర్యంలో భర్తీ చేయాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోటా శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నవతెలంగాణలో ప్రచురితమైన 'మెడికల్ కాలేజిలో పోస్టుల భర్తీ...పోస్టుకు రూ.2లక్షలు.." అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన సంఘం నాయకులు ప్రకటన విడుదల చేశారు. పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకుల దగ్గర కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకు లక్షల రూపాయలు వసూళ్ళు చేస్తున్నారన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ నిర్వహించే గ్రీవెన్స్‌లో ఎంతోమంది నిరుద్యోగ యువత ఉద్యోగం కల్పించమని కలెక్టర్‌కి గ్రీవెన్‌లో అభ్యర్థన పెట్టుకుంటే ఉద్యోగాలు ఏమీ లేవని



అప్లికేషన్లన్నీ చెత్తబుట్ట దాఖలవుతున్నాయని, వీటిని ఆసరగా చేసుకుని కొంత మంది అధికారులు మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, జిల్లా ఆసుపత్రిలో దొడ్డిదారిన అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఏజెన్సీ వాళ్లతో కుమ్మక్కయి నిరుపేద యువతి, యువకుల దగ్గర లక్షలాది రూపాయలు ఉద్యోగాల పేరిట వసూళ్లకు పాల్పడుతున్న ఈ అవినీతి రాకెట్‌కు చెక్ పెట్టాలన్నారు. ఇరత ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగాల కోసం జాబ్ మేలా నిర్వహిస్తున్న జిల్లా యంత్రాంగం, ఈ విషయంలో ఎందుకు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. వెంటనే కలెక్టర్ చొరవ తీసుకొని ఈ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలన్నీ డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి సీనియార్టీ, అర్హతను బట్టి ఉద్యోగాలు భర్తీ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వెంటనే కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలన్నారు.



అనుబోస్ ఇంజనీర్ కళాశాలలో ప్లేస్మెంట్

- 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- అభినందించిన కళాశాల చైర్మెన్ టి.భరత్ కృష్ణ

నవతెలంగాణ-పాల్వంచ

స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. హైదరాబాద్కు చెందిన ప్రముఖ ప్రాజెక్టు డెవలప్మెంట్ కంపెనీ ఎడ్యు జిన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు వివిధ కాలులను భర్తీ చేయడం కోసం కే.నీరజ, హెచ్ఆర్ మేనేజర్ రాత పరీక్ష టెక్నికల్ ఇంటర్వ్యూ హెచ్ఆర్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ టి.బాలకృష్ణ మాట్లాడుతూ ఉన్నత శిఖరాలను అధిగమించాలంటే కష్టపడే తత్వం ఆధునిక పరిజ్ఞానాలపై అవగాహన ఉండాలని అన్నారు. అందలో భాగంగా 26, 28న కళాశాలలో క్యాంపస్ సెలక్షన్స్ వచ్చిన పదవ తారీఖున వివిధ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించబోతున్నమని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ డాక్టర్ టి.అవని, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సుబ్బారావు, వైస్.ప్రిన్సిపాల్, వెంకన్న, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఇమ్మడి క్రాంతికుమార్, వివిధ విభాగ్య అధిపతులు విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

నవతెలంగాణ-అశ్వపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీబీ వైద్యాధికారి మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అందులో భాగంగా ఇప్పనపల్లి గ్రామానికి చెందిన టీబీ పేషెంట్ ఇంటికి ఆయన చేరుకుని పరామర్శించారు. అనంతరం పేషెంట్‌కు తగిన మందులు, న్యూట్రీషన్ కిట్ అందజేసి, తగిన ఆరోగ్య జాగ్రత్తలు సూచించారు. అనంతరం అదే గ్రామంలో స్థానిక వైద్యాధికారి అర్వపల్లి రేవంత్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరేష్, ఏఎన్ఎం సుగుణ, ఆశా వర్కర్, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మెన్ కోరంకు ఘన సన్మానం

- భహిరంగ సభకు భారీగా తరలి రావాలి

నవతెలంగాణ-ఇల్లందు

జూలై రెండో తేదీన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొనున్న సందర్భంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గల ఏఐసీసీ కార్యాలయంలో రాహుల్ గాంధీని ఇటీవల మర్యాద పూర్వకంగా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య కలిశారు. ఈ సందర్భంగా పట్టణానికి వీచ్చేసిన ఆయనకు మంగళవారం మహిళా నాయకురాళ్ళ ఆధ్వర్యంలో ఘజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని జెడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయం నుంచి ద్విచక్ర వాహన ర్యాలీగా బయలుదేరి జగదాంబ సెంటర్ వద్దగల తెలంగాణతల్లి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్సార్, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వచ్చే నెల రెండో తేదీన నిర్వహించబోయే భహిరంగ సభకు కార్యకర్తలను, కాంగ్రెస్ పార్టీ అభిమానులను అధిక సంఖ్యలో తరలించాలని పిలుపునిచ్చారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం జడ్పీచైర్మెన్‌కు వినతి

నవతెలంగాణ - బోనకల్



జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇప్పించాలని కోరుతూ మంగళవారం మండల వర్కింగ్ జర్నలిస్టులు జడ్పీ చైర్మెన్ లింగాల కమల్ రాజుకు వినతిపత్రం అందజేశారు. టీడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు తేనె వెంకటేశ్వర్లు, టీయుడబ్ల్యూజే నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి తమ్మరపు బ్రహ్మం, జిల్లా సహాయ కార్యదర్శి సురభి వెంకన్నలు మాట్లాడుతూ మండలంలో అనేక సంవత్సరాల నుంచి వివిధ పత్రికలలో వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్నామన్నారు. అయినా నేటి వరకు అర్హత కలిగి ఉన్నప్పటికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు తమకు ఇవ్వలేదన్నారు. దీంతో కమల్ రాజు సానుకూలంగా స్పందించారు. ఇళ్ల స్థలాలు ఇప్పించే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వర్కింగ్ జర్నలిస్టులు డివిజన్ ఉపాధ్యక్షులు రేగళ్ల శ్రీనివాసరావు, డివిజన్ సభ్యులు యార్లగడ్డ శ్రీనివాసరావు, ఆకన పవన్, పారా శ్రీనివాసరావు లు ఉన్నారు. ఆయన వెంట రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ జెడ్పిటిసి బనావత్ కొండ తదితరులు ఉన్నారు.

గంజాయి పట్టివేత

నవతెలంగాణ-వైరా



జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జి.నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి వైరా బస్టాండ్‌లో నిర్వహించిన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తుల నుండి సుమారు 53.75 కేజీల ఎండుగంజాయి స్వాధీన ం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులు ఒడిషా రాష్ట్రంలోని మల్కాన్గిరి జిల్లా అంబగూడ ప్రాంతానికి చెందినవారని, వీరు ఎండు గంజాయిని ఒడిషా నుండి హైదరాబాద్ తరలిస్తున్నట్లు నాగేందర్‌రెడ్డి తెలిపారు. పట్టుబడిన వ్యక్తులు సామేష్, తపన్మండల్ మరియు జూలి సర్కార్‌గా గుర్తించామని, పట్టుబడిన గంజాయి విలువ సుమారు మూడు లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. దాడులు నిర్వహించిన వారిలో ఎక్సైజ్ అధికారులు రమ్య, కిరీటి, మమత మరియు సిబ్బంది బాషా, రవి, సీతారాం, నాగేశ్వరరావు మరియు వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రవికుమార్‌కు పరామర్శ

నవతెలంగాణ-కొణిజర్ల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా సహాయ ప్రచార కార్యదర్శి రవికుమార్ ఛాతి నొప్పితో ఖమ్మంలోని సంకల్ప సి స్టార్ హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారు. దీంతో వైద్యులు పరిక్షించి గుండెకు స్టంట్స్ వేశారు. విషయం తెలుసుకున్న ఆర్ఎంపీడబ్ల్యూఏ ఉమ్మడి జిల్లా బాధ్యులు మంగళవారం రవికుమార్‌ని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వారిలో ఖమ్మం జిల్లా ఆర్ఎంపీడబ్ల్యూఏ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు, ఎస్‌డి రబ్బానీ, వేంసూర్ మండల అధ్యక్షులు ముక్తేశ్వరరావు, దమ్మపేట మండల సభ్యులు రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా పరామర్శించారు.



కౌన్సిలర్ 'మట్టా' ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్ మట్టా ప్రసాద్ తన జన్మదినం సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేంసూరు రోడ్డులోని శ్రీమెట్టాంజనేయస్వామి దేవాలయం, బస్టాండ్ సెంటర్ ప్రాంతాల్లో ప్రసాద్ తన మిత్రబృందంతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మెట్టాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేయించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మిత్రబృందం కొంగర రమేశ్, కుమార్, శ్రీను, వలీ, చంద్రశేఖర్, సత్యప్రసాద్, గోపీ, కాకర్లపల్లి ఉప సర్పంచ్ ఏగోటి పెద్దిరాజు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరిగినప్పుడు సాయం అందించాలి : ఎస్ఐ

నవతెలంగాణ- కల్లూరు

ప్రధాన రహదారి వెంట ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే సహాయం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చునని, ఆ విధంగా పెట్రోల్ బంకులు, రెస్టారెంట్ల యజమానులు స్పందించాలని ఎస్సై పి రఘు కోరారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పెట్రోల్ బంకులు, హోటల్ యజమానులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఎక్కువగా రోడ్ల వెంబటే రెస్టారెంట్లు, పెట్రోల్ బంకులు ఉంటాయని, సమీపంలో జరిగిన ప్రమాదాలు గురించి తెలుసుకొని సహాయం అందించాలన్నారు, దీంతో బాధితుల కుటుంబాన్ని కాపాడినట్లు అవుతుందని తెలిపారు. సమావేశంలో ఏఎస్ఐ పుల్లారావు, రెస్టారెంట్లు, పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

రాంరెడ్డి వెంకటరెడ్డి వారసత్వాన్ని కొనసాగిస్తాం

కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు చరణ్ రెడ్డి

నవతెలంగాణ- ఖమ్మంరూరల్



మాజీ మంత్రి, దివంగత నేత రాంరెడ్డి వెంకటరెడ్డి వారసత్వాన్ని కొనసాగిస్తూ పాలేరు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటానని కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రాంరెడ్డి చరణ్‌రెడ్డి అన్నారు. నాయుడుపేట, చిన్నతండా, జలగంనగర్, కొండాపురం, చింతపల్లి గ్రామాల్లో మంగళవారం పర్యటించి అనారోగ్యంగా ఉన్న వారిని పరామర్శించి, శుభకార్యాలకు హాజరై పలువురిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి చరణ్ రెడ్డి మాట్లాడారు. తమ కుటుంబం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ, పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉందని, నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటున్నామన్నారు. రాంరెడ్డి వెంకటరెడ్డి పాలేరులో రెండు పర్యాయాలు గెలిచి ఎన్నో పనులు చేశారని, అందరికి అందుబాటులో ఉండే వారని, అదే విధంగా తాను కూడా పాలేరు ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పాలేరులో జరగనున్న భట్టి విక్రమార్క పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బోడ వెంకన్న, నాగండ్ల శ్రీనివాసరావు, యరబోలు శ్రీను, కందుకూరి వెంకటనారాయణ,భూక్య సురేశ్ నాయక్, మహేశ్, వీరభద్రం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలు ప్రాణదాతలతో సమానం

- ఆర్టీసీ డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి

నవతెలంగాణ-సత్తుపల్లి

మనిషి సజీవంగా ఉండాలంటే రక్తం ఎంతో అవసరమని, అలాంటి రక్తాన్ని దానం చేసేవారు ప్రాణదాతలతో సమానమని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మీ అన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశానుసారం మంగళవారం సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. సుమారు 60 మంది దాతలు పాల్గొన్న ఈ శిబిరంలో రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికీ వెంటనే సర్టిఫికేట్లు అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజు, ఏఎంఎఫ్ వెంకటనారాయణ, స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కిరణ్‌కుమార్, సూర్య, వీరబాబు, కవిత, మాధవి, స్వరూప, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



ఇళ్ల స్థలాలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

నవతెలంగాణ-నేలకొండపల్లి

మండలంలోని మోటాపురం, సదాశివపురం గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను ట్రైనీ కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం పరిశీలించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, ఆర్ఐ మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్స్ వేడుకలు

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్

ఖమ్మం ఖిల్లా బజార్ ఉన్న దర్గా హజ్రాత్ సయ్యద్ బుడన్ షహీద్ (ఆర్.ఏ) ఉర్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ముస్తాఫ్‌నగర్ మూతవాలి, ఎండి. రజాక్ అలీ అబ్దుల్ జిలాల్ ఖదిర్ ఇంటి దగ్గర నుండి పూల చాదర్, గంధం జెండాను ఊరేగింపుతో తీసుకొని వచ్చి దర్గాలో సమర్పించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్.కె. అజీజ్, నిషా రెహమత్, మస్తాన్, రీజాయిద్దీన్, ఎస్కే సాహిద్, మతిన్‌లు పాల్గొన్నారు .

పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు : జెడ్పీ చైర్మెన్

నవతెలంగాణ - బోనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయిస్తుందని జిల్లా పరిషత్ చైర్మెన్ లింగాల కమల్‌రాజు తెలిపారు. మండల పరిధిలోని తూటికుంట్ల, లక్ష్మీపురం గ్రామాల్లో సిసి రోడ్లకు లింగాల కమల్‌రాజు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. తూటికుంట్ల గ్రామపంచాయతీకి రూ.10 లక్షలు, లక్ష్మీపురం రూ.10 లక్షలు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు నోముల వెంకట నరసమ్మ, నన్నక లక్ష్మి, తహసిల్దార్ చివుకుల రమణి, ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్ ఎంపిఒ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, ఉప సర్పంచ్లు తుళ్లూరు కొండలరావు, గుడ్డురి ఉమ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్‌రావు, ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- ముదిగొండ

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వచ్చేనెల 2న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల ఇన్చార్జి దేవరపల్లి అనంతరెడ్డి అన్నారు. పొంగులేటి కార్యకర్తల సమావేశం ముదిగొండలో సోమవారం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగులేటి అనుచరులు, అభిమానులు,ప్రజలు అధికసంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పొంగులేటి అనుచరులు ఎస్డి రఫీ, ఊరుకొండ రాజు, సిహెచ్ వెంకటనాగప్రసాద్, జూలకంటి సంజీవరెడ్డి, బత్తుల వెంకట్రావు, కొమ్ము ఉపేందర్, పంజాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవుల కోసం నిరంతరం కృషి చేసిన 'తూము'

సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

నవతెలంగాణ - బోనకల్

పేద ప్రజల అభ్యున్నతి కోసం, బడుగు, బలహీన వర్గాల, కార్మికుల, కష్టజీవుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయుడు తూము ప్రకాశరావు అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు. మండల పరిధిలోని కలకోట, రాయన్నపేట గ్రామాలలో సిపిఐ నాయకులు తూము ప్రకాశరావు 40వ వర్ధంతి సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత రాయన్నపేటలోని తూము ప్రకాష్‌రావు ప్రకాశరవు భవన్ నందు పార్టీ పతాకాన్ని ఆయన సోదరుడు, సిపిఐ సీనియర్ నాయకులు తూము కోటయ్య ఆవిష్కరించారు. అయన విగ్రహానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవి, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల కార్యదర్శి యంగల ఆనందరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాయన్నపేట నుండి కలకోట వరకు మోటారు సైకిల్ ర్యాలీతో చేరుకొని ప్రకాశ్‌రావు స్మారక స్థూపం, ఆయన ప్రధాన అనుచరుడు కలకోట మాజీ సర్పంచ్ యంగల రాములు స్మారక స్తూపాల వద్ద వారు నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాద్‌రావు, ప్రకాష్‌రావు సతీమణి తూము సుశీల, కుటుంబ సభ్యులు బత్తినేని నీరజ, పారా శ్రీనివాసరావు, పారా వనజ, తూము ప్రకాశ్, నాయకులు కొమ్మినేని హన్మంతరావు, బొమ్మినేని నాగేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-వైరాటౌన్

కాంగ్రెస్ వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్వర్యంలో సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వైరాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏదునూరి సీతారాములు మాట్లాడుతూ భట్టి విక్రమార్క రాష్ట్రం వ్యాప్తంగా చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వలన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చిందని, జూలై 02న నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని, భారీఎత్తున ప్రజలు తరలి రావాలని అన్నారు. కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పోదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, కన్నెగంటి నగేష్, పల్లపు కొండలు, అది ఆనందరావు, పమ్మి వెంకయ్య, ఏదునూరి కోటయ్య, షేక్ పండు, బ్రహ్మారాసి హనుమంతరావు, కోపెల్లి పాపారావు, రాయపూడి శ్రీను, మూడుముంతల సైదులు, వాడపల్లి నరసింహారావు, పదిమల వీరభద్రం, దంతాల శ్రీను, ఏదునూరి సీత, లక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ముసుగులో నయా దందా

- కారులో గ్రూపులుగా వస్తూ డబ్బుల డిమాండ్
- ఖమ్మం, మధిర ప్రాంతాల నుంచి రాకపోకలు
- ప్రెస్ క్లబ్ కార్యాలయం నిర్మాణం పేరుతో అక్రమ దందా

నవతెలంగాణ - బోనకల్

సమాజంలో అన్యాయాలను, అక్రమాలను ఎదిరిస్తూ సామాన్యుల పక్షాన నాలుగో స్తంభంగా నిలబడే పత్రిక వ్యవస్థను కొందరు కేటుగాళ్లు అక్రమ వసూళ్లకు, నయా దందాకు పాల్పడుతూ నడివీధిలో అపఖ్యాతిని తీసుకువస్తున్నారు. నిత్యం సామాజిక స్పృహ, ప్రజల పక్షాన వార్త సేకరణలో తమ కుటుంబ బాధ్యతలను సైతం పక్కనపెట్టి అంకిత భావంతో పనిచేసే జర్నలిస్టులు నేటికీ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్న విషయాన్ని అందరూ చూస్తూనే ఉన్నారు. కానీ మారిన కాలానికి అనుగుణంగా కొందరు కేటుగాళ్లు జర్నలిస్టుల పేరు వాడుకొని ప్రత్యేక వాహనాల ద్వారా గ్రామాలకు వచ్చి డబ్బులు డిమాండ్ చేయటం, బెదిరింపులకు పాల్పడటం గత కొన్ని రోజులుగా బోనకల్ మండలంలో వరుసగా సంఘటనలు జరుగుతున్నాయి. ఈ విషయం నిజమైన జర్నలిస్టులకు మాయని మచ్చగా మిగిలిపోతుంది. ఖమ్మం, మధిర పట్టణాల పేరుతో కొంతమంది కారులో గ్రామాలకు వస్తున్నారు. నిజంగా వీరు ఖమ్మం, మధిర పట్టణాలకు చెందినవారా, ఇతర ప్రాంతాలవారా అనే విషయం మాత్రం స్పష్టంగా తెలియడం లేదు. విజిటింగ్ కార్డులు, కరపత్రాలు, ఐడీ కార్డులు, ఏదో ఒకటి చూపించి అక్రమ దందాకు పాల్పడుతున్నారు. ఇటీవల ఆళ్ళపాడు, చిరునోముల, ముష్టికుంట్ల, గోవిందాపురం ఎల్, మోటమర్రి తదితర గ్రామాలలో ప్రజాప్రతినిధుల, రాజకీయ నాయకుల, వ్యాపారుల వద్దకు వెళ్లి తాము ప్రెస్ క్లబ్ కార్యాలయం నిర్మిస్తున్నామని విరాళాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మరికొందరు సమావేశాలు, ఇతరత్రా కారణాలు చెబుతూ నకిలీ రసీదు పుస్తకాలను వారికి చూపించి విరాళాలు రాయమని బెదిరించి ఒత్తిడి తీసుకు వస్తున్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు మా ప్రాంతంలో పనిచేస్తున్న పాత్రికేయులకే తాము ఆర్థిక ఇబ్బందులతో యాడ్స్ ఇవ్వటం లేదని వారు మమ్మల్ని ఏనాడు బెదిరించలేదని, అయినా మా వార్తలు రాస్తున్నారని, మీరు అడిగితే ఎక్కడి నుంచి డబ్బులు తీసుకువచ్చి ఇవ్వాలని ఎదురు ప్రశ్నిస్తున్నారు. తాము జిల్లా కేంద్రంలో ఉంటామని మండల కేంద్రంలో పనిచేసే జర్నలిస్టులు తాము చెప్పినట్లు చేయాలని, చేస్తారని వారి గురించి అసలు మీరు పట్టించుకోవద్దని వారికి చెప్పగా కొంతమంది భయపడి డబ్బులు ఇవ్వగా మరికొంతమంది వాయిదా వేస్తున్నారు. మరికొందరు మేము ఇవ్వం అంటూ ఏమి రాసుకుంటారో రాసుకోండి అంటూ అంటున్నారు. మీరు జర్నలిస్టులు అయితే స్థానిక విలేకరులు మీ వెంట ఏరి అంటూ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. మీకు ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ కార్డు చూపించమని కొంతమంది అడిగితే ఐడి కార్డులు మాత్రమే చూపిస్తూ ఇదే అక్రిడిటేషన్ కార్డు అని నమ్మ



పలుకుతున్నారు. ఈ విధంగా కొంతమంది కేటుగాళ్లు మెడలో ఐడి కార్డులు వేసుకొని హుందాగా, నైతిక విలువలకు పాతర వేసి అక్రమ దందాకు పాల్పడుతున్నారు. అదేవిధంగా నర్సరీ, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలను లక్ష్యంగా చేసుకొని నిత్యం ముఠాలుగా తిరుగుతున్నారు. అక్రమ దందాకు పాల్పడుతున్న కేటుగాళ్ల రాకపోకల సమాచారాన్ని మండల కేంద్రంలో పనిచేస్తున్న స్థానిక జర్నలిస్టులకు స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారులు చెప్పి వసూల పర్వం గురించి వాపోతున్నారు. రాబోయే రోజుల్లో కేటుగాళ్లను పట్టుకొని దేహశుద్ధి చేయాలని ఆయా గ్రామాలలో గల ప్రజాప్రతినిధులు ప్రజలను చైతన్యం చేస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ వసూళ్లు మానుకొని జర్నలిజం పేరు చెప్పకుండా కష్టపడి పనిచేసుకోవాలని, అక్రమ మార్గాలలో ఇదే తీరును కొనసాగిస్తే బోనకల్ మండల ప్రజలు తగిన గుణపాఠం తప్పక చెబుతారని పలువురు మేధావులు, ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానిస్తున్నారు.

నాణ్యమైన ఆహార పదార్థాలు సరఫరా చేయాలి

- ఐటీడీఏ ఏపీవో జనరల్

నవతెలంగాణ-భద్రాచలం

మల్టీజోన్‌లోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో గిరిజన సంక్షేమ శాఖ, గురుకులం పాఠశాలలకు సరఫరా అయ్యే నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు నాణ్యమైన వాటిని సరఫరా చేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్, ఇన్‌చార్జి ఆర్సిఓ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో జీసీసీ ద్వారా సరఫరా చేసే నిత్యవసర వస్తువుల టెండర్ ప్రక్రియను టెండర్‌దారుల సమక్షంలో ఆహార పదార్థాల వారీగా పరిశీలించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమైనందున గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికరమైన ఆహారం ప్రతిరోజు మెనూ ప్రకారం అందించి వారు ఆరోగ్యపరంగా దృఢంగా ఉండటానికి, జిల్లాలోని నిష్ణాతులైన టెండర్‌దారులను పిలిపించి మన్నికైన వస్తువులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. బియ్యం, పప్పు, నూనె, కారం, పసుపు, ఉప్పు,పప్పు దినుసులు నుంచి మొదలుకొని కాస్మోటిక్ సామాన్ల వరకు టెండర్ దారులు శాంపిల్ చూపిన విధంగా మన్నికైన వస్తువులను మూడు నెలల పాటు ఆయా పాఠశాలకు సరఫరా చేస్తాన్నారు. సంబంధిత ఏటీడీవోలు వారి పరిధిలోని పాఠశాలల హెచ్‌ఎంలు, వార్డెన్లను సంప్రదించి జిసిసి ద్వారా సరఫరా అయ్యే నిత్యవసర వస్తువుల నాణ్యతపరిశీలించాలన్నారు. వస్తువులు నాసిరకమని మా దృష్టికి వస్తే శాఖ పరమైన చర్యలతో పాటు టెండర్ ను రద్దు



చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎంజిసిసి విజయ్ కుమార్, భద్రాచలం ఏటిడిఓ నరసింహారావు, దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, రామవరం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గామయ్య, జిసిసి మేనేజర్లు ఇల్లందు విజయకుమార్, దమ్మపేట నరసింహారావు, పాల్వంచ లక్ష్మీ జి, భద్రాచలం దావీద్, సిబ్బంది సుగుణ, వీరభద్ర స్వామి టెండర్దారులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు బేసిక్ పే చెల్లించాలి

- టీఎస్ యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-చెర్ల

సమాన పనికి సమాన వేతనం చట్ట ప్రకారం కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు బేసిక్ పే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ చర్ల మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటీ, మండల కమిటీ అధ్వర్యంలో మంగళవారం చర్ల కేజీబీవీని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు బి. మురళీ మోహన్ మాట్లాడుతు కేజీబీవీ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, లేదా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీసం బేసిక్ పే అయిన చెల్లించాలి. హాస్టల్ నిర్వహణ కోసం కేర్ టేకర్ ను నియమించాలి. ప్రతి కేజీబీవీకి రిజర్వు ఫండ్ లక్ష రూపాయలు ఇవ్వాలి. రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఉన్న విధంగా అన్ని రకాల సెలవులు వర్తింప జేయాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యస్. విజయ్ కుమార్, చర్ల, దుమ్ముగూడెం మండల అధ్యక్షా ప్రధాన కార్యదర్శులు వి. బాలకృష్ణ, కె. రాంబాబు, యస్. శ్రీనివాస్, వినయ్ కుమార్,



చర్ల మండల సీనియర్ నాయకురాలు బి. వాణిశ్రీ లు పాల్గొన్నారు.

ప్రముఖ వ్యాపారవేత్త విత్తన ప్యాకెట్లు వితరణ

నవతెలంగాణ - ఆళ్ళపల్లి (గుండాల)



గుండాల మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త మానాల వెంకటేశ్వర్లు జగ్గాయిగూడెం గ్రామానికి చెందిన తోలెం సమ్మయ్య అనే రైతుకు 15 మొక్కజొన్న విత్తన ప్యాకెట్లు సోమవారం వితరణగా అందజేసి తన హృదారతను చాటుకున్నారు. రైతు తోలెం సమ్మయ్య మొక్కజొన్న చేను గత ఏడాది అగ్ని ప్రమాదాన్ని గురై సుమారు లక్ష రూపాయలు దాకా నష్టం వాటిల్లింది. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులకు నష్టపరిహారం చెల్లించాలని వినతిపత్రం సమర్పించినా వారి నుండి నష్టపరిహారం నేటికీ రాలేదు. ఈ నేపథ్యంలో మానాల వెంకటేశ్వర్లు విత్తనాల ప్యాకెట్లను మానవత్వంతో రైతుకు అందివ్వడం పట్ల సదరు రైతు, పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానాల ప్రణీత్, ఇల్లందుల అప్పారావు, రైతులు ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మహ్మద్ అస్లామ్

నవతెలంగాణ-పాల్వంచ



భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) అనుబంధ తన్జీమ్-ఎ-ఇన్సాఫ్ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో ఏషియన్ కన్వెన్షన్ హాల్ నందు జూన్ 24-25 వరకు జరిగినవి. ఈ మహాసభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి పది మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మహాసభలో 22 మందితో తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పాల్వంచకు చెందిన మహ్మద్ అస్లామ్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారి ఎన్నికపట్ల ఇన్సాఫ్ పాల్వంచ పట్టణ మండల సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

మ్యాన్ పవర్ సప్లై కోసం టెండర్లు ఆహ్వానం

నవతెలంగాణ - భద్రాచలం

2023-24 విద్యాసంవత్సరానికి గాను ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టీటీడబ్ల్యూఆర్ఈఅండ్ టిఎస్ఈఎస్ గురుకుల విద్యాలయ సంస్థలకు మ్యాన్ పవర్ సరఫరా కోసం ఆసక్తిగల ఆమోదించబడిన ఎంపనేల్డ్ అవుట్సోర్సింగ్ ఏజెన్సీల నుంచి షార్ట్ టెండర్ షెడ్యూలు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 19 గురుకుల, ఈఎంఆర్ఎస్ పాఠశాలలు, ఖమ్మం జిల్లాలో 05 గురుకుల, ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో మ్యాన్ పవర్ సరఫరా చేయాలని ఆయన అన్నారు. ఆసక్తిగల ఔట్సోర్సింగ్ ఏజెన్సీదారులు ఈనెల 28 నుంచి వచ్చేనెల 3వ తేదీ సాయంత్రం వరకు టెండర్ షెడ్యూల్ ఫారాలు జారీ చేస్తామని, వచ్చే నెల 4 తేదీ నుంచి సాయంత్రం 5 గంటల వరకు టెండర్ ఫారాలు సమర్పించవచ్చని, వచ్చేనెల 5న ఉదయం 11 గంటలకు ఐటీడీఏ భద్రాచలంలో సీల్డ్ టెండర్లు తెరుస్తామన్నారు. టెండర్ షెడ్యూల్ ఫారం ధర రూ.5వేలు రీజినల్, కోఆర్డినేటర్, ఖమ్మం, ఎస్బిఐ, పి.ఓ, ఐటీడీఏ భద్రాచలం బ్రాంచ్ లో చెల్లించాలని, ఈఎండి మొత్తం రూపాయలు ఒక లక్ష యాభై వేలు రీజనల్, కోఆర్డినేటర్, ఖమ్మం, ఎస్బిఐ, పిఓ, ఐటీడీఏ భద్రాచలం బ్రాంచ్‌లో చెల్లించాలని ఆయన అన్నారు. ఏదైనా సమాచారం కోసం ఫోన్ నెంబర్ 9182552138 సంప్రదించాలన్నారు.

ఏఎన్ఎం పోస్టుల భర్తీకి దరఖాస్తులు

నవతెలంగాణ-భద్రాచలం

2023 – 24 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నందుగల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో, ఫ్రీ మెట్రిక్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో ఏఎన్ఎం పోస్టుల భర్తీ కోసం ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయడానికి గిరిజన మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ పాసై ఉండి ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థలలో 18 నెలల ఏఎన్ఎం శిక్షణ చేసిన వారై ఉండాలని, లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని, అర్హత పరీక్షల్లో మెరిట్ మార్కులు, టీడబ్ల్యూడి విద్యాసంస్థల్లో పనిచేసిన అనుభవానికి వెయిటేజ్ ద్వారా ఎంపిక చేయబడును. గిరిజన విద్యా సంవత్సరంలో పనిచేసిన అనుభవం కలిగిన వారికి 20 శాతం ఇవ్వబడునని, ఒక సంవత్సరానికి గాను ఐదు శాతం చొప్పున గరిష్టంగా నాలుగు సంవత్సరాలకు వెయిటేజ్ ఇవ్వబడునని, అభ్యర్థి వయసు 18 నుండి 44 సంవత్సరాలు కలిగి ఉండాలని, నెలకు రూపాయలు 22,750 ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జీతం చెల్లించబడుతుందని ఆయన అన్నారు. http://tsobmmms.cgg.gov.in ద్వారా జులై 13 లోపు సమర్పించాలన్నారు. వివరాలకు 7660002032, 7981444394 సంప్రదించాలన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

భద్రాచలం రూరల్ : మాదక ద్రవ్య నిర్మూలన దినోత్సవం సందర్భంగా జ్యూడిషల్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో న్యాయ అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఎమ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదక ద్రవ్య నిర్మూలన చేయాల్సిన అవసరం ఉందని జడ్జి ప్రశాంగించారు. ఈ సదస్సులో బార్ వైస్ ప్రెసిడెంట్ ఎమ్.తరుణి, పడిసిరి శ్రీనివాసరావు, కాపుల ప్రకాష్ రావు, డి. సంధ్య పి. ప్రవీణ్‌కుమార్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభం అయిన సెంట్రల్ లైటింగ్ పనులు

నవతెలంగాణ - అశ్వారావుపేట



ఏదో అభివృద్ధి జరిగేటప్పుడు కొన్ని అవాంతరాలు, ఇంకొన్ని కోల్పోవాల్సి ఉంటుంది. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం అయిన పనులు నేపథ్యంలో అమూల్యమైన హరితం కలిగించే కొన్ని చెట్లను పౌర సమాజం కోల్పోవాల్సి వస్తుంది. గత వారం రోజులుగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న అడ్డంకులను అధికారులు తొలగిస్తున్నారు. ఇందులో ఏళ్ళతరబడి పెరిగిన 7 రకాల చెట్లను సైతం తొలగిస్తున్నారు. సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి అయిన అనంతరం తిరిగి హరిత హారం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.